
# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక

సంపుటి - 5 సంచిక -10 కృష్ణా/విజయవాడ అక్టోబర్ - 2024 పేజీలు - 36 రూ.20.00






ఉరకలెత్తే ఆవేశం
ఊపిరై, ఉద్యమమై...
ఉక్కు సంకెళ్లను
తెంచే ఉప్పెనై...
సాహసమై, సమరమై
సంగ్రామ సీమల్లో త్యాగమై
పోరు జెండాపై అరుణతారై...

## జోహార్


# కా॥ సీతారాం ఏచూరి


విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలపై గౌ॥ ముఖ్యమంత్రిగారికి ప్రాతినిధ్యం


మున్సిపల్ టీచర్ల సమస్యలపై విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం


మున్సిపల్ టీచర్ల పిఎఫ్ సమస్యలపై మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి గారికి ప్రాతినిధ్యం


డైరక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గారికి ప్రాతినిధ్యం


ఎస్ఎస్ఏ స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ గారికి ప్రాతినిధ్యం


పాఠశాల విద్య డైరక్టర్ గారికి ప్రాతినిధ్యం



రాష్ట్ర స్థాయి స్వర్ణోత్సవ గీతాల శిక్షణా శిబిరం ప్రారంభ సభ



రాష్ట్ర కార్యవర్గ సమావేశం


వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి


వరద సహాయక కార్యక్రమాల్లో రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎన్‌టిఆర్ జిల్లా నాయకత్వం

ఐక్యఉపాధ్యాయ
విద్యా విషయక మాసపత్రిక

సంపాదక వర్గం

ఎన్.కుమార్ రాజా
ప్రధాన సంపాదకులు

సంపాదకవర్గ సభ్యులు
కె.ఎస్.ఎస్.ప్రసాద్
నక్కా వెంకటేశ్వర్లు
ఐ.ప్రసాదరావు
ఎం.జోగిరాజు
ఎం.లలితశ్రీ

ఈ సంచికలో...

| | |
|---|---|
| పదవికాసం | - 04 |
| వినీలాకాశంలో ఉజ్వల తార | - 05 |
| పాత పెన్షన్ విధానమే మేలు | - 07 |
| లెజండరీ నాయకుడు నాగటి నారాయణ | - 09 |
| ఉపాధ్యాయుల పని సర్దుబాటు | - 12 |
| ఉపాధ్యాయ గొంతులకు విలువనిద్దాం | - 13 |
| హలో ఏమంటారు....? | - 14 |
| జాతీయ విద్యా విధానంలో విద్య కూడా... | - 15 |
| బడుల్లో అలనాటి దసరా సంబరాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 18 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 19 |
| ఉద్యమ వార్తలు | - 21 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | - 32 |

| | | |
|---|---|---|
| 5 సం॥ చందా | : ` | 850-00 |
| 2 సం॥ చందా | : ` | 375-00 |
| సం॥ చందా | : ` | 200-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641

ఐక్యఉపాధ్యాయ
యుటిఎఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి
గవర్నర్‌పేట, విజయవాడ-520002
Ph.No. : 0866-2973763
MobileNo. : 9494112533
Website : www.aputf.org
E-mail : ikyopadhyaya1975@gmail.com

# రెడ్ సెల్యూట్ కామ్రేడ్

ఈ దేశపు గగనం మీద సూర్యుడు ఎన్నిసార్లు ఉదయించినా అసలు సిసలు అరుణోదయం ఇంకా జరగలేదు. ఆ అరుణిమ కోసం జీవితమంతా చివరి శ్వాస దాకా అలమటించి, తపించి, ఉద్యమించి, పరిశ్రమించి చివరికి మరణంలో విశ్రమించిన మేధావులు ప్రజా నాయకులు ఎందరో ఉన్నారు. రాజకీయరంగంలో పార్టీ ఏదైనా, జెండా ఏదైనా వారు తమ జీవిత కాలపు ఆచరణల, ఆలోచనల అమర ఛాయలను వదిలి వెళ్లిపోతుంటారు.

సీతారాం ఏచూరి ఇకలేరు అని అనడం కంటే, ఈ దేశంలో మన మీద విరుచుకుపడుతున్న ఫాసిస్టు భూతానికి వ్యతిరేకంగా పోరాడే శక్తులు ఒక వీరుణ్ణి కోల్పోయాయి అని చెప్పడం సబబు అనిపిస్తుంది. ఏచూరి ఒక వీరుడు మాత్రమే కాదు, ఫాసిస్టు వ్యతిరేక పోరాట సమూహాలను సమీకరించి, సమన్వయించి ముందుకు నడిపే ఒక నాయకుడు. అట్లాంటి నాయకుడిని ఈ దేశం క్లిష్ట పరిస్థితుల్లో కోల్పోయింది.

ఏచూరి మరణంతో నియంతృత్వానికి, ప్రజాతంత్ర జనతత్వానికి మధ్య జరిగే యుద్ధానికి శంఖమూదే ప్రాణశక్తి అదృశ్యమైంది. 72 సం॥ల వయసులో కూడా విద్యార్థులకు విద్యార్థి నాయకుడిగా, సహచరులకు ఒక సైద్ధాంతిక వేత్తగా, రాజకీయ పార్టీలకు నమ్మదగ్గ నిజమైన మిత్రుడిగా కనపడతాడు. ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో జెఎన్‌యూ ప్రసవించిన నవయుగ కాంతి కెరటమై ఇప్పటికీ యువకుల గుండెల్లో కదలాడుతూనే ఉన్నాడు. సీతారామ్ మరణం వల్ల కార్మికులు తమ ఫ్యాక్టరీ సైరన్‌లో వినే ఒక ఉత్తేజ శబ్దం మూగబోయింది అనుకుంటారంటే ఆశ్చర్యం లేదు. మార్క్సిస్ట్ పార్టీ ఒక సమర్థ కీలక నేతను కోల్పోయింది అనడంకంటే భారత రాజకీయాలు తమ దిక్సూచిని కోల్పోయాయి అనడం సబబుగా ఉంటుంది.

లెఫ్ట్ రాజకీయ పాఠశాలలో ఆయన ఒక ఉత్తమ పాఠంగా నిలిచి ఉంటాడు అనడంలో సందేహం లేదు. భారత పార్లమెంటరీ చరిత్రలో ఆయన రాజ్యసభ ప్రసంగాలు నిత్య నూతన పాఠాలుగా నిలిచిపోతాయి. హక్కులు మృగ్యమవుతున్నప్పుడు, విలువలు రాలిపోతున్నప్పుడు, ప్రజాస్వామ్య ప్రాణస్తంభాలు కూలిపోతున్నప్పుడు ఈ దేశపు ప్రజలు గుర్తు తెచ్చుకునే వ్యక్తుల్లో ఏచూరి కూడా ఒకరుగా ఉంటారు. 'పుట్టుక నీది-చావు నీది-బ్రతుకంతా దేశానిది' అనే మాటకి ఉదాహరణగా కొన్ని పేర్లు దండ గుచ్చినప్పుడు ఆ దండలో, మెరుపు పూసల్లో ఏచూరి కూడా ఒక పూసై మెరుస్తుంటాడని గర్వంగా చెప్పుకోవచ్చు.

'ఎవడు బతికేడు మూడు 50లు' అన్నట్టు, 'ఎవరు బతికేడు నాలాగా' అని గర్వంగా నిష్క్రమించడానికి కూడా ఒక గర్వకారణమైన చరిత్ర కావాలి. అలా బతికిన వారి బొమ్మల్లో ఏచూరి బొమ్మ తప్పనిసరిగా ఒకటై ఉంటుంది. పార్టీల జెండాలు ఉంటాయి. రాజకీయాలు నాటకీయాలు ఉంటాయి. పొత్తులు.. ఎత్తులు... గమ్మత్తులు కూడా ఉంటాయి. వ్యక్తులు ఉంటారు, వ్యక్తిత్వాలు ఉంటాయి. ఎప్పటికైనా ఈ దేశం సమస్త వర్ణాల సమైక్య సంకీర్ణం కోసం ఒక స్వప్నాన్ని రచిస్తే ఆ కలలో ఒక అలలా ఏచూరి కదులుతూ ఉంటాడు.

భారత దేశం ఎప్పటికి గుర్తుంచుకోతగ్గ నాయకుడు. సీతారామ్ ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకుని పోవడమే మన కర్తవ్యం...

లాల్ సలాం లాల్ సలాం
లాల్ సలాం కామ్రేడ్!

PRINTED AND PUBLISHED BY KANDALA SATYA SUBRAHMANYA PRASAD, ON BEHALF OF A. P.UNITED TEACHERS FEDERATION, PRINTED AT PRAJASAKTI PRINTERS&PUBLISHERS PVT LTD, D.NO.27-30-4, AKULAVARI STREET, GOVERNERPET, VIJAYAWADA- 520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT A. P.UNITED TEACHERS FEDERATION, 27-31-11, PALAPARTHIVARI VEEDHI, GOVERNERPET, VIJAYAWADA.520002, KRISHNA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. KUMAR RAJA

## పద వికాసం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| ■ | 1 | 2 | ■ | 3 | ■ | 4 | | ■ |
| 5 | ■ | 6 | | | | | ■ | 7 |
| 8 | 9 | ■ | ■ | | ■ | ■ | 10 | |
| ■ | | ■ | ■ | | ■ | ■ | | ■ |
| 11 | | | | ■ | 12 | | | |
| ■ | | ■ | ■ | 13 | ■ | ■ | | ■ |
| 14 | | ■ | ■ | | ■ | ■ | 15 | 16 |
| | ■ | 17 | | | | 18 | ■ | |
| ■ | 19 | | ■ | | ■ | 20 | | ■ |

## ఆధారాలు

– చక్రి

**అడ్డం**

1) స్వప్నం
4) అసహ్యం
6) ఒక తల్లి మగ పిల్లలు
8) సభా మర్యాద -లో మర్యాద లేకపోతే - మిగిలేది
10) పెళ్లం బెల్లం మరి తల్లి?
11) భయం పోగొట్టి నేను ఉన్నానని - ఇచ్చే హామీ
12) గుంటూరు జిల్లాలో ఈ ప్రాంతం - పౌరషానికి పేరు
14) ఆలుగడ్డల్లో ఉన్న ఆడ మనిషి
15) వెనకనుండి చూస్తే తల్లో కీటకాలు కనిపిస్తాయి
17) ఇంట్లో వీరిద్దరి మధ్య మగాళ్లు నలిగి పోతారు.
19) నిర్మాత దివాలా తీస్తే చేతికి వచ్చేది
20) గుడిలో పూజకు పేరుతో పాటు ఏమి చెప్పాలి?

**నిలువు**

2) సముద్రంలో ఉవ్వెత్తున ఎగిసిపడేది - తిరగబడింది
3) పార్లమెంట్‌కు ఈ కమ్యూనిష్టు నాయకుడు సైకిలు మీద వెళ్లేవాడు
4) దంచుకొనేది రుబ్బుకొనేది
5) నివాసం
7) పంట మార్పిడి స్థలం
9) ఆలు మగలు
10) తల్లిదండ్రులు
13) మొదట 'వరినాటు' చివర పంట పండిన తర్వాత?
14) పెద్దమ్మ - మరో రకంగా
16) 'గొప్ప' - సంపాదించుకొనేది
17) కొన్ని ప్రాంతాలలో 'అక్కను' 'నాన్నను' ఇలా కూడా పిలుస్తారు
20) వేలికి రక్షణగా చివర ఉండేవి తిరగ బడ్డాయి

(సమాధానాలు వచ్చే సంచికలో..)

## గత సెప్టెంబర్ నెల సమాధానాలు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 మ | ల్లె | 2 మొ | గ్గ | ■ | 3 వే | 4 ప | పూ | 5 త |
| రు | ■ | క్క | ■ | 6 నే | ■ | న | ■ | మ |
| 7 వ | క్క | ■ | 8 మా | రే | డు | ■ | 9 గు | ల |
| ము | ■ | 10 శ | ■ | డు | ■ | 11 ర | ■ | పా |
| ■ | 12 ము | న | గ | ■ | 13 కొ | బ్బ | రి | ■ |
| 14 మెం | ■ | గ | ■ | 15 ప | ■ | రు | ■ | 16 క |
| 17 తి | ల | ■ | 18 జి | ల్లే | డు | ■ | 19 వ | రి |
| కూ | ■ | 20 పం | ■ | రు | ■ | 21 వం | ■ | వే |
| 22 ర | కూ | ట | తో | ■ | 23 తుం | గ | చా | ప |

## కవిత

# గురువు

– **ఈడే వెంకట భరతకుమారి** తిరువూరు, ఎన్.టి.ఆర్.జిల్లా

అన్ని విద్యలకును ఆదరువు గురువు
మంచి నేర్పువారు మన గురువులు
గురువు లేకరాదు గుర్తుగ విద్యయు
భరతసూక్తి వినర భావిపౌర
గురువు స్థానమదియు గుండెలో పదిలము
మరువతరము కాని మధురవాణి
తరువు లాంటి గురువు తరగతని నిధి కదా
భరతసూక్తి వినర భావిపౌర
గురువు వలన నేర్చు కొండంత జ్ఞానంబు
మధుర ఫలములిచ్చు మనకు తరచు
బతుకు తెరువునిచ్చు వరమంట గురువులు
భరత సూక్తి వినర భావిపౌర
గురువు కంతమంది గుర్తు లేకున్నను
శిష్యులకును వారు శీర్షముఖులు
దివ్య వరము నిచ్చు దిశల నిర్ధేశకా
భరత సూక్తి వినర భావిపౌర

## పాఠకులకు సూచన

పూర్తి చేసిన పదవికాసం 2024 అక్టోబర్ 20లోగా ఐక్య ఉపాధ్యాయ పత్రికకు పోస్టు ద్వారా పంపాలి. కరెక్టుగా పూర్తి చేసి పంపిన పాఠకుల పేర్లు వచ్చే సంచికలో ప్రచురించ బడతాయి. సమాధానాలు పంపిన మొదటి పదిమందికి తగిన బహుమతి అందజేయబడుతుంది.

## పద వికాసం జూలై నెల విజేతలు

1. **జి.ద్వారకానాథ్,** కోట, తిరుపతి జిల్లా
2. **ఈడే వెంకట భరతకుమారి,** తిరువూరు, ఎన్.టి.ఆర్. జిల్లా
3. **షేక్ షావలీ,** విడవలూరు (మం), నెల్లూరు జిల్లా
4. **పి.సాయిరాజు,** అమీనపురం (పిఓ), కృష్ణా జిల్లా

విజేతలకు అభినందనలు. బహుమతి త్వరలో అందజేయ బడుతుంది.

# వినీలాకాశంలో ఉజ్వల తార

## కా॥ సీతారామ్ ఏచూరి



ప్రముఖ కమ్యూనిస్టు యోధుడు, సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కా॥ సీతారామ్ ఏచూరి సెప్టెంబర్ 12న తుది శ్వాస విడిచారు. జీవన పర్యంతం తాను నమ్మిన మార్క్సిజానికి కట్టుబడి పనిచేసారు. సీతారామ్ ఏచూరి ఒక మార్క్సిస్టు – లెనినిస్టు, సిద్ధాంత వేత్త, ఆర్థిక శాస్త్ర వేత్త, చరిత్రకారుడు, క్రియాశీల కార్యకర్త అన్నింటి కంటే ప్రజాస్వామిక వాది, ముఖ్యంగా ఆచరణవాది. భారత దేశ బహుళత్వమంటే ఆయనకు ఎడతెగని మక్కువ. ప్రజాస్వామ్యాన్ని, లౌకివాదాన్ని కాపాడుకోవడం ద్వారా భారత దేశమెన్నటికీ ఐక్యంగా నిలవాలని ప్రగాఢంగా వాంఛించేవారు.

సీతారామ్ ఉన్నత కుటుంబంలో పుట్టాడు. ఆయన మేనమామ మోహన్ కందా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసారు. సహజంగానే ఆయన కుటుంబానికి కీర్తిప్రతిష్టలు, అధికార యంత్రాంగంలో పలుకుబడి ఉన్నాయి. అయితే వాటన్నిటిని సీతారామ్ చిన్నతనంలోనే వదులుకుని ప్రజల కోసం త్యాగాలబాట నడవాలని నిర్ణయించుకున్నాడు. ఎర్రజెండా చేతబట్టాడు. ఆయన తల్లి కల్పకం గారు ఏచూరి డాక్టర్ కావాలని కళలు కనేది. ఇదే విషయాన్ని ఏచూరికి పదే పదే చెప్పేది. కాని, ఆయన భిన్న మార్గంలో నడిచాడు. కోట్లాది మందికి దారిచూపే అరుణకిరణమయ్యాడు.

సీతారామ్ ఏచూరి 1952 ఆగష్టు 12న చెన్నైలో జన్మించారు. వారి స్వగ్రామం తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ. 10వ తరగతి వరకు హైదరాబాద్‌లో 'ఆల్ సెయింట్స్ హైస్కూల్'లో విద్య అభ్యసించారు. సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) హయ్యర్ సెకండరీ (12వ తరగతి) పరీక్షలో దేశంలో మొదటి ర్యాంక్ సాధించారు. ఢిల్లీలోని 'సెయింట్ స్టీఫెన్ కాలేజీ' నుండి (బిఏ ఆనర్స్) మొదటి ర్యాంక్‌తో ఉత్తీర్ణులయ్యారు. 'జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ' (జెఎన్‌యు) నుండి ఎంఏ ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. తర్వాత పిహెచ్‌డి చేసేందుకు అడ్మిషన్ తీసుకున్నారు. కాని, ఇంతలో ఎమర్జెన్సీ కారణంగా అరెస్టు కావడంతో ఆయన చదువు అర్థాంతరంగా ఆగిపోయింది.

### విద్యార్థి దశలోనే వెల్లడైన ప్రతిభ :

జెఎన్‌యులో చదువుతున్న రోజుల్లో అక్కడ విద్యార్థి సంఘానికి వరుసగా మూడుసార్లు అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఇలా మూడు సార్లు వరుసగా గెలిచిన వ్యక్తి ఇప్పటికీ సీతారామ్ ఒక్కడే కావడం విశేషం. విద్యార్థి దశలోనే వేర్పాటు ఉద్యమాలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో అన్ని తరగతుల విద్యార్థులు, యువతను కూడగట్టే ప్రయత్నం చేసారు. యువతను పెద్దఎత్తున సమీకరించి ఢిల్లీలో పార్లమెంట్, రాష్ట్రపతి భవన్‌లకు సమీపంలోని బోట్స్ క్లబ్ దగ్గర దోపిడీ సమాజంలో విద్య, ఉద్యోగాలు పొందడానికి ఎదురవుతున్న సమస్యలకు శాస్త్రీయ కారణాలు వివరించేందుకు పెద్ద సభ నిర్వహించారు. ఈ సందర్భంగా 'అందరికీ విద్య – అందరికీ ఉద్యోగం' నినాదం ముందుకు తెచ్చారు.

'చదువు – పోరాడు' అనే ఎస్ఎఫ్ఐ నినాదానికి నిలువెత్తు రూపం సీతారామ్. 'స్టూడెంట్ స్ట్రగుల్' పత్రిక సంపాదకుడిగా దేశంలోని చరిత్రకు సంబంధించిన వాస్తవాలను వెలికి తీసేందుకు ప్రయత్నించారు. ఎమర్జెన్సీని వ్యతిరేకిస్తూ జెఎన్‌యు విద్యార్థులతో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నివాసం వరకు ప్రదర్శన నిర్వహించడమే కాక, ఆమె ఎదుటనే జరుగుతున్న ఆకృత్యాలకు బాధ్యత వహించి జెఎన్‌యు ఛాన్సలర్ పదవీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఇందిరాగాంధీ సైతం మారు మాట్లాడక ఛాన్సలర్ పదవీకి రాజీనామా చేయడం గమనార్హం.

### సంకీర్ణ ప్రభుత్వాల నిర్మాత :

1984లో తెలుగుదేశం ప్రభుత్వాన్ని కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలదోసినపుడు ఎన్‌టిఆర్‌కు మద్దతుగా దేశ వ్యాప్తంగా మద్దతు కూడగట్టే కృషిలో సీతారామ్ అగ్రభాగాన నిలిచారు.

విస్తారమైన లౌకిక, ప్రజాతంత్ర శక్తులను సమీకరించి ఒకటిగా నిలపడంలో ఏచూరి విశేషమైన కృషి చేసారు. 1989–90లో 'నేషనల్ ఫ్రంట్', 1996–98లో 'యునైటెడ్ ఫ్రంట్', 2004–09 యుపిఏ–1 ప్రభుత్వ ఏర్పాటులోనూ సీతారామ్ చురుకుగా పాల్గొన్నారు. ఇటీవల ఏర్పడిన 'ఇండియా కూటమి' ఏర్పాటులో సైతం కీలక పాత్ర వహించారు. కూటమిలో ఎలాంటి బాధ్యతలు లేకపోయినా ఆయననే గురువుగా భావిస్తూ **'చీఫ్'** అని సంబోధిస్తామని రాహుల్‌గాంధీ స్వయంగా చెప్పడం విశేషం.

### ఉత్తమ పార్లమెంటేరియన్ :

సీతారామ్ ఏచూరి పార్లమెంట్‌లో ప్రజల తరపున నిజమైన ప్రతినిధిగా పనిచేసారు. 2005 నుండి రాజ్యసభ సభ్యుడిగా ఉన్న రెండు పర్యాయాలు దేశంలో సామాన్యులను, పేదలను పీడించే సమస్యలు లేవనెత్తి సభలో చర్చ జరిగేటట్లు చూసేవారు. అట్టడుగు, అణగారిన ప్రజల పట్ల ఆయనకు వున్న ఆవేదన యుపిఏ–1 ప్రభుత్వ హయాంలో 'కనీస ఉమ్మడి కార్యక్రమం' రూపొందించడంలో మనకు కన్పిస్తుంది. 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణం నుండి న్యూక్లియర్ ప్లాంట్ దిగుమతి వరకు అనేక విస్తృతమైన అంశాలు ఆయన ప్రసంగాలలో ఉండేవి. రాజ్యసభ చర్చలలో ఆయన పాల్గొనడాన్ని సభ యావత్తు ఆసక్తిగా గమనించేది. ఏ ప్రభుత్వమైనా తరచుగా ఆయన ప్రసంగాలకు ప్రశంసలు లభించేవి.

యుపిఏ–1 హయాంలో సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, ఆహార భద్రత పథకాల రూపకల్పన మొ॥ విషయాలలో సీతారామ్ కీలకపాత్ర వహించారు. 'సరళీకరణ–ప్రవేటీకరణ–ప్రపంచీకరణ' విధానాలకు వ్యతిరేకంగా గళం వినిపించేవారు. ప్రభుత్వరంగ సంస్థలను కాపాడేందుకు గట్టిగా నిలబడేవారు.

సాధారణంగా రాష్ట్రపతి ప్రసంగంపై ప్రభుత్వాలు రూపొందించిన పాఠానికి సవరణలు ఆమోదించబడవు. కాని, 2015లో మోడీ ప్రభుత్వం రూపొందించిన రాష్ట్రపతి ప్రసంగ పాఠానికి ఏచూరి చేసిన రెండు సవరణలను ప్రభుత్వం అంగీకరించాల్సి వచ్చింది. ప్రతిపక్షంలో అనుభవజ్ఞుడైన నాయకుడిగా కా॥ సీతారామ్ ప్రజల మేలు కోసం వివిధ పార్టీలను ఏకతాటిపైకి తెచ్చిన సందర్భాలు అనేకం. అనేక సమస్యలపై రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో ఉన్న సమర్థత ఆయనను నిజమైన రాజనీతిజ్ఞుడుగా నిలబెట్టింది. ఆయన దృష్టిలో దేశ ప్రయోజనమంటే ప్రజల ప్రయోజనమే. వీటన్నిటి రీత్యా 2017 సం॥లో ఆయనకు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు ఇవ్వబడింది.

**నిజమైన భారతీయతకు అర్థం చెప్పిన ఏచూరి :**

రాజ్యసభలో 2017 ఆగష్టు 10న ఆయన చేసిన వీడ్కోలు ప్రసంగం ఆయనలోని భారతీయతను ఆవిష్కరించింది. ఆయన బ్రాహ్మణ కుటుంబానికి చెందిన వాడని, ఆయన భార్య ఒక ముస్లిం అని, వారి ఇరువురు ఒకరు ఉత్తరాదికి చెందగా రెండవ వారు దక్షిణాదికి చెందినవారమని, ఇద్దరూ రెండు భాషలు మాట్లాడే వారమని, కాబట్టి తమ కుమారుని ఆస్తిత్వాన్ని ఏ విధంగా చూడాలని ప్రశ్నించారు. ఈ ముద్రలు ఏవీ తమ కుమారుడికి వర్తించవని, ఒక్క భారతీయుడు అనేది మాత్రమే వర్తిస్తుందని గర్వంగా ప్రకటించారు.

**నిరంతర అధ్యయనశీలి :**

సీతారామ్ ఏచూరి నిరంతర అధ్యయనశీలి. భారత దేశపు పరిస్థితులలో వాస్తవికతను అర్థం చేసుకోవడానికి భారతీయ రచయితల పుస్తకాలు చదివేవారు. ఒకవైపు సమకాలీన సాహిత్యంతో బాటు రామాయణం, భారతం, భాగవతం వంటి పురాణేతిహాస గ్రంథాలను సైతం అధ్యయనం చేసేవారు. ఆ,యా గ్రంథాలలోని అభూత కల్పనల నుండి వాస్తవికతను గ్రహించే ప్రయత్నం చేసేవారు. పుస్తకాలు చదివే సమయంలో ఆయనలో అనేక ప్రశ్నలు తలెత్తేవి.

రామాయణంలో రాముని మిత్రులుగా వ్యవహరించిన దక్షిణాది రాజులను జంతువులుగా చిత్రీకరించడంలో అర్థమేమిటనే విషయం తెలుసుకోవడానికి అనేక గ్రంథాలు చదివారు. చివరకు రామాయణం గ్రంథం వచ్చిన కాలంలో ద్రావిడులపై ఆర్యుల ఆధిక్యత కారణంగా అలా వ్రాయబడిందని, ఆనాటి సోషల్ రియాలిటీ ఆ విధంగా వున్నదని తెలుసుకున్నారు. అధ్యయనమంటే ఊరకే చదవడం కాదు, అందులోని వాస్తవికతను అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి అని నిరంతరం చెప్పేవారు. చదివిన విషయాలను స్టడీ గ్రూపులలో సహచరులతో చర్చించడం ద్వారా విషయాలపై మన అవగాహన మెరుగు పడుతుందని చెప్పేవారు.

**యుటియఫ్‌తో అనుబంధం :**

కా॥ సీతారామ్ ఏచూరితో యుటియఫ్‌కు విడదీయని అనుబంధం వుంది. వివిధ సందర్భాలలో జరిగిన సభలు, సదస్సులలో ముఖ్యవక్తగా పాల్గొని ప్రభుత్వ విద్యారంగం రక్షించుకోవడానికి ఉపాధ్యాయులు ఏమి చేయాలనే కర్తవ్యం నిర్దేశించేవారు.

ఉపాధ్యాయులు నిరంతరం అధ్యయనం చేయాలని, అధ్యయనం లేకుండా ఈ సమాజాన్ని అర్థం చేసుకోలేమని, అధ్యయనం అనేది మన రోజువారి కార్యక్రమాల్లో ఒకటిగా ఉండాలని చెప్పేవారు.

2010 ఆగష్టు 8న విజయవాడలో మాంటిస్సోరి కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి విద్యాసదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యారంగాన్ని కేంద్రీకరించేందుకు నాలుగు బిల్లులను పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, ఆ బిల్లులు ఆమోదిస్తే విద్యారంగంలో ప్రవేటీకరణ వేగంగా జరగడంతో బాటు, ప్రభుత్వం విద్యారంగం నుండి తన బాధ్యతను వదిలించుకునేందుకు చూస్తుందని కాబట్టి దీనికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

2011 మే 9,10,11 తేదీలలో కర్నూలులో జరిగిన 12వ రాష్ట్ర మహాసభలను సీతారామ్ ఏచూరి ప్రారంభించారు. ప్రారంభోపన్యాసం చేస్తూ యుపిఏ-2 ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా విద్యలో విదేశీ శక్తులు ప్రవేశిస్తున్నాయని, దానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు, మేధావులు తల్లిదండ్రులతో కలిసి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యాహక్కు చట్టం అమలుకు 5ఏళ్ళ కాలానికి అవసరమైన 1.75 లక్షల కోట్లు కేటాయించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు లేవని చెబుతున్నాయని, దేశంలో 2జీ స్పెక్ట్రమ్ కుంభకోణంలో దోపిడీకి గురైన 1.76 లక్షల కోట్లు తిరిగి వసూలు చేస్తే రాష్ట్రాలపై భారం వేయకుండా విద్యాహక్కు చట్టాన్ని సమగ్రంగా అమలు చేయవచ్చునని పేర్కొన్నారు. విద్యారంగం సంక్లిష్ట దశలో వున్న ఆనాటి పరిస్థితులలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలపై ఉపాధ్యాయులలో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత యుటియఫ్‌పై ఉన్నదని, అందుకు ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని కర్తవ్య బోధ చేసారు. యుటియఫ్‌కు ఉద్యమాలు నడిపిన, త్యాగాలు చేసిన చరిత్ర ఉన్నదని, ప్రభుత్వ విద్యారంగాన్ని, దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు జాతీయ స్థాయిలో ఉద్యమించి చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు.

**ఏచూరి లేని లోటు పూడ్చలేనిది :**

నేడు దేశంలో ప్రజాస్వామ్యానికి, లౌకిక వాదానికి విఘాతం కలుగుతోంది. వీటిని పరిరక్షించుకోలేని పక్షంలో దేశం ఐక్యంగా ఉండే అవకాశం లేదు. భారత దేశం 140 కోట్ల జనాభాతో ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన రెండవ దేశంగా ఉంది. స్వాతంత్ర్యం వచ్చిన రోజునే ఈ దేశ ఐక్యత ఎంతోకాలం నిలబడదని, త్వరలోనే విచ్ఛిన్నమై పోతుందని ప్రకటించినవారూ ఉన్నారు. దేశాన్ని చీల్చాలని రకరకాలుగా ప్రయత్నించినవారూ ఉన్నారు. అట్లాంటివారు స్వాతంత్ర్యం వచ్చి 75 సం॥లు గడిచినా ఈ దేశమెలా ఐక్యంగా ఉందని ఆశ్చర్యపోతున్నారు. దీనికి కారణం మన దేశంలో అమలవుతున్న ఫెడరలిజం (సమాఖ్యవాదం). అయితే ప్రస్తుత పాలకులు ఫెడరలిజానికి తూట్లు పొడుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన విలువ ఇవ్వడం లేదు. ప్రతి విషయంలో కేంద్రమే పెత్తనం చేయాలంటున్నారు. 'ఒకే దేశం-ఒకే భాష', ఒకే దేశం-ఒకే ఎన్నిక' అంటూ తమ విధానాలను బలవంతంగా రుద్దుతున్నారు. ఇప్పటికే ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఆదాయం పంపిణీ అసమతుల్యంగా ఉందని అసంతృప్తులు పెరుగుతున్నాయి. ఇవే విధానాలు కొనసాగితే త్వరలోనే దేశం విచ్ఛిన్నంవైపు ప్రయాణించే అవకాశం వుంది. ఇలాంటి క్లిష్టమైన పరిస్థితుల్లో ఏచూరి లేని లోటు స్పష్టంగా కనబడుతుంది.

పుట్టిన ప్రతి ప్రాణి ఏదో ఒక రోజు మరణించక తప్పదు. అయితే ప్రజలలో చిరస్థాయిగా గుర్తుండిపోయేవారు కొందరే ఉంటారు. వారి ఆశయాలకనుగుణంగా ప్రయాణించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి.

**- కె.ఎస్.ఎస్.ప్రసాద్,** రాష్ట్ర ప్రధానకార్యదర్శి




# పాత పెన్షన్ విధానమే మేలు

2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకం పొందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు "నూతన పెన్షన్ విధానం (ఎన్‌పిఎస్)" స్థానే "యూనిఫైడ్ పెన్షన్ విధానం (యుపిఎస్)" అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి వర్గం ప్రకటించింది. ఆగష్టు 24వ తేదీన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2025 మార్చి 31, ఆ తర్వాత రిటైర్ అయ్యే ఎన్‌పిఎస్ ఉద్యోగులందరికీ ఈ స్కీమ్ 01.04.2025 నుండి వర్తింపజేస్తారు. దాదాపు 23లక్షల మందిగా వున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ స్కీమ్ వర్తించనుంది. రాష్ట్రాలు కూడా అమలు చేస్తే మరొక 90లక్షలమంది స్కీమ్ పరిధిలోకి వస్తారు.


కె.ఎస్.ఎస్.ప్రసాద్
రాష్ట్ర ప్రధానకార్యదర్శి

**యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ :**

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యూనిఫైడ్ పెన్షన్ విధానంలో రిటైర్ అయ్యే ఉద్యోగికి ఈ క్రింది ప్రయోజనాలు లభిస్తాయి.

- ఉద్యోగి చివరి 12 నెలల సరాసరి వేతనంలో 50% సర్వీస్ పెన్షన్ చెల్లిస్తారు.
- ఉద్యోగి మరణించిన సందర్భంలో అతనికి వచ్చే పెన్షన్‌లో 60% ఫ్యామిలీ పెన్షన్‌గా జీవిత భాగస్వామికి చెల్లిస్తారు.
- కనీస పెన్షన్ రూ.10000లుగా ఉంటుంది.
- ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ సూచికి అనుగుణంగా పెన్షన్‌తోబాటు కరువు భత్యం చెలిస్తారు.
- రిటైర్‌మెంట్ సందర్భంగా ఉద్యోగికి ఇచ్చే గ్రాట్యూటీకి అదనంగా కొంత మొత్తం చేర్చి ఉద్యోగి చేసిన ప్రతి అర్ధ సంవత్సర సర్వీస్‌కు (పే+డిఏ)లో 1/10వంతు లెక్కించి ఏకమొత్తంగా చెల్లిస్తారు.

**అమలు జరిపే విధానం :**

ఉద్యోగి ఎన్‌పిఎస్ లేదా యుపిఎస్‌లలో ఏదో ఒక విధానాన్ని ఎంచుకోవాలి. ఉద్యోగి గతంలో వలెనే తాను పొందే జీతభత్యాలు, డిఏ అరియర్లలో 10% సొమ్ము ఎన్‌ఎస్‌డిఎల్‌కు జమ చేయాలి. కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇప్పటి వరకు చెల్లిస్తున్న 14% సొమ్మును 18.5%కు పెంచి జమ చేస్తుంది. ఈ రెండు మొత్తాలపై వచ్చిన వడ్డీతో సహా ఉద్యోగి ఖాతాకు జమ అయ్యే మొత్తాన్ని ప్రభుత్వానికి జమ చేయవలసి ఉంటుంది. ప్రభుత్వం తాను ప్రకటించిన పెన్షన్ విధానం అనుసరించి ఉద్యోగికి పెన్షన్ చెల్లిస్తుంది.

**నిబంధనలు :**

- 10 సం॥ల కనీస సర్వీస్‌తో రిటైర్ అయినవారికే ఈ పథకం వర్తిస్తుంది.
- మెడికల్ ఇన్‌వాలిడేషన్‌తో రిటైర్ అయ్యేవారు 10 సం॥ల సర్వీస్, వాలంటరీ రిటైర్‌మెంట్ పొందాలంటే 20 సం॥ సర్వీస్, ప్రభుత్వ నిబంధన ప్రకారం పదవీ విరమణ చేస్తే 25సం॥ల సర్వీస్ పూర్తి చేసిన వారికి ఈ పథకం వర్తిస్తుంది.
- ఉద్యోగి రాజీనామా చేసినా, ఉద్యోగిని సర్వీస్ నుండి తొలగించినా, బర్తరఫ్ చేసినా మరియు నిర్బంధ పదవీ విరమణ చేయించినా వారికి ఈ పథకం వర్తించదు.
- ఉద్యోగి మరణిస్తే అతని జీవిత భాగస్వామికి మాత్రమే ఫ్యామిలీ పెన్షన్ చెల్లిస్తారు. ఇతర కుటుంబ సభ్యులకు చెల్లించే అవకాశం లేదు.

**పెన్షన్ లెక్కించే విధానం:**

**ఉదా (1) :**

| | |
|---|---|
| **ఉద్యోగి చివరి 12 నెలల సరాసరి వేతనం** | **= 80,000** |
| **ఉద్యోగి చేసిన సర్వీసు** | **= 28 సం. 2నె** |

**డిఏ రేటు 30.6% అనుకుంటే**

| | |
|---|---|
| **ఉద్యోగి సర్వీస్ పెన్షన్** | **= 80,000 X 25/25 X 1/2 = 40,000** |
| **గ్రాట్యూటీ మొత్తం** | **= (80,000 + 24,480)X 28/2** |
| | **= రూ.14,62,720** |
| **ఫ్యామిలీ పెన్షన్** | **= 40,000 X 60% = రూ.24,000** |

**ఉదా (2) :**

| | |
|---|---|
| **ఉద్యోగి చివరి 12 నెలల సరాసరి వేతనం** | **= 24,000** |
| **ఉద్యోగి చేసిన సర్వీసు** | **= 10 సం. 6నె** |

**డిఏ రేటు 30.6% అనుకుంటే**

| | |
|---|---|
| **ఉద్యోగి సర్వీస్ పెన్షన్** | **= 24,000 X 10/25 X 1/2 = 4,800** |

**(ఈ మొత్తం రూ.10,000కంటే తక్కువగా ఉన్నందున ఉద్యోగికి నెలకు రూ.10,000 చొప్పున సర్వీస్ పెన్షన్ చెల్లిస్తారు)**

| | |
|---|---|
| **గ్రాట్యూటీ మొత్తం** | **= (24,000 + 7,344) X 21/2** |
| | **= రూ.3,29,112** |
| **ఫ్యామిలీ పెన్షన్** | **= 10,000** |

### యుపిఎస్ జిపిఎస్‌కు జిరాక్స్ కాపీయా?

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్' దాదాపు గత ప్రభుత్వం ప్రకటించిన 'గ్యారంటీడ్ పెన్షన్ స్కీమ్'ను పోలి ఉండడంతో అందరూ జిపిఎస్ స్కీమ్‌ని కేంద్ర ప్రభుత్వం కాపీ చేసినట్లు భావిస్తున్నారు. అయితే జగన్ ప్రభుత్వం ప్రకటించిన జిపిఎస్ పథకం వారి స్వంత ఆలోచన కాదు. ఉద్యోగులలో వస్తున్న అసంతృప్తిని గమనించి కేంద్ర ప్రభుత్వం ఈ స్కీమ్‌ను ముందే రూపొందించింది. ఈ స్కీమ్ ప్రకటించడం వల్ల ఎన్నికలలో వచ్చే లబ్ధి కన్నా ఇతర అంశాల వల్ల కలిగే లబ్ధి ఎక్కువ ఉండడంతో తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ విషయాన్ని తెలుసుకున్న జగన్ ప్రభుత్వం మన రాష్ట్రంలో ముందుగానే ప్రవేశ పెట్టింది. అయినా ఉద్యోగుల మన్నన పొందలేక ఎన్నికలలో చతికిల పడింది.

### రాష్ట్ర ఉద్యోగులకు సమ్మతమేనా?

మోసం చేసిన గత ప్రభుత్వాన్ని గద్దె దించి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, కూటమి ప్రభుత్వం ఏర్పడితే పాత పెన్షన్ విధానం పునరుద్దరిస్తారేమోనని ఆశించి ఉద్యోగులు ఎన్నికలలో భారీ మెజార్టీతో కూటమిని గెలిపించారు. కాని, ప్రభుత్వం ఏర్పడగానే ఆర్థిక శాఖ అధికారులు జిపిఎస్‌ను అమలు చేసే ప్రయత్నం చేసారు. దీనికి నిరసనగా పెద్ద ఎత్తున యుటియఫ్ ఆందోళన వ్యక్తం చేయడంతో ముఖ్యమంత్రి ఆ ఉత్తర్వులను నిలుపుదల చేసారు. పైగా ఇప్పుడు కూటమిలో భాగస్వామిగా వున్న పార్టీలే కేంద్రంలో అధికారంలో వున్నాయి. కనుక కేంద్రం ఆమోదించిన యుపిఎస్‌ను రాష్ట్రంలో అమలు చేస్తారా? అమలు చేస్తే ఉద్యోగులు అంగీకరిస్తారా?

### స్పష్టత ఏదీ...?

(1) కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యుపిఎస్ స్కీమ్‌లో ఉద్యోగి 25 సం॥లు సర్వీస్ పూర్తి చేస్తే 50% పెన్షన్ ఇస్తామని, పూర్తి చేసిన ప్రతి అర్థ సంవత్సరపు సర్వీస్‌కు పే+డిఏలో 1/10 వంతున లెక్కించి వన్ టైమ్ సెటిల్‌మెంట్‌గా కొంత మొత్తాన్ని చెల్లిస్తామని పేర్కొన్నారు. ఉద్యోగి 10% చొప్పున, కేంద్ర ప్రభుత్వం 18.5% చొప్పున పథకంలో జమ చేస్తే వచ్చే మొత్తంతో యాన్యుటీలు కొనుగోలు చేస్తే వచ్చే మొత్తం కేంద్ర ప్రభుత్వం ఇవ్వజూపుతున్న 50% పెన్షన్, గ్రాట్యూటీలకంటే ఎక్కువే ఉంటుంది. అప్పుడు ఉద్యోగులకు కలిగే లాభమేమిటి? స్పష్టత లేదు.

(2) కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యుపిఎస్ పథకంలో కన్స్యూమర్ ప్రైస్ సూచి ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామని పేర్కొన్నారు తప్ప రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చే డిఏతో సమానంగా డిఆర్ చెల్లిస్తారా.. అదీగాక పిఆర్‌సిలు సందర్భంగా ఇకపై పెన్షన్ పెరిగే అవకాశం లేదు. డిఆర్ మాత్రమే చెల్లిస్తారు. అప్పుడు పాత డిఆర్‌కు అదనంగా కొత్త డిఏ కూడా కలిపి చెల్లిస్తారా? అనే దానిపై స్పష్టతనివ్వలేదు.

(3) పాత పెన్షన్ విధానంలో ఉద్యోగి మరణిస్తే భార్య / భర్త లేదా అర్హులైన కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ పెన్షన్ వర్తించేది. జిపిఎస్ విధానంలో భార్య/భర్తకు మాత్రమే వర్తిస్తుంది అని పేర్కొన్నారు. ఉద్యోగికి స్పౌజ్ లేకపోతే పెన్షన్ ఎవరికి లభిస్తుందనేది స్పష్టతలేదు.

(4) కేంద్ర గెజిట్ నం.41, తేదీ.31.01.2019 ప్రకారం ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ 10%, ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ 14% వుండాలి. గత ప్రభుత్వం ప్రభుత్వ వాటాగా 10%మే కొనసాగించింది. దీనివల్ల గడిచిన 5 సం॥లు ఉద్యోగులు పెద్దఎత్తున నష్ట పోయారు. 14%మే అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం 18.5% తన వాటాగా జమచేస్తుందా?

(5) కేంద్ర గెజిట్ నం.178, తేదీ.31.03.2021 ప్రకారం చని పోయిన ఉద్యోగి జీవిత భాగస్వామికి ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేసినప్పటికి ఉద్యోగి ఖాతాలో జమ అయిన మొత్తాన్ని ఆ కుటుంబానికి తిరిగి చెల్లించాలి. ఇప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదు. ఇప్పుడైనా తీసుకుంటారా?

(6) మెమో నం.57 ప్రకారం 01.09.2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన 11వేలమంది ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయవలసి ఉండగా, గత ప్రభుత్వం కేవలం ముగ్గురు ఐ.ఏ.ఎస్‌లకు మాత్రం వర్తింపజేసి మిగిలిన వారికి మొండిచేయి చూపింది. వీరి పరిస్థితి ఏమిటి?

(7) ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్‌టిసి ఉద్యోగులను పరిగణించిన తర్వాత వారికి ఏ పెన్షన్ విధానం అమలు చేయాలనేది దానిపై భిన్నాభిప్రాయాలు వున్నాయి. ఆర్‌టిసి ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా వారికి జిపిఎస్ అమలు చేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది. ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేస్తుంది? స్పష్టత లేదు.

### కర్తవ్యం ఏమిటి?

ఆర్థిక లోటు పెరుగుతున్న కారణంగా పెన్షన్ భారాన్ని ప్రభుత్వాలు మోయలేకపోతున్నాయని కొందరు కుహనా మేధావులు వాదిస్తున్నారు. నిజానికి పనిచేస్తున్న మొత్తం ఉద్యోగుల్లో 50% కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ధోరణి వల్ల వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది. రెగ్యులర్ ఉద్యోగ కల్పనకు ప్రభుత్వాలు ఎప్పుడో మంగళం పాడేసాయి.

మరోవైపు కేంద్రం కార్పొరేట్ పన్నులు 30% నుండి 22%కి తగ్గించింది. కొత్త పెట్టుబడిదారులకు 15%కి తగ్గించింది. దీనివలన యేటా 1.50 లక్షల కోట్లు ఆదాయం కార్పొరేట్ వర్గానికి అయాచితంగా కట్టబెడుతోంది. గడిచిన 5 సం॥లలో కార్పొరేట్ల బకాయిలు 17 లక్షల కోట్లు మాఫీ చేసింది. అంతేగాదు ఇన్సెంటివ్ పేరుతో మరో 2 లక్షల కోట్లు ఇచ్చింది. అంటే ప్రభుత్వం వద్ద డబ్బు లేదు అనే మాట తప్పని రుజువైంది. లక్షల కోట్లు కార్పొరేట్లకు కుమ్మరించే కేంద్ర ప్రభుత్వం, ఉద్యోగులకు పాత పెన్షన్ సౌకర్యం పునరుద్ధరించేందుకు మాత్రం ససేమిరా అంటుంది. రాష్ట్రాలను అమలు చేయవద్దని, అమలు చేస్తే నిధులు ఇవ్వబోమని బెదిరిస్తోంది.

ఉద్యోగుల, ఉపాధ్యాయుల, కార్మికుల సొమ్ములు దోచి, పెట్టుబడిదారులను సంతృప్తిపరిచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధిచెప్పడంతో బాటు మన హక్కుల కోసం ఉద్యమం నిర్మించాల్సిన సమయం ఆసన్నమైంది. పోరాడితే సాధించలేనిది ఏదీ లేదు. ఎన్‌పిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చబోమని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు యుపిఎస్ అమలు చేస్తానని చెబుతుంది. యుపిఎస్ వరకు వచ్చిన ప్రభుత్వాన్ని ఓపిఎస్ వరకు తీసుకువెళ్ళడం అసాధ్యమేమీ కాదు. అందరూ కలిసి పోరాడితే మన సంఘటిత శక్తిముందు ప్రభుత్వం తల వంచాల్సిందే.

**"చేయి చేయి కలుపుదాం.... ఓపిఎస్‌ను సాధిద్దాం..."**

## లెజండరీ నాయకుడు

# నాగటి నారాయణ



### మన ఉద్యమ నాయకులు

అమరజీవి ఎవిఎస్ ఉద్యమ వారసునిగా బాధ్యతలు భుజాలకెత్తుకుని యుటిఎఫ్ ఉద్యమ ప్రస్థానాన్ని మరో మెట్టుకు ఎదిగించడంలో కా॥ నాగటి నారాయణ అద్వితీయ పాత్ర పోషించారు." హక్కులు – బాధ్యతలు" రెండు నేత్రాలుగా భావించి ఒక వైపు ఉపాధ్యాయ హక్కుల కోసం శ్రమిస్తూనే, మరో వైపు విద్యారంగ పటిష్టత కోసం అహర్నిశలు కృషి సల్పిన నికార్సైన ఉద్యమ నేత మన నాగటి నారాయణ.

నాగటి నారాయణ 4 డిసెంబర్ 1956 న ఖమ్మం జిల్లా బోనకల్ మండలం పెద్దబీరవల్లిలో నిరుపేద దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు. నాగటి సామేలు, సుందరమ్మలకు నారాయణ ఒక్కడే కుమారుడు. చెల్లెలు మేరీ ఉన్నారు. బాల్యంలో అనేక కష్టాలను అధిగమించి చదువుకున్నారు. గ్రామంలో బలంగా ఉన్న వామపక్ష రాజకీయాలతో ప్రభావితం అయ్యారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐలలో పనిచేశారు. భార్య అమృత సహకారంతో బిఎ, టిటిసి చదివారు.

**ఉపాధ్యాయ వృత్తిలో :**

1980 అక్టోబర్ 30న గిరిజన సంక్షేమ శాఖలో ఎస్‌జిటి ఉపాధ్యాయుడుగా చేరారు. తదనంతరం దూర విద్యలో ఎంఎ చదివారు. 1986లో స్కూల్ అసిస్టెంట్, 2009లో జిహెచ్చెంగా పదోన్నతి పొందారు 2014 డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. 1999లో ఆరు నెలలు దీర్ఘకాలం సెలవు పెట్టుకుని, 2000 నుండి 2012 వరకు యుటిఎఫ్ ప్రధాన బాధ్యునిగా అదర్ డ్యూటీ పై రాష్ట్ర కేంద్రంలో ఉన్నారు. రిటైరైన అనంతరం హైదరాబాద్ లోనే ఉండిపోయారు.

**యుటియఫ్ నాయకుడుగా :**

విద్యార్థి ఉద్యమం ఇచ్చిన చైతన్యంతో గిరిజన సంక్షేమశాఖలోని అధికారుల నిరంకుశత్వాన్ని ప్రశ్నించారు, ఎదిరించారు. యుటిఎఫ్ కార్యకర్తగా ఎదిగారు. సమితి ప్రధాన కార్యదర్శిగా నాయకత్వ బాధ్యతల్లోకి వచ్చారు. నారాయణ నిరంతర అధ్యయనశీలి, సాహిత్యాభిమాని, మంచి వక్త, సాంస్కృతిక రంగంలోనూ ప్రవేశం ఉంది. తొలినాళ్ళలో ఐక్యఉపాధ్యాయ పత్రికలో పుస్తక సమీక్ష వ్రాసేవారు. నారాయణ లోని సాహిత్యాభిలాషను గుర్తించి యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం 1992లో ఐక్య ఉపాధ్యాయ ఎడిటోరియల్ బోర్డు సభ్యునిగా ఎంపికచేసింది.

1986 నుండి 93 వరకు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేశారు. 1993 నుండి 96 వరకు జిల్లా అధ్యక్షుడు, 1997 లో జిల్లా ప్రధాన కార్యదర్శి. 98లో జిల్లా కోశాధికారి బాధ్యతలు నిర్వహించారు. 1998 చివర్లో రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రాష్ట్ర కేంద్రానికి వచ్చారు. 99లో రాష్ట్ర సహాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. 2000 జనవరిలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా కా. కె జోజయ్య, ప్రధాన కార్యదర్శిగా కా. ఎన్ నారాయణ ఎన్నికయ్యారు. ఒకేసారి రామిరెడ్డి, వెంకటస్వామి లాంటి అగ్రేసర నాయకత్వం రిలీవై రెండో తరం ప్రధాన నాయకత్వ బాధ్యతల్లోకి వచ్చారు. యుటిఎఫ్ ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని నారాయణ నాయకునిగా రాణించారు.

**స్ఫూర్తి ప్రదాత :**

సహజంగా సంఘంలో సమిష్టి నిర్ణయాలే ఉంటాయి. వాటిని సమర్థవంతంగా అమలు చేయించటంలో నాయకత్వం వ్యక్తిగత బాధ్యత కీలకంగా ఉంటుంది. రామిరెడ్డి మార్గదర్శకత్వంలో నూతన తరం నేతృత్వంలో 2003 డిసెంబర్‌లో రాష్ట్ర 9వ మహాసభలు, 2005 డిసెంబర్‌లో ఎస్టీఎఫ్ఐ అఖిల భారత 3వ మహాసభలు హైదరాబాద్ లో సమర్థవంతంగా నిర్వహించారు. ఆ మహాసభలు రాష్ట్రంలో యుటిఎఫ్ ఉద్యమాన్ని మరోమలుపు తిప్పాయి. రాష్ట్ర వ్యాప్తంగా సంఘ ప్రతిష్టను పెంచాయి.

ప్రతిరోజూ పలు వార్తాపత్రికలు చదివి విద్య, ఉపాధ్యాయులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను నోట్స్ రాసుకుని రాష్ట్ర కేంద్రంలోని ఇతర బాధ్యులతో చర్చించి అవసరమైన వాటిపై వెంటనే అధికారులకు ప్రాతినిధ్యాలు చేసి, పత్రికా ప్రకటనలు ఇచ్చేవారు. వివిధ అంశాలపై పత్రికల్లో వ్యాసాలు వ్రాశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో జరిగే చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. విద్యారంగంలో సమాచారం కోసం మీడియా మిత్రులు తరచుగా నారాయణను సంప్రదించేవారు.

ఒంగోలు, కాకినాడ మహాసభలకు పాటల క్యాసెట్ తయారు చేయించారు. గిరిజన సర్వీస్ రూల్స్ – పుస్తకం, విద్యాహక్కు చట్టం – పుస్తకం, మెడికల్ రీయింబర్స్ మెంట్ జిఓల కంపెండియం ముద్రించి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పంపిణీ చేయించారు. జిల్లా, రాష్ట్ర బాధ్యతల్లో ఉన్నప్పుడు ఆయా స్థాయిల్లో కార్యకర్తల సామర్థ్యాలను గుర్తించి పని అప్పగించేవారు. మిలిటెన్సీని గమనించి

నాయకత్వ బాధ్యతల్లోకి ప్రమోట్ చేసేవారు. కార్యకర్తల్లో శాస్త్రీయ అవగాహన, రాజకీయం, సామాజిక అంశాలపై చైతన్యం కలిగించటానికి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో తరచుగా నిర్వహించిన క్లాసుల్లో వివిధ అంశాలపై ఆసక్తికరంగా బోధించేవారు.

**సామాజిక న్యాయం కోసం :**

గిరిజన సంక్షేమ శాఖలో 1986లో ఎస్సెస్సీ అర్హతతో ఏకోపాధ్యాయ పాఠశాలల్లో నియామకమైన స్థానిక గిరిజన అభ్యర్థులకు ఇన్ సర్వీస్ శిక్షణ ఇప్పించటం, శిక్షణ పూర్తైన తర్వాత అన్ ట్రైన్డ్ కాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లు ఇప్పించటానికి భద్రాచలం ఐటిడిఎలో విశేషమైన కృషి చేశారు. గిరిజన ఏకోపాధ్యాయ పాఠశాలల్లో శిక్షణకు వెళ్ళిన సందర్భంలో తాత్కాలికంగా వాలంటీర్లుగా పనిచేసిన వారికి, పాఠశాలలు లేని గిరిజన ఆవాసాలలో మాబడి పేరిట పాఠశాలలు ఏర్పాటు చేసి వాలంటీర్లుగా పనిచేసిన స్థానిక గిరిజన నిరుద్యోగులను కొత్త పోస్టులు మంజూరైన సందర్భం లో నారాయణ నేతృత్వంలో యుటిఎఫ్ జిల్లా కమిటీ అర్ధరాత్రి ఆందోళన చేపట్టి, ఐటిడిఎ అధికారులతో పోట్లాడి వారందరినీ రెగ్యులరైజ్ చేయించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యా యులకు డ్రాయింగ్ అధికారాలు సాధించటం, గిరిజన విద్యా వికాస కేంద్రాలను (ఏకోపాధ్యాయ పాఠశాలలను) ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (గిరిజన సంక్షేమం)గా పేరు మార్పు, గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సర్వీసు నిబంధనల సాధనలో నారాయణ కృషి ఉన్నది.

జాతీయ సాక్షరతా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1990లో అక్షరకళా యాత్రను భద్రాచలం డివిజన్‌లో విజయవంతం గావించారు. 1992 ఆగస్టు 11,12 తేదీల్లో రంప చోడవరంలో ఏజెన్సీ మొదటి రాష్ట్ర సదస్సు డిఎన్ మూర్తి, నారాయణల చొరవతో జరగ్గా, రెండవ సదస్సు నారాయణ, జియా ఉద్దీన్‌ల చొరవతో 1996 అక్టోబర్ 16,17 తేదీల్లో భద్రాచలంలో జరిగింది. మూడవ సదస్సు హైదరాబాద్‌లో, నాలుగో సదస్సు జియా ఉద్దీన్, నరసింహారావుల చొరవతో భద్రాచలంలో జరిపారు.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, డిసేబుల్డ్ బ్యాక్‌లాగ్ ఉపాధ్యాయ ఖాళీల భర్తీ కోసం 2002లో ఎంపికైన అన్‌ట్రైన్డ్ అభ్యర్థులను మూడేళ్ళలో శిక్షణ పొంది వస్తే అప్రంటీస్ టీచర్‌గా నియమిస్తామని ప్రభుత్వం విధించిన నిబంధనకు వ్యతిరేకంగా ఎంపికైన అభ్యర్థులను సమీకరించి యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలో ప్రారంభించిన పోరాటాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించి ఉధృతంగా నిర్వహించిన ఫలితంగా 9 వేలమంది ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్‌సి అభ్యర్థులను స్పెషల్ విద్యావాలంటీర్లుగా నియమించి, దూరవిద్యా విధానంలో ప్రభుత్వమే అందరికీ శిక్షణ ఇచ్చింది. శిక్షణా కాలానికి ఫీజుల మాఫీ, అప్రంటీస్ స్టైఫండ్ చెల్లింపు, శిక్షణా కాలాన్ని అప్రంటీస్‌గా పరిగణించి, పూర్తైన వెంటనే రెగ్యులర్ ఎస్‌జిటిగా నియమించటం, రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, శిక్షణా కాలాన్ని పెన్షన్‌కు లెక్కించి పాత పెన్షన్ వర్తింపు వంటి మహత్తర విజయాలు నారాయణ నేతృత్వంలో యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ దశాబ్దంపాటు నిర్వహించిన నిరంతర ఉద్యమాలద్వారా సాకారమైనాయి. స్పెషల్ వివి బ్యాచ్ ఉపాధ్యాయులు పలువురు ఈరోజు యుటిఎఫ్ నాయకత్వ స్థానాల్లో ఉన్నారు. 2003, 2005, 2008 DSCల ద్వారా ఎంపికైన ఉపాధ్యాయుల నియామకాల్లో జాప్యానికి నిరసనగా ఉధృతమైన పోరాటాలు నిర్వహించి నియామకాలు సాధించుకున్నాం.

ఏకీకృత సర్వీసు నిబంధనలు, అప్రంటీస్ సర్వీసు కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, అప్రంటీస్ విధానం రద్దు కోసం యుటిఎఫ్ స్వతంత్రంగా, ఐక్య వేదికలు యుయస్పీఎస్, జాక్టో ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. ఎపి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, వర్కర్ల జెఎసి కోచైర్మన్‌గా పిఆర్‌సి సాధనకు జరిగిన ఆందోళనలు, చర్చల్లో నారాయణ క్రియాశీలకంగా వ్యవహరించారు.

ప్రభుత్వ విధానాల వల్ల నానాటికి నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలి అనే లక్ష్యంతో 'విద్యా పరిరక్షణ వేదిక' ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటూ ఉపాధ్యాయులను చైతన్య పరిచారు.

**అప్రెంటీస్ రద్దుకై పోరాడిన యోధుడు :**

2008 సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 4 వరకు జాక్టో ఆధ్వర్యంలో జరిగిన13 రోజుల సమ్మెకు నాయకత్వం వహించి ఎఫెక్టివ్‌గా నడిపి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆగ్రహానికి గురయ్యారు. సమ్మె విరమణ అనంతరం కొందరు ఎమ్మెల్సీలు, కొన్ని సంఘాలు కుట్రచేసి జాక్టో నుండి యుటిఎఫ్, డిటిఎఫ్, టిఎన్ యుయస్ సంఘాలను బహిష్కరించిన సందర్భంలో ఏమాత్రం వెరవకుండా అప్రంటీస్ సర్వీసుకి నోషనల్ ఇంక్రిమెంట్ల సాధన, అప్రంటీస్ విధానం రద్దు కోసం మరింత పట్టుదలతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనా, పోరాటాలు నిర్వహించి సంఘాన్ని చాంపియన్‌గా నిలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. వివిధ జిల్లాల్లో జరిగిన సభలు, సమావేశాలు, క్లాసులకు హాజరయ్యేవారు.

2012 సెప్టెంబర్ 6 నుండి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, వై శ్రీనివాసులు రెడ్డితో కలిసి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టి, సెప్టెంబర్ 13 వరకు ఎనిమిది రోజులు కొనసాగించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పోలీసులు అరెస్టు చేసి గాంధీ హాస్పిటల్ కు తరలించి బలవంతంగా దీక్ష విరమింపజేశారు. తత్ఫలితంగా 2012 డిఎస్సీ నుండి అప్రంటీస్ వ్యవస్థ రద్దు చేయబడింది.

**మెరుగైన పిఆర్‌సి సాధనలో :**

2009లో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడుగా ఎన్నికై 2013 ఏప్రిల్ వరకు కొనసాగారు. సిఎస్ రావు నేతృత్వంలోని 9వ పిఆర్సీతో జరిగిన చర్చల్లో నారాయణ నేతృత్వంలో యుటిఎఫ్ ప్రతినిధులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలతో కలిసి చేసిన ప్రాతినిధ్యాల ఫలితంగా ఉపా

ధ్యాయులకు మెరుగైన పేస్కేల్స్ సాధించుకున్నాము. అప్రెంటీస్ విధానం రద్దుకు సిఫారసు చేయబడింది. ముఖ్యమంత్రులు రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి లతో జెఎసి ఆధ్వర్యంలో చర్చలు జరిపి మెరుగైన ఐఆర్, ఫిట్మెంట్ సాధించటంలో కో చైర్మన్‌గా నారాయణ కీలక పాత్ర పోషించారు.

**ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షునిగా :**

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (STFI) జాతీయ ఉపాధ్యక్షునిగా 2005 డిసెంబర్ నుండి 2018 మే వరకు బాధ్యతలు నిర్వహించారు. నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్, విద్యాహక్కు చట్టం, ఎన్‌ఈపి తదితర జాతీయ స్థాయిలో విద్యా విధానంలో వచ్చిన మార్పులు అధ్యయనం చేసి స్పందించటంలో, కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యాలు చేయటంలోనూ, జాతీయ పెన్షన్ విధానం (NPS/CPS)కి వ్యతిరేకంగా దేశవ్యాప్త పోరాటాల రూపకల్పనలో ఎస్టీఎఫ్ఐ కమిటీల్లో జరిగే చర్చల్లో నారాయణ చురుకుగా పాల్గొనేవారు. విజయవాడలో, బెంగళూరులో ఎస్టీఎఫ్ఐ జాతీయ మహిళా సదస్సుల నిర్వహణలో క్రియాశీల పాత్ర పోషించారు.

**శాసన మండలి ఎన్నికలు :**

శాసనమండలి పునరుద్ధరణ సందర్భంలో ప్రాథమిక ఉపాధ్యాయులకు ఓటుహక్కు కావాలని యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమం నిర్వహించారు. 2007లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. యుటిఎఫ్ మద్దతుతో ఏడుగురు ఉద్యమ అభ్యర్థులు (3 ఉపాధ్యాయ, 4 గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ఆందోళనా, పోరాటాలకు పిలుపులిచ్చి నాయకత్వం వహించారు. పోరాటాల్లో ముందుండి మిలిటెన్సీని ప్రదర్శించారు.

రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు 2012 డిసెంబర్ 31న నాగటి నారాయణ విఆర్ఎస్ తీసుకుని 2013 ఫిబ్రవరిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజక వర్గంలో పోటీచేసి తెలంగాణ ఉద్యమ హెూరులో ఓటమి చెందారు.

**కష్టకాలంలోనూ :**

ఎమ్మెల్సీ ఎన్నికలలో పరాజయం పొందిన తర్వాత 2013 డిసెంబర్‌లో తిరిగి ఉద్యోగంలో చేరారు. అప్పుడే ఆయన తండ్రి మరణించారు. 2014 సెప్టెంబర్ 28న కారు ప్రమాదంలో భార్య అమృత మరణించారు. తీవ్ర గాయాలపాలైన నారాయణ భార్య మరణం కూడా తెలుసుకోలేని స్థితిలో సిపిఐ(ఎం) పార్టీ నాయకులు, యుటిఎఫ్ కార్యకర్తలు అండగా నిలిచారు. నిమ్స్‌లో నాలుగు నెలలపాటు చికిత్స పొంది పూర్తిగా కోలుకున్నారు. హాస్పిటల్‌లో ఉండగానే డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు.

2013 నుండి ఉమ్మడి రాష్ట్రంలో యుటిఎఫ్ గౌరవాధ్యక్షుడుగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్‌కు 2014 డిసెంబర్ వరకు గౌరవాధ్యక్షుడుగా ఉన్నారు. 2014 అక్టోబర్ నుండి 2017 వరకు వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ పత్రికకు తొలి ప్రధాన సంపాదకులుగా బాధ్యతలు నిర్వహించారు.

**విద్యారంగంపై అధ్యయనం :**

2017 తర్వాత తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ స్థాపించి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. న్యాయ పోరాటం ద్వారా చెప్పుకోదగ్గ విజయాన్ని సాధించారు.

సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ స్టడీస్ అండ్ సర్వీసెస్ (SESS) ఏర్పాటు చేసి విద్యారంగం పోకడలపై నిరంతరం అధ్యయనం చేసి అవసరమైన సందర్భంలో స్పందించేవారు.

**చైనా పర్యటన :**

చైనా కమ్యూనిస్టు పార్టీ ఆహ్వానం మేరకు చైనాలో పర్యటించిన వామపక్ష విద్యారంగ ప్రతినిధి బృందంలో ఎపి నుండి విద్యావేత్త డా. చుక్కా రామయ్యతోపాటు నారాయణకు అవకాశం కల్పించారు. 2008 జులై 5 నుండి 15 వరకు చైనాలో ప్రభుత్వ అతిథులుగా వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. చైనా విద్యావిధానం, పారిశ్రామిక ప్రగతిని పరిశీలించే అవకాశం వారికి లభించింది.

**లెజండరీ నాయకుడు :**

అక్టోబర్ 10 ఉదయం హఠాత్తుగా శ్వాస పీల్చడంలో సమస్య ఏర్పడింది. కుటుంబ సభ్యులు అంబులెన్స్ పిలిచి హాస్పిటల్‌కు తీసుకుని వచ్చేటప్పటికే శ్వాస ఆగిపోయింది.

ప్రభుత్వ విద్య అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన నారాయణ మరణవార్త ఉభయ రాష్ట్రాల్లోని ఉపాధ్యాయులను దిగ్భ్రాంతికి గురిచేసింది. మరణ వార్త తెలిసిన వెంటనే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వం, హుటాహుటిన నిమ్స్ హాస్పిటల్‌కు వెళ్ళి నారాయణ భౌతికకాయాన్ని టిఎస్ యుటియఫ్ రాష్ట్ర కార్యాలయానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 12.00 నుండి 4.30 వరకు కార్యాలయంలో ఉంచగా ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ ఉపా ధ్యాయ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రముఖులు, రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసి, నారాయణ భౌతిక కాయాన్ని కడసారి చూసి నివాళులర్పించారు. అనంతరం అక్టోబర్ 11వ తేదీన నారాయణ గారి అంత్యక్రియలు వారి స్వగ్రామం పెద్ద బీరవల్లిలో జరిగాయి.

అట్టడుగు వర్గాల నుండి సంఘంలో అత్యున్నత నాయకత్వ స్థాయికి ఎదగడం ద్వారా యుటిఎఫ్‌లో సామాజిక న్యాయానికి ఉన్న సముచిత స్థానాన్ని నిరూపించిన నారాయణ యుటియఫ్ ఉద్యమానికి ఒక లెజండరీ నాయకుడు.


**ఐక్యఉపాధ్యాయ**

| | |
|---|---|
| సంవత్సరం చందా | రూ. 200.00 |
| 2 సం॥ల చందా | రూ. 375.00 |
| అర్ధ దశాబ్ది చందా (5 సం॥లు) | రూ. 850.00 |




# ఉపాధ్యాయుల పని సర్దుబాటు

ఇటీవల రాష్ట్రంలో జరిగిన పని సర్దుబాటు ఉపాధ్యాయులలో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. పాఠశాల ప్రారంభమైన తొలినాళ్లలోనే మెగా డిఎస్సి పేరుతో 16342 పోస్టులు నింపబోతున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాని, హఠాత్తుగా డిసెంబర్ నెలలో ప్రకటిస్తామంటూ వాయిదా వేసింది. దీనివల్ల వచ్చే విద్యా సంవత్సరం వరకు ఉన్న ఉపాధ్యాయులతోనే పాఠశాలలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు జిఓ 117 రద్దు చేస్తామని చెబుతూనే అదే జిఓ ప్రకారం విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పని సర్దుబాటు ప్రక్రియకు పాఠశాల విద్యాశాఖ తెరలేపింది.

జిఓ 117 ప్రకారం కాకుండా 53 జిఓ ప్రకారం పనిసర్దుబాటు చేయాలని, ఉపాధ్యాయుల సీనియార్టీని పరిగణనలోకి తీసుకోవాలని సంఘాలు కోరినా విద్యాశాఖ అధికారులు మొండిగా సర్దుబాటు ప్రక్రియ ప్రారంభించడంతో ఫ్యాప్టోలోని ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి కౌన్సిలింగ్ ప్రక్రియను బహిష్కరిస్తున్నట్లు ప్రెస్‌మీట్ నిర్వహించి ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది.

విద్యాశాఖ కమీషనర్ ఆగస్టు 14వ తేదిన గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించారు. చర్చలలో యుటియఫ్ ప్రతిపాదించిన అంశాలతో బాటు ఇతర సంఘాలు అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుని రివైజ్డ్ ఉత్తర్వుల డ్రాఫ్ట్ ఇవ్వడం జరిగింది. దానిపై సంఘాల నుండి అభిప్రాయాలు తీసుకుని తుది ఉత్తర్వులు ఇచ్చారు.

అయితే ఆచరణలో ఇచ్చిన ఉత్తర్వులకు భిన్నంగా సర్దుబాటు ప్రక్రియ ప్రారంభమైంది. ముందు ఇచ్చిన సీనియార్టీ లిస్టులను నిబంధనల ప్రకారం సరిచేయకుండానే జిల్లా విద్యాశాఖ అధికారులు కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించారు. విద్యాశాఖ ఇచ్చిన సవరణ ఉత్తర్వుల ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహించాలని స్థానిక యూనిట్లు కోరినా సీనియార్టీ లిస్టు సవరించే అవకాశం తమ వద్ద లేదని, విద్యాశాఖ డైరక్టర్ కార్యాలయంలో మార్పించుకోవాలంటూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇచ్చారు. మరోవైపు విద్యాశాఖ ఐటి సెల్ కూడా ఈ గందరగోళానికి కారణమైంది. క్రింద నుంచి వచ్చినటువంటి సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసింది. మరోవైపు డిఇఓలు, ఆర్‌జెడిలు ఒత్తిడి తేవడంతో ఎంఇఓలు బలవంతంగా కౌన్సిలింగ్ ప్రక్రియ చేపట్టారు.

ఏ మేనేజ్‌మెంట్‌లో ఉన్న ఉపాధ్యాయులను ఆ మేనేజ్‌మెంట్‌లో సర్దుబాటు చేసిన తర్వాతనే ఇతర మేనేజ్‌మెంట్లను అనుమతించాలని ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నా మున్సిపల్ పాఠశాలల్లో ఇతర మేనేజ్ మెంట్లకు సంబంధించిన ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు పూనుకున్నారు. ఎక్కడైతే నిబంధనలకు విరుద్ధంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారో అటువంటి చోట ఎదుర్కోవాలని, మున్సిపల్ పాఠశాలల్లో మున్సిపల్ టీచర్లను పూర్తిగా సర్దుబాటుచేసి అప్పటికి ఖాళీ వుంటే మాత్రమే ఇతర మేనేజ్‌మెంట్లను అనుమతించాలని, అలాగే మున్సిపల్ టీచర్లను అకారణంగా ఇతర మేనేజ్‌మెంట్ల పాఠశాలల్లో సర్దుబాటు చేయకుండా చూడాలని, అవసరమైతే సర్దుబాటు ప్రక్రియను బహిష్కరించాలని స్థానిక నాయకత్వానికి తెలియజేయడం జరిగింది. ఎక్కడైతే స్థానిక నాయకత్వం నిలబడిందో అక్కడ పారదర్శకంగా నిబంధనల ప్రకారం పని సర్దుబాటు జరిగింది. అయినప్పటికీ సర్దుబాటు ప్రక్రియలో అనేక సమస్యలు ముందుకు వచ్చాయి.

జరిగిన సర్దుబాటు ప్రక్రియ అవసరమైన ఖాళీలను నింపడం పద్ధతిలో కాకుండా ఒక రేషనలైజేషన్ ప్రక్రియ మాదిరిగా జరిగింది. ప్రాథమిక పాఠశాలలకు ఏ మాత్రం విలువ ఇవ్వకుండా ఉన్నత పాఠశాలలు, యుపి పాఠశాలల్లో సెకండరీగ్రేడ్ టీచర్లను సర్దుబాటు చేసారు. చాలా చోట్ల ఉపాధ్యాయులను భయపెట్టి బలవంతంగా సర్దుబాటు చేసారు. ఆన్‌లైన్ పేరుతో రాష్ట్ర ఐటి సెల్ కేంద్రంగా ఈ మొత్తం తతంగం నడిచింది.

ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లను నియమించడానికి బదులు యుపి పాఠశాలల్లో నింపబడానికి అధికారులు ప్రయత్నించారు. గత బదిలీలలో విద్యార్థుల సంఖ్య 98లోపు ఉన్నదనే నెపంతో అక్కడ పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లను బలవంతంగా బదిలీచేసి వారి స్థానంలో సెకండరీ గ్రేడ్ టీచర్లను నియమించారు. కాగా, ఇప్పుడు ఆ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 98 దాటిందనే పేరుతో ఆ సెకండరీ గ్రేడ్ టీచర్ల స్థానంలో స్కూల్ అసిస్టెంట్లను నియమించడానికి పూనుకున్నారు. విద్యాశాఖ ఈ వింత చర్య వల్ల ఆ పాఠశాలల్లో ఆరుగురు స్కూల్ అసిస్టెంట్లు, 4-6 ఎస్‌జిటిలు మొత్తం 10మందిపైగా టీచర్లు పనిచేసే పరిస్థితి ఏర్పడింది. మొత్తంగా సుమారు 6200 మంది ఉపాధ్యాయులు పని సర్దుబాటులో కదలాల్సి వచ్చింది. ఇప్పటికీ ఇంకా 150 పైగా వాస్తవ గ్రీవెన్స్ పరిష్కారం కాలేదు.

చాలా సులభంగా జరగాల్సిన పని సర్దుబాటు ప్రక్రియను విద్యాశాఖ జటిలం చేసింది. పిల్లలు ఎక్కువ ఉన్నచోట నుండి ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి, పిల్లలు తక్కువ ఉన్న చోట ఉపాధ్యాయులను కదపలేదు. ప్లస్ టూ పాఠశాలలకు అవసరమైన ఉపాధ్యాయులను ఇంతవరకు సర్దుబాటు చేయలేదు. విద్యార్థుల సంఖ్య పెరిగిన చోట కూడా ఇంతవరకు ఉపాధ్యాయులను నియమించలేదు. గత ప్రభుత్వం జీవో 117 ద్వారా ప్రాథమిక పాఠశాల వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తే, ప్రస్తుత ప్రభుత్వం పని సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలలను, ఎస్‌జిటిలను ఇబ్బందులకు గురిచేసింది. చాలామంది ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు పోవాల్సివచ్చింది.

మొత్తం మీద ప్రభుత్వ చర్యలు పాఠశాల విద్యారంగాన్ని నాశనం చేసేందుకు అన్నట్లుగా ఉన్నాయి. ఈ పనిసర్దుబాటు ప్రక్రియను రద్దు చేసి సరైన విధానంలో సర్దుబాటు చేయాలని యుటియఫ్ డిమాండ్ చేస్తున్నది.

5 OCTOBER 2024 **World Teachers' Day**

# ఉపాధ్యాయ గొంతులకు విలువనిద్దాం

Valuing teacher voices :
Towards a new social Contract
for education



2024 అక్టోబర్ 5 న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం. ఈ ఏడాది ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం "ఉపాధ్యాయుల గొంతుకలకు విలువ ఇవ్వడం – విద్య కోసం కొత్త సామాజిక ఒప్పందం" అనే అంశంతో నిర్వహిస్తారు. ఈ అంశం ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించి విద్యా విధానాల రూపకల్పనతో చేయడంతోబాటు ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి వాటిని కీలకంగా పరిగణించడం అవసరాన్ని సూచిస్తుంది.



ఎస్.కుమార్ రాజా
ప్రధాన సంపాదకులు
ఐక్యఉపాధ్యాయ

### ఉపాధ్యాయుల ప్రాధాన్యత – కొత్త సామాజిక ఒప్పందం

ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థల మూలస్తంభాలు. వారు నిత్యం విద్యార్థుల సన్నిధిలో ఉండి పాఠాలు నేర్పేవారు. యునెస్కో లెక్కల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా సుమారు 85 మిలియన్ ఉపాధ్యాయులు ఉన్నారు, కానీ 2030 నాటికి ప్రాథమిక, మాధ్యమిక విద్యను సాధించడానికి ఇంకా 69 మిలియన్ ఉపాధ్యాయులు అవసరమవు తారు. ఈ గణాంకాలు ఉపాధ్యాయులకు తగిన వేతనం, శిక్షణా అవకాశా లు, మరియు సమర్థవంతమైన వనరులు అవసరమని స్పష్టం చేస్తున్నాయి.

కొత్త సామాజిక ఒప్పందం అనేది ఉపాధ్యాయులు, ప్రభుత్వం, మరియు సమాజం మధ్య ఉండే సంబంధాన్ని పునరుద్ధరించడానికి పిలుపునిస్తోంది. ఉపాధ్యాయులను కేవలం ఉద్యోగులుగా కాకుండా, విద్యా విధానాలను తీర్చిదిద్దే కీలక భాగస్వాములుగా పరిగణించాలి.

### ఉపాధ్యాయుల కొరత – భౌతిక వాస్తవం

ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయుల కొరత సమస్య ఒక పెద్ద సవాలు. ఆఫ్రికా ప్రాంతంలో 17 మిలియన్ ఉపాధ్యాయులు కొరతగా ఉన్నారు. అలాగే దక్షిణ ఆసియాలో ఇంకా 15 మిలియన్ ఉపాధ్యాయులు అవసరమవుతారు. మన దేశంలో కూడా ఈ కొరత పెద్ద మొత్తంలోనే ఉన్నట్లు గణాంకాలు తెలియ చేస్తున్నాయి. ఈ కారణంగా చాలా చోట్ల, ఒక్కో ఉపాధ్యాయుడు 60 మంది విద్యార్థుల వరకు బోధించాల్సి వస్తుంది. ఈ పరిస్థితి విద్యా నాణ్యతను ప్రభావితం చేస్తుంది.

### తగిన వేతనం లేకపోవడం

ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో ఉపాధ్యాయులు తగినంత వేతనం పొందడం లేదు. OECD 2023 నివేదిక ప్రకారం, అనేక ఉన్నత ఆదాయ దేశాల్లో ఉపాధ్యాయుల వేతనం ఇతర వృత్తుల వారితో పోలిస్తే కేవలం 75-80% మాత్రమే ఉంటున్నది. తక్కువ ఆదాయ దేశాల్లో పరిస్థితి మరింత కష్టతరం. ఉదాహరణకు, ఉగాండా మరియు బంగ్లాదేశ్ వంటి దేశాల్లో ఉపాధ్యాయుల వేతనం జీవనోపాధికి కూడా సరిపోదు. భారత దేశంలోను కొన్ని రాష్ట్రాల్లో ఉపాధ్యాయుల జీతభత్యాలు ముఖ్యంగా ప్రైవేట్ రంగంలో సగటు వేతనాల కంటే తక్కువగా ఉన్నాయి. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, ఉపాధ్యాయుల సేవలను గుర్తించి వారికి తగిన వేతనం అందించడం అత్యవసరం.

### శిక్షణ మరియు అభివృద్ధి అవకాశాలు

ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను మెరుగుపరచు కోవడానికి మరియు సమకాలీన మార్పులను అర్థం చేసుకోవడానికి శిక్షణ అవసరం. ప్రపంచవ్యాప్తంగా కేవలం 58% ఉపాధ్యాయులు మాత్రమే తగిన శిక్షణా అవకాశాలు పొందుతున్నారు. తక్కువ ఆదాయ దేశాల్లో ఈ సంఖ్య 30% కన్నా తక్కువగా ఉంది. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉపాధ్యాయుల అభిప్రాయాలను శిక్షణా కార్యక్రమాల్లో చేర్చడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చు.

ప్రపంచవ్యాప్తంగా ఉపాధ్యాయులలో 67% మంది మహిళలు ఉన్నారు, కానీ విద్యా రంగంలో నాయకత్వ స్థానాలలో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. మధ్యప్రాచ్య మరియు ఉత్తర ఆఫ్రికా ప్రాంతాల్లో, పాఠశాల హెడ్మాష్టర్లలో కేవలం 20% మాత్రమే మహిళలు ఉన్నారు. పరిస్థితులు ఇందుకు భిన్నంగా లేవు. మన దేశంలో లింగ సమానత్వం కోసం, మహిళా ఉపాధ్యాయులకు నాయకత్వ అవకాశాలను పెంచడం అవసరం.

### సమాన విద్యలో ఉపాధ్యాయుల పాత్ర

ప్రపంచ వ్యాప్తంగా 258 మిలియన్ పిల్లలు ఇంకా పాఠశాలలకు దూరంగానే వున్నారు. వారిలో చాలా మంది గ్రామీణ ప్రాంతాల్లో లేదా పేద కుటుంబాల నుండే ఉన్నారని యునెస్కో నివేదిక

**(తరువాయి 16వ పేజీ)**



# హాలో ఏమంటారు...?



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

రోజులు మారుతున్నాయి.. కాలంతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలు కంటికి కనబడుతూ, కంటికి కనబడకుండా కూడా మారుతూనే ఉన్నాయి. కొన్ని మార్పులు అనుకూలంగా ఉన్నట్లు అనిపిస్తాయి. కొన్ని వ్యతిరేకంగా ఉన్నా, ఏదొకటి చేయగలిగినా చూస్తూ ఉంటున్నాం. నాడు సైకిల్ అవసరం నేడు విమానం అవసరం. నాడు మజ్జిగ బువ్వ దొరికితే చాలు అనుకునేవారు. నేడు రంగు బువ్వలో తెలియని మసాలా వాసన కావాలంటున్నారు. నాడు మంచినీరు దొరకడం గగనమైన కాలం. నేడు కూల్ డ్రింక్ స్వైర విహారం చేస్తున్నాయి. అవసరం అంటే ఏమిటి? **రోజువారి నిత్యజీవితంలో బ్రతకటానికి కావలసిన అవసరం స్థానంలో లగ్జరీని కూడా అవసరంగా మార్చేసుకున్నాము.** ఆకాంక్షలు, కోరికలు మారాయా, కాదు, మనిషిని ఆకాంక్షల చుట్టూ బొంగరంలా తిప్పే మార్కెట్ వచ్చేసింది. **మార్కెట్ కబుర్లు తప్ప, మానవత్వపు పరిమళాలకు గుబాళింపులు లేవు.** ప్రజలకు అనుగుణంగా కాదు మార్కెట్ మాయాజాలానికి అనుగుణంగా సమాజం మారిపోతుంది. ఆయిల్ పుల్లింగ్, పచ్చి కూరగాయలతో ఆరోగ్యం, కొబ్బరి నూనెతో వందేళ్ళ బ్రతకడం, మాంసం, గుడ్లు తింటే ఆరోగ్యం పదిలం, ఉదయం, రాత్రి మాత్రమే భోజనం మధ్యలో పళ్ళ రసం. ఇలాంటి చిట్కాలన్ని కాలగర్భంలో కలిసిపోయాయి. ఇప్పుడు శ్వాస మీద ధ్యాస ముందుకు వచ్చింది. ఇది ఎక్కువ కాలం నిలబడదు. శ్రమ చేయడం తగ్గితే, శ్రమకు విలువ గుర్తింపు లేకపోతే ఒక్కొక్క చిట్కా సైంటిఫిక్ ముసుగు తగిలించుకుని ముందుకు వస్తాయి. ఏమంటారు?

– ఒక మనిషి సాధారణమైన జీవనం కొనసాగించాలి అంటే పట్టణ ప్రాంతాల్లో 2500 క్యాలరీలు, గ్రామాలలో 2700 క్యాలరీల శక్తి కలిగిన ఆహారం తీసుకోవాలి. ఒక కుటుంబం అంటే భార్య, భర్త, ఇద్దరు పిల్లలు మొత్తం మూడు యూనిట్లకు కలిపి నెలకు అయ్యే ఖర్చు 26 వేలుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అమౌంట్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్.... పేరు ఏదైనా ఖచ్చితంగా పే చేయాలని ప్రభుత్వ నిబంధన. విచిత్రం ఏమంటే దీనిని ప్రభుత్వమే ఉల్లంఘిస్తుంది. ఏమంటారు?

– పర్మనెంట్ ఉద్యోగులకు ప్రతి 5 సం॥లకు ఒకసారి పెరుగుతున్న ధరల సూచికకు అనుగుణంగా వేతనాలు పెంచాలని రాజ్యాంగం ఇచ్చిన హక్కు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి ప్రజల సంక్షేమాన్ని తన జీవితకాలం చూసినందుకు ఉద్యోగికి ఇవ్వాల్సిన హక్కు. ప్రభుత్వ పెన్షన్ తీసుకోవడం ఉద్యోగికి రాజ్యాంగం కల్పించిన హక్కు. దీనిని సైతం పాలకులు అమలు చేయడం లేదు. ఏమంటారు?

– కరోనాలో ప్రజలందరి యొక్క జీవన ప్రమాణాలు, ఆదాయాలు తగ్గితే కార్పొరేట్ల ఆదాయాలు పెరిగాయి. ప్రతి సంవత్సరం లక్షల కోట్లు రాయితీలు కార్పొరేట్లకు ఇవ్వడం కంటే. ప్రజలకిచ్చే సబ్సీడీల వల్లనే ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమవుతుందని ప్రచారం చేస్తున్నారు. ఇది నిజమా! ఏమంటారు?

– ప్రతి శ్వాస 500ml గాలిని పీల్చుకుంటుంది. నిమిషానికి 18 శ్వాసలు పీల్చుకుంటే 9 లీటర్ల గాలిని ఊపిరితిత్తులు పీల్చుకుంటాయి. వాతావరణంలో 21% ఆక్సిజన్ ఉంటుంది. అంటే నిమిషానికి 18.9మి.లీ.ఆక్సిజన్ శరీరం లోపలికి వెళ్తుంది. 21%లో 13.7% బయటికి వదిలేస్తాం. 7.3% మాత్రమే శరీరం ఉపయోగించుకుంటుంది. ఇలా రోజులో 0.54 కిలోల ఆక్సిజన్ని శరీరానికి అవసరం. ఊపిరితిత్తులు ఆక్సిజన్ని 5, 6 మిల్లీలీటర్లు నిమిషానికి ఉపయోగించుకుంటాయి. కనుక ఒక మనిషి బ్రతకటానికి రోజులో ఎంత ఆక్సిజన్ అవసరం అంటే 0.54 కిలోలు. నాసా వారి లెక్కల ప్రకారం 0.84 కిలోలు. బాగా శ్వాస పీల్చుకో, ఎక్కువ గాలిని లోపలికి తీసుకో, ఉపయోగం అని కొద్దిమంది చెబుతున్నారు. **శ్వాస మీద ధ్యాస ఉంచకుండానే సహజంగా జరిగేటువంటి ప్రక్రియ ద్వారా శరీరంలోకి వచ్చే ఆక్సిజన్ సరిపోతుంది** కదా... ఎందుకు శ్వాస కోసం రకరకాల ప్రయోగాలు, వ్యాపారాలు. మనం బ్రతకడానికి ఆహారం, బట్టలు, నిత్యవసరాలను, సకలం ఇస్తున్న **శ్రమ మీద ధ్యాస ఉంచడం అవసరమనిపిస్తుంది. ఏమంటారు?**

– ఉద్యోగంలో చేరేటప్పుడు ఎక్కడికైనా వెళ్తాము అన్న మాట మరిచి, కొంతకాలం గడిచాక కొండ దిగునే పనిచేస్తా, కొండ మీదకి వెళ్ళేది లేదు, వార్డు కూడా మారను అంటున్నారు. మన హక్కులు కాపాడుకోవడం కోసం పోరాటం చేయడం అవసరం. ఈ స్పృహ, చైతన్యం ఉండాలి. అయితే **స్వేచ్ఛగా విహరించడం, చదువుకోవటం, ఇష్టమైన వృత్తి చేపట్టడం. పిల్లలకు ఉండే హక్కులని,** మన హక్కులు అడగడానికి ముందు పిల్లల హక్కుల్ని గుర్తించడం, పిల్లల కోసమే ఉపాధ్యాయులు, అధికారులని పిల్లల కేంద్రంగా బడి నడవాలని కోరుకునే వారి సంఖ్య పెరిగితే పని సర్దుబాటు, రేషనలైజేషన్ స్థానంలో ఉపాధ్యాయుల కొరత ఏర్పడవచ్చు. పిల్లల కేంద్రంగా, **పిల్లల కోసం తపించే ఉపాధ్యాయ హృదయాలు కావాలి! ఏమంటారు?**

– మన సంఘం కాదు అయినా ఎప్పుడూ వైరమే. తాము పనిచేసి వారి సంఘాన్ని అభివృద్ధి చేసుకునే బదులు మన సంఘాన్ని విమర్శిస్తే అభివృద్ధి అవుతామనే సంఘ నాయకులు తయారయ్యారు. మన సంఘం వల్లె ప్రమోషన్లు, బదిలీలు, ఇతరాలు ఆగిపోయాయని, పనిలో ఉండని, కనీస పోరాటం చేయని వారు విమర్శ చేస్తూంటారు. మనం **గత 5 సం॥లలో ఎన్ని పోరాటాలు చేసాము, ఎంతమంది మీద కేసులు బనాయించారో... కలుగులో దాకున్నవారికి ఎలా తెలుస్తాయి? ఏమంటారు?**




# జాతీయ విద్యా విధానంతో విద్య కూడా విలాసమే!



కె.విజయగౌరి
రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో అంతర్జాతీయ ఆర్థికాభివృద్ధి సర్వే వెలువరించిన అంశాలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో విద్యారంగ సంక్షోభాలు విద్యార్థులకు, అధ్యాపకులకు, సమాజానికి సవాళ్లుగా మారాయి.

కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందే జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) అమలు ప్రారంభించి దిగ్విజయంగా మూడవ సం॥లోనికి అడుగు పెట్టామని ప్రకటించింది. దిగ్విజయం అంటే పాలకుల దృష్టిలో క్లస్టరైజేషన్ మరియు నిధులు తగ్గింపు, సామాజిక బాధ్యత నుండి ప్రభుత్వం వైదొలగడం, ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో వేళ్ళూనుకుని ఉన్న కార్పొరేటైజేషన్, కమర్షియలైజేషన్, కమ్యూనలైజేషన్ (ట్రిబుల్-సి) మరింత వేగవంతం కానుంది.

ఏకీకృత విద్యా మార్కెట్ (కార్పొరేటీకరణ) లక్ష్యంగా మన దేశంలో దాదాపు రెండు దశాబ్దాల క్రితమే విద్యా రంగంలో సంస్కరణలు ప్రపంచబ్యాంక్ షరతులతో ప్రారంభం అయ్యాయి. డిపిఇపి పథకం నుండి నేటి సాల్ట్ ఒప్పందాల వరకు పరిశీలించినట్లయితే కార్పొరేటీకరణ పూర్తి స్వభావం మరింత విస్తరించిందని తెలుస్తుంది. ఎన్ఇపి అమలు లోనికి వచ్చిన తరువాత విద్యారంగం ఈ దిశగా అభివృద్ధి చెందుతోందని కేంద్ర ప్రభుత్వ విధానాలు తెలియజేస్తున్నాయి.

ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యా రంగాన్ని రాష్ట్రాలతో కనీస సంప్రదింపులు కూడా లేకుండా ఏకీకృత విద్యా విధానాన్ని రూపొందించడం వెనుక కార్పొరేట్ ప్రయోజనాలే ప్రధానంగా దాగి ఉన్నాయి. విద్యను ఏకీకృతంగా మార్చడమంటే మన దేశ పాఠశాల, ప్రాథమిక, ఉన్నత విద్యా రంగాలలో పాలనా పరమైన సంస్కరణలను వేగవంతం చేయడం. పాలనా పరమైన అంశాలు అంటే పాఠశాల నిర్వహణ పద్ధతిని మార్చడం, దేశీయంగా సమాచార అంచనా వ్యవస్థలను ఏర్పాటు చేయడం, అభ్యాసన ఫలితాలను మదించడం. పూర్వ శిశు, వృత్తి విద్యలలో, ఉపాధ్యాయ శిక్షణతో కొన్ని ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం లక్ష్యాలుగా పెట్టుకుని, ఉపాధ్యాయులకు ఇప్పటికే సాల్ట్, దీక్ష, ఆన్‌లైన్ ట్రైనింగు వంటివి కేంద్ర ప్రభుత్వం అమలు చేసింది. అందుకే వారం రోజుల పాటు కేంద్ర ఆదేశాల ప్రకారం ఉత్సవాలను జరపాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజక్టును స్ట్రాండెనింగ్ టీచింగ్ లెర్నింగ్ అండ్ రిజల్ట్స్ ఫర్ స్టేట్స్ (స్టార్స్) అని పిలుస్తారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అజమాయిషిలో స్వయంప్రతిపత్తి గల సంస్థగా ఇది ఉంటుంది. ఈ ప్రాజెక్టు ద్వారానే ప్రపంచ బ్యాంకు భారతదేశంలో మన పాఠశాల విద్యలో పాలనాపరమైన సంస్కరణలను అన్ని రాష్ట్రాలలో ఏకీకృతంగా అమలు చేయడానికి పూను కుంది. ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ఇపి అమలుతో జరుగుతున్న పరిణామాలు భయంకరంగా ఉన్నాయనేది విదితమే. దాదాపు రూ.5,800 కోట్ల రుణంతో జార్ఖండ్, ఉత్తరాఖండ్, తమిళనాడు, గుజరాత్, అసోంలలో ఈ ప్రాజెక్టు అమలు జరుగుతున్నది. ఈ మార్పులు అన్నీ ప్రైవేటురంగం జోక్యం కోసమే. నేషనల్ కరిక్యులం ఫ్రేంవర్క్‌లో కేంద్రం ఏక పక్ష నిర్ణయాలు చేసింది. రాష్ట్రాల సామాజిక, ఆర్థిక, భౌగోళిక పరిస్థితులు అన్ని రాష్ట్రాలలో ఒకే విధంగా ఉండవు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో రకమైన పరిస్థితులు ఉంటాయి. సాంకేతిక పరిజ్ఞానం అందుకోలేని పరిస్థితులూ ఉంటాయి. ఆర్థిక అసమానతలు ఉంటాయి. ఆ ప్రాంత ప్రత్యేకతలను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తేనే చదువులో వెనుకబాటు తనం, సాధికారత సాంధించ గలరు తప్ప, ఏకీకృత విద్యావిధానం పరిష్కార మార్గం చూపించ లేదు. దీనికి ఉదాహరణ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ఇపి అమలు తరువాత విద్యారంగం సంక్షోభంలోనికి నెట్టబడింది.

కమర్షియలైజేషన్ (వ్యాపారీకరణ) సాధనకై విద్యా మార్కెట్‌ను విస్తరించడం కేంద్రీకరణ ద్వారానే సాధ్యపడుతుంది. ప్రధానంగా దీని లక్ష్యం కారు చౌకగా శ్రామికులను లేబర్ మార్కెట్ కు సరఫరా చేయడం. ఈ విధానంలో ఒక స్ట్రక్చరల్ పరిణామం ఏమంటే-తరగతి గది, విద్యార్థి, ఉపాధ్యాయుడు, ముఖాముఖి బోధనాభ్యాసన ప్రక్రియ స్థానంలో ఆన్లైన్ బోధనను తీసుకురావడం. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్యవరకు ఆన్లైన్ బోధన అత్యంత జయప్రదం అయిందని కరోనా తరువాత కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 2019 లోనే బడ్జెట్ లో రైజ్ అనే పథకం ప్రకటించి, డిజిటల్ సౌకర్యాలు కల్పించడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే భారత దేశంలో విద్య వ్యాపారం తీవ్ర స్థాయిని దాటింది.

ఎన్.ఇ.పి.అమలు తరువాత గణాంకాలను పరిశీలిస్తే, అంతర్జాతీయంగా ఒక అంచనా ప్రకారం దేశంలో 13 ట్రిలియన్ డాలర్ల విద్యా వ్యాపారం జరిగే అవకాశం ఉంది. దీనికి తగ్గట్లుగానే ప్రభుత్వం తన వ్యయం తగ్గించుకుంటూ వస్తోంది. 2019-20 సంవత్సరం బడ్జెట్ లో రూ.604 కోట్లు కేటాయించగా, తరువాతి సంవత్సరం రూ.469 కోట్లు మాత్రమే కేటాయించింది. ఈ క్రమంలో ఆలివ్ బోర్డు అనే సంస్థ ఆన్లైన్ టెస్ట్ ప్రిపరేషన్ ప్లాట్‌ఫారం అందిస్తున్నది. ఇది మాక్ టెస్ట్ లు, ఆన్లైన్ కోర్సులు, విశ్లేషణలు

వంటి ఫీచర్లను అందిస్తూ గత సంవత్సరం 20.20 కోట్ల రూపాయలు వార్షిక ఆదాయం సాధించింది. కోర్సెరా అనే ప్రైవేటు సంస్థ 2022 తో పోలిస్తే 2023 కు సంవత్సర ఆదాయం 21% పెరిగి 636 మిలియన్ రూపాయలకు చేరుకుంది. అన్ అకాడమీ అనే మరో సంస్థ ఆన్లైన్ ఎడ్యుకేషన్ మార్కెట్లో 2024 నాటికి 35.36 మిలియన్ల వినియోగదారులు ఉంటే 2029 నాటికి 309.1 మిలియన్లకు పెరుగుతారని అంచనా. 2024 లో దీని ఆదాయం 6.71 బిలియన్ రూపాయలకు చేరుకుంటాయని అంచనా. ఎడెక్స్ సంస్థ సర్టిఫికేట్ ఆదాయాలు 30% పెరిగాయి. అవి 67.8 మిలియన్ల నుండి 86.7 మిలియన్లకు చేరుకుంది. ట్యూషన్ ఆదాయం రెట్టింపు కంటే ఎక్కువ పెరిగి 7.7 మిలియన్లకు చేరుకుంది. ఈ విధంగానే బైజూస్, ఉడెమీ వంటి విదేశీ సంస్థలు పెద్ద ఎత్తున ఆన్లైన్ విద్యావ్యాపారం చేస్తున్నాయి. కార్పొరేట్ సంస్థలు ఆన్లైన్ విద్యను ఒక పెద్ద మార్కెట్‌గా మలిచాయి. ఈ మార్కెట్ భారత దేశంలో గల అతి పెద్ద విద్యా వ్యవస్థకు అనుకూలంగా మలచాలంటే ఎన్ఇపి వారికి దోహద పడుతుంది.

కేంద్ర ప్రభుత్వ సిద్ధాంతానికనుగుణంగా కమ్యూనలైజేషన్ (మతతత్వం) విద్యార్థి దశనుండే పెంచడం. ప్రజలలో ఏ భావాలను చొప్పించాలన్నా అది విద్య ద్వారా సులువుగా సాధ్య పడుతుంది. దేశంలో 2014 నుండి జరుగుతున్న మతోన్మాద ఘటనలు పరిశీలిస్తే మన లౌకిక వారసత్వం ఏమైంది అన్న ప్రశ్న ఉత్పన్నమౌతుంది. జాతీయ సమైక్యతా భావాలు విద్యార్థి దశ నుండి కలిగిస్తే సమతా వాదం, లౌకిక వాదం బలపడతాయి. అటువంటి భావాలను బలపరిచే పాఠ్యాంశాలను సిలబస్ నుండి తొలగించడం, ఒకటవ తరగతి నుండే సిబిఎస్ఇ సిలబస్‌ను ప్రవేశపెట్టడం, భిన్నత్వంలో ఏకత్వం స్ఫూర్తికి విఘాతం కలిగేలా కేంద్ర ప్రభుత్వ చర్యలున్నాయి. వ్యాపార విద్యలో మార్కెట్, వాణిజ్య అంశాలే ఆ చదువులో ఉంటాయి తప్ప నాదేశం, నా ప్రజలు, నా రాజ్యాంగం, నా ప్రజా స్వామ్యం అనే భావన కలుగ నీయకుండా కార్పొరేట్ ఆన్‌లైన్ విద్య ఉంటుంది. ఆన్‌లైన్ విద్యా విధానం రాజ్యాంగ మూలాల లోపలికి చొర బడుతుంది.

ఈ క్రమంలో సిబిఎస్ఇ ప్రశ్నాపత్రాలలో అశాస్త్రీయమైన ప్రశ్నలు మతతత్వాన్ని, అనైక్యతను పెంచి పోషించేవిగా ఉన్నాయి. అంతేకాక సిలబస్‌ల నుండి గాంధీ, భగత్ సింగ్ పాఠ్యాంశాలు తొలగించారు. సమాఖ్యవాదం, ప్రజాస్వామ్యం, హక్కులు,పౌరసత్వం, ఆహార భద్రత, పర్యావరణం, సహజ వనరులు, పంచవర్ష ప్రణాళికలు, భారత విదేశాంగ విధానం, భిన్నత్వంలో ఏకత్వం వంటి అంశాలను తొలగించారు. అంటే రాజ్యాంగ లక్ష్యాలను తొలగించినట్టే. మొత్తంగా జాతీయ విద్యా విధానం సారాంశం దేశీయ ప్రయోజనాలను, యువత భవిష్యత్తును ఫణంగా పెట్టడమే.

2030 నాటికి 50 శాతం విద్యాసంస్థలలో పెద్ద ఎత్తున కార్పొరేట్ సంస్థల చొరబాటు పెరుగుతుందని ఒక అంచనా. ఇదే జరిగితే భారతదేశం లౌకిక రాజ్యంగా మనగలుగుతుందా అనే ఆందోళన కలగకమానదు. ఇటు వంటి ప్రమాదకరమైన అంశాలు గల ఎన్ఇపిని ప్రజాతంత్ర ఉద్యమాల ద్వారా నిలవరించాలి.

(13వ పేజీ తరువాయి)

## ఉపాధ్యాయ గొంతుకలకు విలువనిద్దాం

తెలియజేస్తుంది. ఉపాధ్యాయులు, విద్యావ్యవస్థలు సమానత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అందుకు తగిన మద్దతు అందించడం ద్వారా విద్యార్థులకు అవకాశాలు పెరుగుతాయి.

ఉపాధ్యాయులు బాలికల విద్యలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా 87% యువ మహిళలు చదువుకో గలిగే సామర్థ్యం కలిగి ఉన్నప్పటికీ, వారికి అందుబాటులో అవకాశాలు లేవు. ఉపాధ్యాయులు బాలికలను పాఠశాలల్లో కొనసాగించడంలో మరియు ఉన్నత విద్యను కొనసాగించడంలో ప్రేరేపించగలగాలి.

### ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యం

విద్యాబోధన పని కష్టమైనది, మరియు ఉపాధ్యాయుల మానసిక ఆరోగ్యం అనేక సందర్భాల్లో నిర్లక్ష్యం చేయబడుతుంది. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ILO) 2022లో నిర్వహించిన సర్వే ప్రకారం, 30% పైగా ఉపాధ్యాయులు పని ఒత్తిడితో బాధపడుతున్నారని తెలిపారు. కోవిడ్-19 మహమ్మారి ఉపాధ్యాయుల మానసిక ఒత్తిడిని మరింత పెంచింది. ఉపాధ్యాయులను గౌరవించే విధానం వారికి మానసికంగా మద్దతు ఇవ్వడం, సురక్షిత పని వాతావరణం కల్పించడం, మరియు సరైన వనరులను అందించడంలో ఉంటుంది.

### విధాన రూపకల్పనలో ఉపాధ్యాయులు ఉండాలి

అనేక దేశాలలో, విద్యా విధానాలు ఎక్కువగా ప్రభుత్వ అధికారులు మరియు అకడమిక్ విద్యావేత్తలే నిర్ణయిస్తారు, కానీ ఉపాధ్యాయుల అభిప్రాయాలు తీసుకోబడడం చాలా తక్కువ. Education International నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా కేవలం 36% ఉపాధ్యాయులు మాత్రమే విద్యా విధానాల రూపకల్పనలో తగిన ప్రాతినిధ్యం కలిగి ఉన్నారని తేలింది.

సింగపూర్ వంటి దేశాలు ఉపాధ్యాయుల అభిప్రాయాలను తమ విద్యా సంస్కరణలలో చేర్చడం ద్వారా మంచి ఫలితాలను సాధించాయి. ఈ విధానం ద్వారా విద్యార్థుల ప్రగతి, ఉపాధ్యాయుల సంతృప్తి మెరుగుపడింది. మన దేశంలోనూ ఉపాధ్యాయుల అభిప్రాయాలను విద్యా సంస్కరణల్లో స్వీకరించాలి.

2024 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ఉపాధ్యాయుల గొంతుకలను వినడానికి, వారికి ప్రాధాన్యత ఇవ్వడానికి, మరియు విద్యా సంస్కరణల్లో వారిని భాగస్వాములుగా పరిగణించడానికి పిలుపునిస్తున్నది. గణాంకాలు ఉపాధ్యాయుల అవసరాలను స్పష్టం చేస్తున్నాయి, మరియు ఈ అవసరాలు తీర్చడానికి ప్రపంచ వ్యాప్తంగా చర్యలు తీసుకోవాలి.



# బడుల్లో.... అలనాటి దసరా సంబరాలు!



సిహెచ్.శ్రీనివాసరావు
తూర్పుగోదావరి

మన పండుగల్లో పరమార్థం మాటెలావున్నా?! వాటి సందర్భంగా నిర్వహించే కొన్ని సంప్రదాయాలు మాత్రం మనోవికాసానికి, సామరస్య వాతావరణానికి, సమాజ ఔన్నత్యానికి ఆదర్శంగా నిలుస్తాయి. నవతరం మోజులో పాశ్చాత్య సంస్కృతి యావలో కనుమరుగైపోతున్న వేడుకల్లో బడుల్లో జరిగే దసరా సంబరాలు ఒకటి. మూడు, నాలుగు దశాబ్దాలు వెనక్కి వెళితే....

విద్య వ్యాపారం కాక మునుపు పాఠశాలల్లో జరిగే ఆనాటి దసరా సందళ్లే వేరు. దసరా సంబరాల కోసం నెల రోజులు ముందు నుంచీ అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవారు. గురువుల సమేతంగా పాఠశాల విద్యార్థులంతా దసరా తొమ్మిది రోజులు రోజుకో వీధి చొప్పున ఊరంతా తిరిగేవారు. పిల్లలు గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, భగత్ సింగ్ వివేకానంద, ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, మదర్ తెరిసా, భరతమాత, సరస్వతి దేవి, పిట్టలదొర, పలు రకాల దేవతామూర్తులు వేషధారణతో ప్రదర్శన చేసేవారు. దసరా పాటలు పాడుతూ అందర్నీ అలరించేవారు. ప్రధాన కూడళ్ళలో... గ్రామ ప్రముఖుల ఇళ్ల వద్ద ఆగి మరి పాటలు పాడేవారు. జాతీయ జెండాలతో జై జై నినాదాలు చేస్తూ కొందరు కోరస్ ఇచ్చేవారు. బాణాకారంగా ఉండే గిలకలతో రంగులు చిమ్ముకునేవారు. అయ్యవార్ల (ఉపాధ్యాయులు) తో విద్యార్థులు వీధులు వెంబడి ప్రదర్శనగా తిరుగుతూ ఉంటే ఇండ్లలోంచి పిల్లల తల్లిదండ్రులు బయటకు వచ్చి వారికి స్వాగతం పలికేవారు.' దసరా బుల్లోళ్లు వచ్చేశార'ని ఊళ్లో ఆబాలగోపాలం మురిసిపోయేవారు.

"ఏదయా మీదయా మామీద లేదయా!
రేపురా! మాపురా! మళ్లీ రమ్మనక!
పావలా లేదనక! అప్పీయరనక!
అర్ధ రూపాయిస్తే... అంటేది లేదు!
ముప్పావలాయిస్తే... ముట్టేది లేదు!
హెచ్చురూపాయైతే పుచ్చుకుంటాము
అయ్యవారికి చాలు ఐదు వరహాలు
పైపావలా మాకు పప్పు బెల్లాలు"

అంటూ ఊళ్లో ఇంటింటికీ వెళ్లేవారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను కుశల ప్రశ్నలు వేసి ఎంతో ఆత్మీయంగా పలకరించేవారు. తమ పిల్లల చదువు తీరు గురించి అయ్యవార్లను అడిగి తెలుసుకునేవారు. నాలుగు రోడ్ల కూడళ్లలో పాఠశాల స్థితిగతుల గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి గురువులు ప్రసంగాలు చేసేవారు. గుముగూడిన జనం వాటిని శ్రద్ధగా వినేవారు. మొత్తానికి బడి పిల్లల దసరా ప్రదర్శన అంటే ఊరంతా కోలాహలమే. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మధ్య సత్సంబంధాలకు ఈ దసరా ఉత్సవాలు మంచి వేదికలయ్యేవి. పిల్లల స్థితిగతులు తెలుసుకోవడానికి, ఉపాధ్యాయులు తాము పని చేసే పాఠశాలల ఆవాస ప్రాంతాల్లోని భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడానికి దసరా సంబరాలు సదవకాశంగా నిలిచేవి. గురు సమేతంగా పిల్లలు వేడుకలతో వీధుల వెంట దసరా ర్యాలీలు చేస్తుంటే... చదువుకోని పిల్లలు ఇండ్లలోంచి గొడ్ల సావిళ్లలోంచి చూస్తూ తాము బడికి పోతామని మారాం చేసేవారు. తల్లిదండ్రులు తమ స్తోమతను బట్టి గురువులకు సొమ్ములు, దుస్తులు, కూరగాయలు, పప్పులు, బియ్యం వంటివి గురుదక్షిణగా ఇచ్చేవారు. అంతంత మాత్రమే జీతాలు ఉండే ఆ రోజుల్లో ఇవి గురువులకి ఎంతో ఆర్థిక ఊతమయ్యేవి. గురువుల జీతాలు మెరుగవ్వడంతో ఇప్పుడు వారు తిరగడం మానేసారు. కలిమి గలిగిన వారు తిరిగే పిల్లలకి పప్పు బెల్లాలు, చాక్లెట్లు, బిస్కెట్లు, అటుకులు, ఐసులు, పండ్లు వగైరా చిరుతిళ్లను పంచిపెట్టేవారు. ఊళ్లో ప్రదర్శన ముగిసిన తరువాత ప్రతిరోజు ఉపాధ్యాయులు పిల్లలందరికి బళ్ళో పప్పు బెల్లాలు పంచిపెట్టేవారు. అందుకే ఆ రోజుల్లో దసరా అంటే పిల్లల మోహాల్లో ఆనందం విల్లువిరిసేది. ఉత్సాహం ఉప్పొంగేది.

వాడుకలో కాలం గడిచే కొద్దీ ఇవే దసరా మామూళ్లగా మారాయి. గురువులు తప్ప ఇప్పుడు చాలామంది దసరా మామూలు తీసుకోవటం రివాజుగా మారింది. కార్యక్రమేపి విద్య అంగడిలో సరుకై మార్కులు, ర్యాంకులు పరుగుపందెమై పోయాక! గురువులకి సామాజిక సంబంధాలు తెగిపోయి, రిపోర్టులు, యాప్‌ల్లు, బోధనేతర పనులతో మగ్గిపోతున్నారు. టెక్ చదువులొచ్చాక బోధనలో సృజనాత్మకతలు, మనోవికాసాలు మాయమై పోయి దసరా సంబరాలు లాంటి ఎన్నో సాంప్రదాయ వేడుకలు అంతరించిపోతున్నాయి. బడి ఈడు గల వారిని బడిలో ఉంచేందుకు ప్రభుత్వం 'మళ్లీ బడి బడికి పోదాం!" నేస్తం బడికి రా!" బడిబాట' 'బడి పిలుస్తోంది!' వంటి ఎన్నో పథకాల అమలు చేస్తోంది. ఇలాంటి వాటికి దసరా ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయి.నిజానికి సాంప్రదాయ దసరా వేడుకలు లాంటివి ప్రస్తుత తరుణంలో చాలా అవసరం.

పాఠశాలల్లో ప్రభుత్వ పథకాలు, రాయితీలు ఆవాస ప్రాంతాల్లో చాటి చెప్పేందుకు దసరా ప్రదర్శనలు లాటివి ఎంతో ఉప యోగం. పిల్లల్లో సహకార భావం పెంపొందించేందుకు, దేశభక్తి చాటేందుకు, ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రులకు మధ్య అవగాహన పెరిగేందుకు ఇలాంటి ఉత్సవాలు ఎంతగానో ఉపయోగ పడతాయి. మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించడానికి, తరచూ తరగతికి గైర్హజరయ్యే పిల్లలు సక్రంగా బడికి రావడానికి ఇలాంటి ప్రదర్శనలు చాలా అవసరం. ప్రదర్శనలలో తల్లిదండ్రులు ఇచ్చే విరాళాలు పాఠశాలల బాగుబోగులకు శాశ్వత నిధి అవుతుంది. ఒక ప్రాజెక్టు గాను, ఒక విహారయాత్రగాను, విజ్ఞాన యాత్ర గాను జరిగే దసరా ప్రదర్శనలు వల్ల విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గి మనో వికాసం వర్ధిల్లుతుంది. పాఠశాల విద్యాశాఖ వర్కింగ్ డేస్ గా గుర్తిస్తూ ప్రత్యేక ప్రణాళికలతో దసరాలో బడి పిల్లల ఉత్సవాలను, ఊరేగింపులను, ప్రదర్శనలను నిర్వహిస్తే ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చే ఒక ప్రయత్నం అవుతుంది.

# ప్రశ్నోత్తరాలు



E-Mail Id ikyopadhyaya1975@gmail.com
నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్

**ప్రశ్న** : నేను 24 సం॥ల స్కేలు తీసుకోకుండానే ఎల్ఎఫ్ఎల్. ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొందాను. ఇప్పుడు నేను 12 సం॥ల సర్వీస్ పూర్తి చేసాను. 12 సం॥ల స్కేలు వర్తిస్తుందా?

**- ఎం.శ్రీనివాసరావు,** తెనాలి

**జవాబు** : మీకు డిగ్రీ, బిఇడి అర్హతలుండి శాఖాపరమైన పరీక్షలు ఇఓ, జిఓ పరీక్షలు ఉత్తీర్ణులై ఉంటే 12 సం॥ల స్కేలు వర్తిస్తుంది.

**ప్రశ్న** : ఒక ఉద్యోగి సోమవారం నుండి శనివారం వరకు కమ్యూటెడ్ సెలవు పెట్టారు. సోమవారం ముందు శని, ఆదివారాలు సెలవులు, సేవా పుస్తకంలో ఎన్ని రోజులు సెలవు సమోదు చేయాలి?

**-కె.ఆర్.ఆర్.స్వామి,** అనంతపురం

**జవాబు** : కమ్యూటెడ్ సెలవు ముందు లేదా తర్వాత వచ్చిన ప్రభుత్వ సెలవులను ఆయన కోరితే అనుమతి మంజూరు చేయవచ్చును. అయితే ఇది ఆయన సమర్పించిన మెడికల్ సర్టిఫికెట్ ఆధారంగా నిర్ణయించాలి.

**ప్రశ్న** : 2008 డిఎస్సితో స్కూల్ అసిస్టెంట్లుగా ఎంపికైన ఇరువురు ఉపాధ్యాయులలో ఒకరు 19వ తేదీన మరొకరు 25వ తేదీన ఉద్యోగంలో చేరారు. ఎవరు. సీనియర్?

**- వి.బుచ్చయ్య,** నెల్లూరు

**జవాబు** : నేరుగా నియామకం పొందిన సందర్భంలో 30 రోజుల లోపు చేరితే చేరిన తేదీతో సంబంధం లేకుండా డిఎస్సి మెరిట్-కం-రోస్టర్ ప్రకారం సీనియార్టీ నిర్ణయించబడుతుంది.

**ప్రశ్న** : నేను నా కుటుంబ పరిస్థితుల దృష్ట్యా వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోదలిచాను. 30.11.2024న ఉద్యోగ విరమణ చేయాల్సి వుంది. 16.11.2024 నుండి 24 సం॥ల స్కేలు రావాలి. పెన్షనరీ బెనిఫిట్స్‌లో అది కూడా కలిపి ఇస్తారా?

**- ఎ.సుబ్రహ్మణ్యం,** తిరుపతి

**జవాబు** : తప్పకుండా 24 సం॥ల స్కేలు ద్వారా వచ్చిన మూల వేతనాన్ని కూడా కలిపే పెన్షన్ నిర్ణయిస్తారు.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయునికి అర్హత లేకుండానే 24 సం॥లు స్కేలు మంజూరు చేసారు. ఇప్పుడు ఆడిట్ అభ్యంతరంలో 18 సం॥ల ఇంక్రిమెంట్ కూడా రికవరీ చేయాలని అంటున్నారు. సరియైనదేనా? **- పి.కేశవరావు,** కర్నూలు

**జవాబు** : సరియైనది కాదు. ఆయనకు 12 సం॥లు స్కేలు. మంజూరుకు ఎలాంటి అభ్యంతరము లేనందువలన, అదనపు అర్హతలతో నిమిత్తం లేకుండా 12 సం॥ల స్కేలు పొందిన వారికి 18 సం॥ల సర్వీస్ నిండిన తదుపరి 18 సం॥ల స్కేలు (SPP-1B) మంజూరు చేయాలి. 24 సం॥ల స్కేలుకు అభ్యంతరం ఉంటే అంతవరకు మాత్రమే రికవరీ చేయాలి.

**ప్రశ్న** : ఒక విద్యార్థిని వయస్సునుబట్టి 10వ తరగతిలో నేరుగా చేర్చుకొనవచ్చా?

**- బి.వి.రామలింగం,** చిత్తూరు

**జవాబు** : చేర్చుకొనరాదు. విద్యా హక్కు చట్టం ప్రకారం 8వ తరగతి వరకు మాత్రమే వయస్సును బట్టి నేరుగా చేర్చుకొనవచ్చును.

**ప్రశ్న** : ఒక ఉపాధ్యాయుడు 28 సం॥ల 10 నెలల సర్వీస్ చేసి ఉద్యోగ విరమణ చేసారు. ఆయన అర్ధజీతపు సెలవు ఖాతాలో చివరి 10 నెలలకు దామాషా ప్రకారం వేయమని కోరితే కుదరంటున్నారు. సరియైనదేనా?

**- పి.వెంకటేశ్వర్లు,** బాపట్ల

**జవాబు** : సరియైనదే. ఆంధ్రప్రదేశ్ సెలవు నిబంధనలు రూల్ 13(ఎ) నందు The half pay leave admissible to a government servant in permanent employee in superior service for each completed year of service is twenty days అని ఉంది. కావున సంవత్సరం సర్వీసు పూర్తి అయితేనే 20 రోజులు జమ చేయవలసి వుంటుంది.

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్య మాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా:** **"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తి వారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్: **ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

**- సంపాదకవర్గం**

# ప్రాతినిధ్యాలు

**17.09.2024**

ప్రకృతి వైపరీత్యం వల్ల ఆంధ్రరాష్ట్రంలో వరదల వల్ల చాలా ప్రాంతాలు ముంపుకు గురైనాయి. వీరికి పునరావాస, సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేసినందుకు యుటియఫ్ రాష్ట్ర సంఘం పక్షాన అభినందనలు. బుడమేరు, కృష్ణా, గోదావరి, ఏలేరు, కొల్లేరు వాగులు, నదులకు వరదలు రావడం వల్ల వాటి పరివాహక ప్రాంతాలలో వున్న గ్రామాలు, పట్టణాలతోబాటు పాఠశాలలు కూడా ముంపుకు గురైనాయి. దీనివల్ల పాఠశాలల్లో వున్న విద్యార్థుల లైబ్రరీ పుస్తకాలు, కిట్స్, సామాగ్రి పూర్తిగా పాడైనాయి. అలాగే ఇండ్లలోకి వరద నీరు రావడం వల్ల పిల్లల బట్టలు, పుస్తకాలు, నోట్స్‌లు, షూస్ అన్ని పాడైనాయి.

కావున వరద ముంపు ప్రాంతాలలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల కిట్స్‌ని, పాఠశాలలో పాడైన ఫర్నీచర్‌ని, రికార్డ్సును తిరిగి పున:పంపిణీ చేయాడానికి కోరుతూ సెప్టెంబర్ 18న సమగ్ర శిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**17.09.2024**

యుటియఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యం మేరకు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో ఈ విద్యా సంవత్సరానికి సిబిఎస్ఇ పాఠశాలలో సిబిఎస్ఇ పరీక్ష పద్ధతి లేకుండా ఎస్ఎస్‌సి బోర్డు పరీక్ష పద్ధతిలో పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయిం చడం పట్ల యుటియఫ్ అభినందనలు తెలియజేస్తుంది.

తెలుగుకు సంబంధించి సిబిఎస్ఇ పాఠశాలలో పాత తెలుగు పుస్తకంలోని పాఠ్యాంశాలనే బోధించడం జరుగుతుంది. ఇప్పటికీ 60% సిలబస్ పూర్తి చేసియున్నారు. ఇప్పుడు నూతన తెలుగు పుస్తకాన్ని అవసరమైతే అదనపు పీరియడ్స్‌లో బోధించాలని, నూతన పుస్తకం ఆధారంగా పరీక్ష నిర్వహిస్తామని చెప్పడం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందికరంగా మారింది.

కావున ఈ సంవత్సరం వరకు 10వ తరగతి పాత తెలుగు పాఠ్య పుస్తకంని కొనసాగించి, దాని ఆధారంగానే పరీక్షను నిర్వహించాలని కోరుతూ సెప్టెంబర్ 17న పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**17.09.2024**

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల కాంప్లెక్స్‌లను రీమ్యాపింగ్ కోసం మండల స్థాయి విద్యాశాఖాధికారులు తగు కసరత్తు చేస్తున్నట్లు తెలియవచ్చింది. ప్రస్తుతం వున్న కాంప్లెక్స్‌లను రీమ్యాపింగ్ చేయడం వల్ల అదనంగా విద్యార్థికి వచ్చే ప్రయోజనం ఏమిటో తెలియడం లేదు. ఈ రీమ్యాపింగ్‌పై రకరకాల ఆలోచనలు, ఊహాగానాలు హల్‌చల్ చేస్తున్నాయి.

కావున పాఠశాలల రీమ్యాపింగ్ చేయడానికి చేస్తున్న కసరత్తు, వాస్తవ విషయాలను ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి విద్యార్థికి ఉపయోగపడే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెప్టెంబర్ 17న సమగ్ర శిక్ష అభియాన్ స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.09.2024**

మోడల్ స్కూల్స్‌లో పాఠశాలల్లో ఎస్ఎస్‌సి, సిబిఎస్ఇ, ఇంటర్‌బోర్డు పాఠ్య ప్రణాళికను నిర్వహిం చడం జరుగుతున్నది. ఇక్కడ విద్యార్థులను సిబిఎస్ఇ, ఇంటర్ బోర్డు పరీక్షలకు సమాయత్తం చేయవలసిన బాధ్యత ప్రిన్సిపల్స్‌కి ఉన్నది. ఇప్పటికే వున్న పాఠశాలల నిర్వహణ పనులలో తలమునకలై ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ వున్నారు. మోడల్ స్కూల్స్‌కి అనుబంధంగా వున్న కెజిబివి టైప్-4 వసతి గృహాల బాధ్యతను ప్రిన్సిపల్స్‌కి అప్పజెప్పడం అదనంగా భారంగా మారింది. సమగ్రశిక్ష వారు నిర్వహించే ఈ వసతి గృహాలకు ప్రత్యామ్నాయ అధికారులను నియమించుకుని మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాల్స్‌లను ఆ బాధ్యత నుండి తొలగించాలని కోరుతూ సెప్టెంబర్ 24న జాయింట్ డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.09.2024**

2023 వేసవి సెలవుల్లో నాడు-నేడు ఫేజ్-2లో పనిచేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు దామాషా పద్ధతిలో ఇ.ఎల్.లు మంజూరు చేయవలసి వున్నది. అలాగే వేసవి సెలవుల్లో ప్రీవెంట్ చేయబడిన ప్రధానోపాధ్యాయులకు ఇ.ఎల్. మంజూరు చేయవలసి యున్నది. కాని, పాఠశాల విద్యాశాఖ నుంచి తగు ఉత్తర్వులు వచ్చిన తదుపరే ఇ.ఎల్.మంజూరు చేస్తామని క్రింది స్థాయి విద్యాశాఖ అధికారులు తెలియజేయుచున్నారు.

కావున, 2023 వేసవి సెలవుల్లో నాడు-నేడు ఫేజ్-2, వేసవి సెలవుల్లో ప్రీవెంట్ చేసిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు దామాషా పద్ధతిలో ఇ.ఎల్.లు మంజూరు చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ సెప్టెంబర్ 24న పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.09.2024**

ఉపాధ్యాయుల పనిసర్దుబాటు ప్రక్రియ పూర్తి అయిన తదుపరి కూడా చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కొనసాగుతున్నది. ప్రధానంగా 90లోపు విద్యార్థులున్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేకపోవడం వలన అక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతున్నది. అలాగే 98పైన విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలల్లో ఎస్‌జిటిలుగా పనిచేస్తున్నవారినే సబ్జెక్టు టీచర్లుగా పనిసర్దుబాటు చేసియున్నారు. అలాగే 40-60 మధ్యలో విద్యార్థులున్న పాఠశాలల్లో ఇద్దరు ఉపాధ్యాయులు, 21 మాత్రమే రోల్ ఉన్న పాఠశాలల్లోనూ ఇద్దరు ఉపాధ్యాయులు కొనసాగుతున్నారు. 60 కి.మీ.లుపైబడి కూడా పనిసర్దుబాటు చేసారు. ప్లస్ టూ పాఠశాలల్లో ఉపాధ్యాయులను పనిసర్దుబాటు చేయమని చెప్పినా, కొన్ని పాఠశాలల్లో ప్లస్ టూ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపా ధ్యాయులను పనిసర్దుబాటు చేసారు. ఇలాంటి అసంబద్ధాలు సవరించాలని, గ్రీవెన్స్ పెట్టినా పరిష్కారం కావడం లేదు. కావున, ఉపాధ్యాయుల పనిసర్దుబాటు ప్రక్రియలో అసంబద్ధా లను సవరించి, ఉపాధ్యాయుల కొరతను పూరించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెప్టెంబర్ 24న పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**24.09.2024**

2022 లో మున్సిపల్ టీచర్ల సర్వీసులు, పాఠశాలల పర్యవేక్షణ విద్యాశాఖకు అప్పగించబడినవి. ఆ నాటి నుండి కమిషనర్ల పరిధిలో ఉన్న మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు స్తంభించిపోయినవి. జీతాల నుండి మినహాయించే పిఎఫ్ సొమ్ము ఖాతాలకు జమ చేసేందుకు గాని లేదా అవసరాలకు సొమ్ము విత్ డ్రా చేసుకునేందుకు గాని అవకాశం లేక టీచర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారు.

కావున, మా ప్రాతినిధ్యం పరిశీలించి అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారితో సంప్రదించి జిపిఎఫ్ ఖాతాలు ఏర్పాటు చేయించి సమస్య పరిష్కరించవలసిందిగా కోరడమైనది. మరియు సమస్య పరిష్కారమయ్యేవరకు మున్సిపల్ కమీషనర్ల పరిధిలో యున్న ఉపాధ్యాయుల అక్కౌంట్సులో నెలవారీ చందాలు జమ చేయడం గాని, వారి అవసరాలకు పార్టుఫైనల్స్, ఫైనల్ విత్డ్రాయల్స్ అనుమతించేందుకు డిపార్టుమెంటు ఇచ్చేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరతూ సెప్టెంబర్ 26 మున్సిపల్ & అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ముఖ్యకార్యదర్శి వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**26.09.2024**

రాష్ట్ర విభజన జరిగి సుమారు 10 సం.లు కావస్తున్నది. ఈ నాటికీ ప్రభుత్వ, పంచాయతీ రాజ్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని సౌకర్యాలు, ఉత్తర్వులు ఇదే విద్యా వ్యవస్థలో భాగంగా ఉన్న మున్సిపల్ టీచర్లకు మాత్రం వర్తించడం లేదు.

మున్సిపల్ టీచర్ల సర్వీసులు విద్యాశాఖ పరిధిలో ఉంటే వారి సమస్యలు పరిష్కారము అవుతాయని 2021లో అప్పటి మున్సిపల్ శాఖా మంత్రి గారు మున్సిపల్ పాఠశాలల పర్యవేక్షణను, టీచర్ల సర్వీసులను విద్యాశాఖకు అప్పగించడం జరిగింది. విద్యాశాఖ పరిధిలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడచినా వారి సమస్యలు ఏవీ పరిష్కారానికి నోచుకోలేదు.

మున్సిపల్ హైస్కూల్స్ లో ఇప్పటికీ తగినంత మంది సబ్జెక్టు టీచర్లు లేరు. 3,4,5 తరగతులను విలీనం చేశారు తప్ప ఆ తరగతులు బోధించడానికి స్కూల్ అసిస్టెంట్‌లను ఇవ్వలేదు. మున్సిపల్ టీచర్ల అప్ గ్రడేషన్ ఫైల్ ఇప్పటికీ ఆర్థికశాఖ వద్దే అనుమతికి నోచుకోకుండా వున్నది. ప్రమోషన్లు, బదిలీలు కూడా రెగ్యులర్‌గా జరగడం లేదు. ఎప్పుడు నిర్వహిస్తారో తెలియదు. ప్రభుత్వ, పంచాయతీ రాజ్ టీచర్లకు ఇచ్చినట్లే మున్సిపల్ టీచర్లకు అర్బన్ ఎంయిఓ పోస్టులు ఇస్తామన్నారు. అది కూడా జరుగలేదు.

ఇక మున్సిపల్ టీచర్ల పిఎఫ్ ఖాతాలు మున్సిపాలిటీలలో నిరుపయోగంగా పడి ఉన్నాయి. జీతాల నుండి మినహాయించే సొమ్ము వారి ఖాతాలకు జమ చేసేందుకు గాని, ఖాతాలలో ఉన్న సొమ్ము అవసరాలకు వినియోగించు కునేందుకు గాని అవకాశం లేకుండా పోయింది. వీరికి ఏజి వారితో మాట్లాడి జీపిఎఫ్ ఖాతాలు తెరిచేందుకు విద్యాశాఖ సరైన ప్రయత్నం చేయకపోవడంతో ఉపాధ్యాయులకు ఏజి కార్యాలయం వారు జీపీఎఫ్ ఖాతాలు ప్రారంభించినా వాటిలో పిఎఫ్ జమ చేసేందుకు అవకాశం లేకుండా పోయింది.

ఈ సమస్యలపై ఎన్నిమార్లు ప్రాతినిధ్యం చేసినా అవి పరిష్కారానికి నోచుకోవడం లేదు. మున్సిపల్ టీచర్ల ఆందోళన రోజు రోజుకూ తీవ్రమవుతున్నది. ఈ నేపథ్యంలో వారి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కార్యాచరణ చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్ణయించింది.

**డిమాండ్లు:**

1. మున్సిపల్ హైస్కూళ్ళలో తగినంత మంది సబ్జెక్టు టీచర్లను నియమించేందుకు వీలుగా ఎస్‌జిటి, పండిట్, పియిటి పోస్టులను అప్ గ్రేడ్ చెయ్యాలి.
2. నవంబర్ లోగా అప్ గ్రేడెడ్ పోస్టులలో మున్సిపల్ టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి.
3. మున్సిపల్ ప్రధానోపాధ్యాయుల్లో అర్హులైన వారిని అర్బన్ ఎంయిఓలుగా నియమించాలి
4. మున్సిపల్ టీచర్లకు జిపిఎఫ్ ఖాతాలు తెరిపించాలి.
5. మున్సిపల్ పాఠశాలల్లో నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించేలా తగిన చర్యలు చేపట్టాలి.
6. మున్సిపల్ టీచర్ల బదిలీలు వెంటనే చేపట్టాలి.

**కార్యాచరణ:**

| | | |
|---|---|---|
| సెప్టెంబర్ 26-28 | : | అధికారులకు ప్రాతినిధ్యం |
| అక్టోబర్ 02 | : | మున్సిపాలిటీలలో సత్యాగ్రహ దీక్ష |
| అక్టోబర్ 17 | : | డియిఓ కార్యాలయాల వద్ద సత్యాగ్రహ దీక్ష |
| అక్టోబరు 24 | : | డైరెక్టరేట్ వద్ద 24 గం. ధర్నా |

కాబట్టి, ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయుల ఆందోళన తీవ్రతరం కాకముందే వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సెప్టెంబర్ 26న పాఠశాల విద్య కమీషనర్ & డైరక్టర్ వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

**26.09.2024**

ఆపరేషన్ 'మిషన్ జీరో'లో భాగంగా ప్రభుత్వ, పంచాయితీ రాజ్, మున్సిపల్ పాఠశాలల్లో కొరతగా వున్న సబ్జెక్టు టీచర్లను నియమించుటకు వీలుగా పోస్టుల అప్‌గ్రేడేషన్ కొరకు విద్యాశాఖ ప్రతిపాదనలు తమకు పంపి యున్నది. అయితే ఇప్పటివరకు దీనిపై ఎటువంటి అనుమతి ఇచ్చియుండలేదు.

ప్రధానంగా మున్సిపల్ హైస్కూల్స్‌లో సరిపడినంతమంది సబ్జెక్టు టీచర్లు లేరు. ప్రభుత్వ, పంచాయితీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్ యాజమాన్యాలలో గల హైస్కూల్స్‌లో 6వ తరగతి నుండి సబ్జెక్టు టీచర్లు పాఠాలు బోధిస్తున్నారు. కాని, మున్సిపల్ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులే ఉన్నత తరగతులకు పాఠాలు బోధించాల్సి వస్తున్నది.

కావున, మా విజ్ఞప్తి పరిశీలించి విద్యాశాఖ సమర్పించిన ప్రతిపాదనలకు వెంటనే ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. సాధ్యంకాని పక్షంలో కనీసం మున్సిపల్ పాఠశాలల్లో ప్రతిపాదించిన 1802 పోస్టులకు అయినా ప్రత్యేకంగా అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి వారికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఉద్యమ వార్తలు

## యుపిఎస్‌ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు

### శ్రీకాకుళం

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిషోర్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర స్పష్టం చేశారు. యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆగస్టు 30న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేపట్టారు. శ్రీకాకుళం తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసనలో వారు మాట్లాడారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తూ యుపిఎస్ వంటి అంకెల గారడీ చేసే పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తున్నామన్నారు. ధర్నా అనంతరం తహశీల్దార్ గణపతి రావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కరుకోల సురేష్ కుమార్, పి.చిన్నా రావు, వైకుంఠరావు, తాతారావు, డి.సంధ్యారాణి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి, కోటబొమ్మాలి, పాత పట్నం, సోంపేట, పొందూరు, కొత్తూరు, నరసన్నపేట, తాలూకా కేంద్రాల్లో కూడా యుటియఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమాలు జరిగాయి. స్థానిక బాధ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### పార్వతీపురం

ఏకీకృత పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్ మురళీ మోహనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆగస్టు 30న స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల హక్కు అన్నారు. యుపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సాలూరు** తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎ.సీతయ్య, కార్యదర్శి కె.జానకీరావు తదితరులు పాల్గొన్నారు. **కురుపాం** కార్యక్రమంలో కురుపాం, గుమ్మలక్ష్మీపురం జియ్యమ్మవలస మండలాల యుటిఎఫ్ నాయకులు ఎన్. శ్రీరాములు, రవి, కుర్మారావు, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

### విజయనగరం

కేంద్రప్రభుత్వం తెచ్చిన యూనిఫైడ్ పెన్షన్‌స్కీమ్ (యుపిఎస్)ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యాన ఆగస్టు 30న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జెఆర్‌సి పట్నాయక్ మాట్లాడుతూ ఈ యుపిఎస్ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తాము ఒప్పుకోవడం లేదని, పాత పెన్షన్ స్కీమ్‌ను మాత్రమే ఒప్పుకుంటామని చెప్పారు. ప్రధాన కార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల కంట్రిబ్యూషన్ ఉన్న ఈ యుపిఎస్‌ను ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకో బోమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు డి.రాము, జిల్లా కార్యదర్శులు సిహెచ్ తిరుపతి నాయుడు, ఎన్.సత్యనారాయణ, హెచ్ఎం సన్యాసినాయుడు, విజయనగరం, గంట్యాడ మండల నాయకులు పి రామకృష్ణ, గణేష్, ఎస్.వెంకట్రావు, జి మురళీ మోహన్, బి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే గజపతినగరం, శృంగవరపుకోట, చీపురుపల్లి తాలూకా కేంద్రాల్లో యుటియఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి. స్థానిక తహశీల్దార్లకు వినతి పత్రాలు అందించారు.

### విశాఖపట్నం

**భీమునిపట్నం :** ఏకీకృత పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం భీమిలి లో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ప్లకార్డులతో సిపిఎస్ దేన్నీ అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు అనకాపల్లి పైడిరాజు, జిల్లా కౌన్సిలర్లు ఎల్‌వి శ్రీనివాసరావు, యు రాంబాబు, మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు మరగడ రామకృష్ణ, టి.రాజు పాల్గొన్నారు.

**పెందుర్తి** తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ జిల్లా శాఖ నిరసన చేపట్టింది. యుటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.ఆర్.అంబేద్కర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అప్పారావు, సహాధ్యక్షులు ఉమాదేవి, పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాగమణి, జిల్లా కార్యదర్శులు ఎస్. ప్రభాకరరావు, సిహెచ్ సత్యం, రాము ఉప్పాడ, వి.రామలక్ష్మి, చినగదిలి ప్రధాన కార్యదర్శి పద్మావతి, పెందుర్తి అధ్యక్షుడు అప్పుల రాము, ఇ.సత్యనారాయణ, ఎర్నాయుడు, అవతారం పాల్గొన్నారు.

### పాడేరు

యూనిఫైడ్ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 30న పాడేరు మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వర్గాలు పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశాయి. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ పథకంను అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టు తీర్పును పక్కనెట్టి గత 20 సంవత్సరాలుగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ పథకం అమలు చేయడం అన్యాయమన్నారు. యూనిఫైడ్ పెన్షన్ స్కీమంటు

ఉద్యోగ ఉపాధ్యాయుల ఆకాంక్షలకు భిన్నంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు రావడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వ్యతిరేకిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజారావు, ఎస్.గంగాధర్, యం. శ్రీను, ఎస్ రాజు, బి.ప్రవీణ్, కె.ఈశ్వర్ నాయుడు, ఎస్ చిరంజీవి, హేమంత్‌లు పాల్గొన్నారు. అరకులోయ రూరల్, చింతూరు తాలూకా కేంద్రాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**తూర్పుగోదావరి**

**రాజమహేంద్రవరం :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్)ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో ఆగస్టు 30న రాజమహేంద్రవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ 2004 జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను అమలు చేస్తున్నారన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల హక్కు అన్నారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని 20 ఏళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పోరాటం చేసిన ఫలితంగా కొన్ని రాష్ట్రాలలో పాత పెన్షన్ పునరుద్ధరణ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ స్థానంలో గ్యారంటీడ్ పెన్షన్ స్కీం జీపీఎస్‌ని తెచ్చి సీపీఎస్ కంటే మెరుగైనదని చెబుతున్నారన్నారు. దీనిని ఉద్యోగ ఉపాధ్యాయులు తిరస్కరించాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల కంట్రిబ్యూషన్ లేని పాత పెన్షను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీఓ కె.లక్ష్మీశివజ్యోతికి వినతిప్రతం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యద ర్శులు కె.రమేష్ బాబు, సీహెచ్ దయానిధి, కేవీఎస్ ప్రకాశరావు, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**పశ్చిమగోదావరి**

పాత పెన్షన్ విధానం (ఒపిఎస్)ను పునరుద్ధరించే వరకూ పోరాటం ఆగదని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి అన్నారు. కేంద్ర కేబినెట్ ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపిఎస్)కు వ్యతిరేకంగా భీమవరంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 30న నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి ఉపాధ్యాయులు తహశీల్దార్ కార్యాలయం వరకు జోరు వర్షంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు మాట్లాడుతూ సిపిఎస్ రద్దు చేసి ఒపిఎస్ పునరుద్ధరించాలని ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం యూపిఎస్‌ను ముందుకు తీసుకురావడం దారుణమన్నారు. ఒపిఎస్ మినహా తమకు మరేదీ అంగీకారం కాదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కెఎస్‌సిహెచ్.సాయిరామ్, సిహెచ్.కుమారబాబ్జి, డి.ఏసుబాబు, జి.రామకృష్ణంరాజు, కె.రామకృష్ణప్రసాద్, నేతలు జి.అబ్రహం, బి.నాగబాబు, కె.త్రిమూర్తులు, ఎస్.గోవింద్, మల్లుల శ్రీనివాస్, కె.వామనమూర్తి, జి.శంకర్‌బాబు పాల్గొన్నారు.

నరసాపురం, తణుకు తాలూకా కేంద్రాలలో కూడా తహశీల్దార్ కార్యాలయాల ఎదుట యుటియఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**ఏలూరు**

యునిఫైడ్ పెన్షన్ స్కీమ్ వద్దని, పాత పెన్షన్ పునరుద్ధరించాలని నినదిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్ నాయకులు నిరసన తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముస్తఫాఅలీ, ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి మాట్లాడుతూ 2024 జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 2004 సెప్టెంబర్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు న్యూ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నాయన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి జివి.రంగ మోహన్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బి.మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి ఇ.శివశంకరరావు, రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిని, మండల శాఖ నాయకులు కె.కిరణ్, షేక్ మస్తాన్ బి.బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

**ఎన్.టి.ఆర్.విజయవాడ**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని ప్రవేశ పెడుతూ మంత్రివర్గం ఆమోదం తెలపడాన్ని వ్యతిరేకిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆగష్టు 30న విజయవాడలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాత పెన్షన్ పాలకుల దయాదాక్షిణ్యాల మీద వచ్చింది కాదన్నారు. పెన్షన్ హక్కని, భిక్షకాదని సుప్రీంకోర్టే చెప్పిందన్నారు. యుపిఎస్ను రద్దు చేసి ఒపిఎస్ అమలు చేయాలని డిఆమండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్.పి. మనోహర్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.కె.శ్రీనివాస రావు, ఎ.సుందరయ్య మాట్లాడుతూ కొత్త పథకం ద్వారా పాతికేళ్లు సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు వారికి బేసిక్లో 50 శాతం పెన్షన్ గ్యారంటీ ఇస్తామని చెప్పారని, కానీ ఉద్యోగుల దగ్గర నుంచి 10 శాతం కాంట్రిబ్యూషన్ చెల్లించ కునే విధానానికి స్వస్తి పలుకుతామని మాత్రం చెప్పలేదని విమర్శిం చారు. అనంతరం స్థానిక తహశీల్దారు - కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా, నగర నాయకులు పి.నాగేశ్వర రావు, ఏ అనంత్ కుమార్, కె. మల్లికార్జున రెడ్డి, సి. హెచ్. వెంకట రమణ, ఎం. లింగా రెడ్డి, జగన్ మోహన్ రావు, పి. రామా రావు, ఎస్ఆర్.హెచ్.దేవ్, బి.రమేష్, యు.నాగరాజు, లక్ష్మీ, నారాయణ, ఎం.జోగిరాజు పాల్గొన్నారు.

కంచికచర్ల, రెడ్డిగూడెం, జగ్గయ్యపేట, విస్సన్నపేట, తిరువూరు తాలూకా కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల ముందు యుటియఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**కృష్ణా**

కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్)ని వ్యతిరేకిస్తూ సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ వద్దని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని మరియు రాష్ట్రంలో జరుగుతున్న పని సర్దుబాటు అసంబద్ధంగా ఉన్నదని మండల స్థాయిలో పని సర్దుబాటు పూర్తయిన తర్వాతే డివిజన్ స్థాయిలో పని సర్దుబాటు చేయాలని ఇప్పటివరకు జరిగిన పని సర్దుబాటు ప్రక్రియను రద్దు చేయాలని కోరుతూ బందరు తాలూకా కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిరసన ప్రదర్శన జరిగింది. అనంతరం మచిలీపట్నం తహసీల్దార్ కి వినతి పత్రం అందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లెనిన్ బాబు, జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజా శ్రీధర్, మచిలీపట్నం నగర్ శాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె వెంకటేశ్వరరావు, ఓ వి నాగేంద్రరావు, గూడూరు, మచిలీపట్నం రూరల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్ వెంకటేశ్వరరావు, కె.వి.ప్రసాద్ రావు, ఏ శ్రీనివాసరావు, ఆర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జే ప్రసాద్‌రావు ఉపాధ్యాయులు సుమారు 40మంది పాల్గొని విజయవంతం చేసినారు.

**అవనిగడ్డ :** తహసీల్దార్ కార్యాలయం ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దారుకి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షుడు బి.కనకారావు, జిల్లా కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వర రావు, ఎల్.సుభాషిణి, అవనిగడ్డ, నాగాయలంక, మోపిదేవి, చల్లపల్లి మండల శాఖల అధ్యక్షులు కె.జీవేంద్రరావు, బి.శివరామకృష్ణ, టి.శ్రీనుబాబు, జి.శ్రీధర్ పాల్గొన్నారు.

**గుడివాడ :** తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహసీల్దారు రామకోటేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి ఏవీ. వరలక్ష్మి, కార్యదర్శి ఎల్.నరేంద్ర, యుటియఫ్ గౌరవాధ్యక్షులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**పల్నాడు**

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన యునిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) ఎంత మాత్రమూ ఉపయోగకరమైనది కాదని, యుటిఎఫ్ నాయకులన్నారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఆగష్టు 30న పలుచోట్ల నిరసనలతో పాటు అధికారులకు వినతి పత్రాలిచ్చారు. పిడుగురాళ్లలో డిప్యూటి తహశీల్దార్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారధి మాట్లడుతూ పాత పెన్షన్‌కు ఎక్కడా పోలికలేని ఉద్యోగ, ఉపాధ్యా యులకు లాభంలేని కార్పొరేట్ల షేర్ మార్కెట్‌కు మాత్రమే లాభాన్ని చేకూర్చే యుపిఎస్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ఖాసింపీరా, షేక్ జమాల్, చంద్రశేఖర్, సాంబశివరావు, సాయిబాబా, శ్రీనివాసరావు పాల్గొన్నారు. సత్తెనపల్లి, మాచర్ల ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**తిరుపతి**

కేంద్రం తీసుకురావాలనుకుంటున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీంను ఉద్యోగ, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నారని, ఎటువంటి పరిస్థితు ల్లోనూ ఒపిఎస్‌ను మాత్రమే ఆమోదిస్తామని యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసనలు హోరెత్తాయి. తిరుపతి ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నినాదాలతో నిరసన తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు భద్రత కల్పించే పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరాల నిర్మల, జిల్లా కార్యదర్శి దండు రామచంద్రయ్య, బండి మధుసూదన రెడ్డి, అవనిగడ్డ పద్మజ, చిళ్ళ సురేష్ పాల్గొన్నారు. సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, పుత్తూరు, గూడూరు తాలూకా కేంద్రాల్లోనూ నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**చిత్తూరు**

యుపిఎస్ రద్దు చేయాలని, ఓపిఎస్ పునరుద్ధరించాలని కోరుతూ చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు ఎం.సోమశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పెన్షన్ అనేది భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా ఇలాంటి అంకెల గారడీ చేసే పెన్షన్ స్కీంలను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిం చాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. పి.సుధాకర్‌రెడ్డి, ఎస్.రెహానాబేగం, రెడ్డెప్పనాయుడు, బాషా, సరిత, ఏకాంబరం పాల్గొన్నారు. పుంగనూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనలో యుటియఫ్ నేతలు సి వెంకటేశ్వర రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రమణ, శంకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రెడ్డప్ప, సుబ్రహ్మణ్యం, రామయ్య, పోతయ్య, మురాదుల్ల, సూర్యప్రకాష్, లోకనాథ్ రెడ్డి, పితాంబరం, జగన్నాథ్, షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. పలమనేరులో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జివి రమణ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. యుటిఎఫ్ నాయకులు ప్రకాష్, బాబు, కృష్ణమూర్తి, ప్రసన్నకుమార్, మునిరాజా పాల్గొన్నారు.

**అన్నమయ్య**

పోరాటాల ద్వారా సాధించుకున్న పాత పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల హక్కు అని భిక్ష కాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా సిపిఎస్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా

యన్నారు. పాత పెన్షన్కి ఎక్కడా పోలికలేని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు లాభంలేని కార్పొరేట్ల షేర్ మార్కెట్కు మాత్రమే లాభాన్ని లేకూర్చే యుపిఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్స్ వస్తున్న తరుణంలో ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసం చేస్తూ యుపిఎస్ లాంటి అంకెలగారడీ చేసే పెన్షన్ స్కీమ్ వద్దని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి చంద్రశేఖర్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సురేంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి దావుద్దీన్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, చిన్నమండెం మండల సహాధ్యక్షుడు కిఫాయత్, సీనియర్ నాయకులు రెడ్డి ముని సుధాకర్, కె.విపల్లె మండల అధ్యక్షుడు రమణ, నాయకులు రాజబాబు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ పథకంను వ్యతిరేకిస్తూ మరియు వర్క్అడ్జస్ట్మెంట్ను వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వర్రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యుపిఎస్ను వ్యతిరేకిస్తు న్నామని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు, ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ, అసోసియేట్ అధ్యక్షులు ఎం సి. అచ్చయ్య, జిల్లా కార్యదర్శులు జి.దయాకర్, ఎం మధుసూదన్ రావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఉదయగిరి**లో రాష్ట్ర ప్రభుత్వం పాత పెన్షన్ కొనసాగించాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ నిరసన తెలిపింది. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డిప్యూటీ తహశీల్దార్ జహీర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర జిల్లా నాయకులు ఎడం తిరుపతయ్య, సుబ్బారెడ్డి, ఫణి రాజ్, అక్బర్, జకీర్, యుటిఎఫ్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**ఆత్మకూరు**లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ లేని పాతపెన్షన్ను పునరుద్ధరించాలని, యుపిఎస్ పెన్షన్ స్కీం వద్దని యుటిఎఫ్ నాయకులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు తహశీల్దారు కార్యాలయంలో డిటికి వినతిపత్రం అందజేశారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాధర్, జిల్లా మాజీ కార్యదర్శి బి.శివప్రసాద్, ఆత్మకూరు మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎస్.మోహన్రావు, ఎస్ కె.ఖాదర్ బాషా, అనంతసాగరం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ఎఎస్ పేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వరప్రసాద్, ఖాజారహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

### కడప

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకీకృత పెన్షన్ స్కీమ్ (యుపిఎస్) పథకం అమలు తమకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని, దానిని అంగీకరించే ప్రశ్నే లేదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఆగష్టు 30న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయుల అసంబద్ధ పని సర్దుబాటు విధానాన్ని నిరసిస్తూ డిఇఒ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శన చేపట్టారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.చంద్రశేఖర్, గాజులపల్లె గోపీనాథ్, డి.కృష్ణారెడ్డి, ఎం.సి.నాగన్న పాల్గొన్నారు.

### కర్నూలు

కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన యునైటెడ్ పెన్షన్స్ స్కీమ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె. సురేష్ కుమార్ పేర్కొన్నారు. ఆగష్టు 30న కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్షుడు యుఆర్ఎ. రవికుమార్ అధ్యక్షతన జరిగిన నిరసనలో సురేష్ కుమార్తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ పాటీ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగ ఉపాధ్యా యులకు ఆమోదయోగ్యంగా లేదన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాధ్యక్షుడు హేమంత్ కుమార్, జిల్లా కోశాధికారి కార్యదర్శి యెహోషువ, రాష్ట్ర కౌన్సిలర్ జయరాజు, జిల్లా నాయకులు తిమ్మన్న, అనిల్, రాముడు, సురేష్, జయచంద్రుడు, గీతాలక్ష్మీ, మారెప్ప హనుమంతు, కాంతారావు, సోమన్న, హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

### అనంతపురం

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ స్కీం(ఓపిఎస్)ను అమలు చేయాల్సిందే అని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఓపీఎస్ను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 30న జిల్లాలోని తాలూకా, డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఆయా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టిన అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. అనంతపురం డిఇఓ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవింద రాజులు, లింగమయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూని ఫైడ్ పెన్షన్ స్కీం(యుపిఎస్), గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ (జిపిఎస్), కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) తదితర వాటిని అన్నింటినీ రద్దుచేసి పాత పెన్షన్ విధానం(ఓపిఎస్)ను మాత్రమే అమలు చేయాలన్నారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో సబ్జెక్ట్ టీచరు స్థానంలో ఎస్‌జిటిలను బలవంతంగా సర్దుబాటు చేసారని చెప్పారు. గత ప్రభుత్వం జీవో 117 ద్వారా ప్రాథమిక పాఠశాలలని విచ్ఛిన్నం చేస్తే ఇప్పుడు పని సర్దుబాటు పేరుతో ప్రాథమిక పాఠశాలలను బలహీన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, గుంతకల్లు తాలూకా కేంద్రాల్లోనూ యుటియఫ్ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు జరిగాయి.

**శ్రీసత్యసాయి**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో యుపిఎస్ ను వ్యతిరేకిస్తూ పెనుకొండ ఎం.ఆర్.ఓ. కార్యాలయం ఎదుట ఆగస్టు 30న నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో యుపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని కోరుతూ పెనుకొండ తహసీల్దార్ కె. శ్రీధర్‌కి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. యుటిఎఫ్ నిరసన కార్యక్రమాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకు వెల్లసిందిగా ఎం.ఆర్.ఓ.కి వినతిపత్రం అందచేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా కార్యదర్శి జి.సి. నరేష్ కుమార్ నాయకులు నారాయణ స్వామి రమేష్, ఉపేంద్ర, రవీంద్రనాథ్, కృష్ణా నాయక్, రామాంజినేయులు, గోవిందప్ప, రాజా గోపాల్, శేషాద్రి, వెంకటేష్, ఆది జినేష్, జె. నరేష్, ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దార్స్ హనుమంతు, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

**ధర్మవరం :** ధర్మవరం డివిజన్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్రా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం మాత్రమే అమలు చేయాలని డిమాండ్ చేసారు. నిరసన ప్రదర్శన అనంతరం ధర్మవరం ఎంఆర్‌ఓకి వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ధర్మవరం డివిజన్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, ఆంజనేయులు, అమర్ నారాయణరెడ్డి, హరికృష్ణ, సాయి గణేష్, రాంప్రసాద్, సకల చంద్రశేఖర్, బిల్లె రామాంజ నేయులు, బి. ఆంజనేయులు, జనార్ధన్ బాబు, కృష్ణతేజ, బాలాజీ, నారాయణ స్వామి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మనిషై పోవాలని...!

**(అక్టోబర్ 2 జాతీయ ఖైదీల దినోత్సవం సందర్భంగా)**

మనసెట్టి చూడాలే గాని ఏడ్చి ఏడ్చి ఇంకిన
ఆ కన్నీటి పొరల్లో దాగిన కథలు,
గూడు కట్టిన చూపుల్లో గుమ్మనంగా దాగిన గాధలు,
కట్టలు తెంచుకోవడానికి సిద్ధంగా ఉన్న
ఆ హృదయ విధార వెతలు!

మనిషికో వేదన మనసుదో రోదన పలకరిస్తే...
ప్రతి వారిదీ ఒక్కో ఆక్రందన!
కానీ పనితో కటకటాల వెనక...
నా అన్న వాళ్లకు దూరంగా జీవచ్ఛవంలా!

తన వాళ్ల పిలుపు కోసం అయినవాళ్ల చూపులు కోసం
కన్నోళ్ళ స్పర్శ కోసం ఆ తనువులెంత తపస్సు చేస్తున్నాయో!
చూపులెంత నెట్టినా!? కదలని కాలం ముల్లుల బందిఖానాల్లో...
కారాగార గోడలే విశ్వ సరిహద్దులుగా....!

బెయిల్ల రెక్కలు కట్టుకొని జైళ్ల గోడలు దాటేసి
ఇంటి గూళ్ళలో వాలిపోవాలని శ్వేతకపోతాల్లా వాళ్ళు!
శూన్యంలో చూస్తూ ఆలోచన్లో జోగుతూ
కలలు కంటూ... అసలు నిద్రేరాని కలతల్లో మగ్గుతూ!

ఆశ,నిరాశల నిటూర్పులతో పశ్చాత్తాపంతో
ప్రాదేయతతో ప్రారబ్ధంతో.... ఇళ్ల ప్రేమమందిరాలకు చేరి
మమతల్లో అల్లుకుపోవాలని
జనవనంలో కలిసిపోయి స్వేచ్ఛని పీల్చుకొని
మళ్లీ మనిషైపోవాలని...!

– చిలుకూరి శ్రీనివాసరావు తూర్పుగోదావరి జిల్లా

# స్వర్ణోత్సవ పాటల శిక్షణా శిబిరం




మహాసభల సందర్భంగా జిల్లాలలో ప్రచారం, మహాసభల్లో పాడే నిమిత్తం సెప్టెంబర్ 15,16 తేదీలలో రెండు రోజుల పాటు పాటల శిక్షణా శిబిరం యుటియఫ్ రాష్ట్ర కార్యాలయం, విజయవాడలో నిర్వహించబడింది. శిక్షణా శిబిరాన్ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శులు ఎస్.ఎస్.నాయుడు, బి.సుభాషిణిలు పర్యవేక్షించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు హాజరయ్యారు. రెండు రోజుల పాటు సాగిన పాటల శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది.

# ఉద్యమ వార్తలు


### శ్రీకాకుళం

శ్రీకాకుళంలోని యుటిఎఫ్ కార్యాలయంలో సెప్టెంబర్ 1న జిల్లా ఆఫీస్ బ్యారర్స్ సమావేశం లండ బాబురావు అధ్యక్షతన జరిగినది. రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ మెథడాలజీ పేరుతో ఎస్.జి.టి. ఉపాధ్యాయులను స్కూల్ అసిస్టెంట్లుగా వెళ్లి పని చేయమనడం, ఎంటీఎస్ ఉపాధ్యాయులను కూడా స్కూల్ అసిస్టెంట్లుగా హైస్కూల్లో కెళ్ళి పని చేయమనడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వం 117 జి.ఓ.ని రద్దుచేసి ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రమోషన్ కల్పించాలని కోరారు.

వర్క్ అడ్జస్ట్మెంట్లో ఉన్న లోపాలను సరి చేయాలని, ఎంటీఎస్ ఉపాధ్యాయులకు పాఠశాల బాధ్యతలు అప్పగించడం సరైన పద్ధతి కాదని, సీనియార్టీ ప్రకారం పనిసర్దుబాటు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు బి ధనలక్ష్మి, కోశాధికారి బి రవికుమార్, జిల్లా కార్యదర్శి జి శ్రీరామచంద్రమూర్తి, హెచ్. అన్నాజీ, వై వాసు, జి సురేష్, ఎంవి రమణ, జి.రమేష్, పి సూర్య ప్రకాష్, పీ మురళి, బి. శ్రీను, జి మాధవరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి గౌరీశ్వరరావు, ఎం.వి. రమణ పాల్గొన్నారు.

# సభలు సమావేశాలు




### తూర్పుగోదావరి

స్వర్ణోత్సవాలను విజయవంతం చేయడానికి యుటిఎఫ్ శ్రేణులంతా సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు పి జయకర్ పిలుపు నిచ్చారు. తూర్పుగోదావరి జిల్లా కార్యవర్గ సమావేశం రాజమండ్రి ఎస్ కే వి టి ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 8న జయకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ రాష్ట్ర కేంద్రంలో కేంద్రీకృతం చేసి ఆన్లైన్ చేయడం వల్ల జిల్లాల్లో అనేక అసంబద్ధాలు చోటుచేసుకున్నాయని వాటిని వెంటనే సరి చేయాలని డిమాండ్ చేశారు.

యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణకుమారి మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా శాఖ రాజమండ్రిలో తలపెట్టిన యుటిఎఫ్ హోమ్ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేందుకు కార్యకర్తలందరూ సహకరించాలన్నారు. పాఠశాలల్లో తలెత్తిన జటిలమైన సమస్యలను రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి సత్వరం పరిష్కారం చేస్తున్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ మాట్లాడుతూ అన్ని మండల శాఖలు సభ్యత్వ క్యాంపైనింగ్లు సత్వరం పూర్తి చేయాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వర రావు, సహాధ్యక్షులు ఐ రాంబాబు, ఎం విజయ గౌరి, కోశాధికారి ఇవిఎస్ఆర్ ప్రసాద్, జిల్లా కార్యదర్శిలు ఎన్ రవి బాబు రమేష్ బాబు, దయానిధి, శ్రీమణి, ప్రకాష్ రావు, రూపస్ రావు, ఎం శ్రీనివాస్, ఎస్ అనిత, ఐడి రాజేశ్వరి, చిలుకూరి శ్రీనివాసరావు, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

### పల్నాడు

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్కుమార్ అధ్యక్షతన సెప్టెంబర్ 13న నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ 50సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవాలు పురస్కరించుకుని అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 117 జీవో రద్దు చేయకుండా చేసిన టీచర్ సర్దుబాటు వల్ల ఉపయోగం అంతంత మాత్రమేనని, సర్దుబాటు పేరిట 75 కిలోమీటర్ల పైగా పంపడం సమంజసం కాదని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.విజయసారథి జిల్లా కోశాధికారి జె.వాల్యానాయక్, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షులు ఎం.మోహనరావు, ఎభాగేశ్వరిదేవి, జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు, ఆర్.అజరు కుమార్, టి.వెంకటేశ్వర్లు, కె.ఉషా సారీరాణి, రాష్ట్ర కౌన్సిలర్లు షేక్ ఖాసింపీరా, ఎం.సుందర్రావు, ఆడిట్ కమిటీ సభ్యులు షేక్ జమాల్, మహమ్మద్, జిలాని, ఆంజనేయులు పాల్గొన్నారు.

### నెల్లూరు

స్వర్ణోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు నెల్లూరు యుటియఫ్ ఆఫీసునందు సెప్టెంబర్ 1న జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా. ఎం.వి. రమణయ్య ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ సాంస్కృతిక రంగం సమాజాన్ని చైతన్యం చేయుటంలో ముఖ్య భూమిక పోషిస్తుందని, ఉపాధ్యా యులు సాంస్కృతిక రంగం ద్వారా సమాజ చైతన్యాన్ని సంఘ చైతన్యాన్ని కలిగించాలని కోరారు.

సాంస్కృతిరంగం జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారు అక్టోబర్ 8,9లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి చలపతి శర్మ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వివి శేషులు, జిల్లా కోశాధికారి ఏ మురళీధర్ రావు, జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు మరియు యుటియఫ్ నెల్లూరు జిల్లా సాంస్కృతిక కమిటీ బాధ్యులు బొమ్మలాట పార్వతీశం, పి. గోపినాథ్, ఎ. విజయకుమార్, ఎస్. సుబ్రహ్మణ్యం, బి. నాగరాజు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సంగీత విద్వాంశులు, సంగీత టీచర్లు వి.లక్ష్మీ భవాని, ఎం.లక్ష్మీ కామాక్షి, కె.అరుణ కుమారి, ప్రజా నాట్య మండలి నాయకులు పి. విజయకుమార్, టి.ఏ. స్వామి, డి. శ్రీధర్ వ్యవహరించారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా పలు జిల్లాల్లో వరదలు ఒక పెద్ద విపత్తుగా సంభవించాయి. ఈ నేపథ్యంలో యుటియఫ్ ఒక రోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి ఇవ్వాలని నిర్ణయించి, జెఏసితో కలసి ముఖ్యమంత్రికి అంగీకార పత్రాన్ని ఇవ్వడం జరిగింది. సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యుటియఫ్ జిల్లా శాఖలు కూడా వరద బాధిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు నిర్వహించాయి. ఎన్‌టిఆర్ విజయవాడ జిల్లా 2లక్షల రూపాయలతో వరద బాధితులకు భోజనాలు, నిత్యావసర వస్తువులు అందించారు. కోనసీమ జిల్లా రూ.1,30,000లతో భోజన సామాగ్రి, నిత్యావసర వస్తువులు అందించారు. ఏలూరు జిల్లా రూ.1,40,000లతో కొల్లేరు వరద బాధితులకు భోజనాలు, సరుకులు అందించారు. బాపట్ల జిల్లా రూ.80,000లతో బట్టలు, పుస్తకాలు అందించారు. కృష్ణా జిల్లా 83,116, ప్రకాశం జిల్లా 70,000 రూపాయాలతో ముంపు ప్రాంతాల వారికి భోజనాలు పెట్టారు. గుంటూరు జిల్లా 60,000లు వసూలు చేసి ముఖ్యమంత్రి సహాయనిధికి అందించింది.




### కోనసీమ

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రావులపాలెం నుంచి సిద్ధం చేసిన కిరాణా వస్తువులు, కూరగాయలను విజయవాడ వరద బాధితుల కోసం తరలించారు. వీటిని సెప్టెంబర్ 6న విజయవాడ వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి యూటిఎఫ్ జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు అందిం చేదుకు భోజన శాలలకు కూరగాయలు, కిరాణా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. యుటిఎఫ్ సామాజిక స్పృహతో పని చేస్తున్నటువంటి సంఘం అని గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యాలు సంబంధించిన సందర్భంగా యుటిఎఫ్ అనేక ప్రాంతాల్లో ప్రజలందరినీ ఆదుకునేందుకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఈ సందర్భంగా తెలిపారు.

2021 కోనసీమ జిల్లాలో వరదల సంబంధించిన సందర్భంగా అనేక గ్రామాల్లో ప్రజలందరికీ నిత్యవసర వస్తువులు అందించామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. జ్యోతిబసు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండివి సుబ్బారావు మాట్లాడుతూ యుటిఎఫ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుం దన్నారు. ఈ సామాజిక సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్న ఉపా ధ్యాయులు అందరికీ అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్, జిల్లా ప్రధాన నాయకత్వం వైవి ఎస్ఎన్. బాలాజీ, జి.రాజు, జి.సీతాదేవి, టి.విజయకష్ణ, వి.సోమేశ్వరరావు, శ్రీధర్, ఎం.రవి, ప్రజాసంఘాల నాయకులు డివి.కృష్ణ, ఆండ్రా మాల్యాద్రి, కారెం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**శబరి కొత్తగూడెం :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శబరి కొత్తగూడెం గ్రామంలోని సెప్టెంబర్ 14న బాధితులకు సాయం అందించారు. భారీ వర్షాల కారణంగా వరదలు రావడం వలన తెల్లంవారి గుంపు దగ్గర ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉంటున్న కుటుంబ సభ్యులకు యు.టి.ఎఫ్.కోనసీమ జిల్లా కమిటీ పంపిణీ చేసిన దుప్పట్లు అందించారు.

ఈ కార్యక్రమంలో కూనవరం మండల కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు, సభ్యులు కుంజా శాంత, చిడెం, సత్యవతి, దేవి, కట్టం కుమారి, చిచ్చడి వెంకటమహాతి, జోడెం.గౌతమి, మడకం. ప్రమీల, మండల కమిటీ కార్యవర్గ సభ్యులు తుష్టి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

### ఏలూరు

విజయవాడలో కృష్ణానది వరదల్లో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, ఏలూరు జిల్లాలో అనేక మండలాల్లో ముంపునకు గురై ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిహాబిటేషన్ సెంటర్లలో ఆశ్రయం పొందుతున్న వారికి ఏలూరు జిల్లా కమిటీ ఉపాధ్యాయిల సహకారం కోరటం జరిగింది. ప్రజలను ఆదుకుంటానికి అనేకమంది ఉపాధ్యాయులు వివిధ మండలాల నుండి ఆర్థిక సహకారం వస్తువుల రూపంలో సహకారం అందించడానికి ముందుకు వచ్చారు. పెదపాడు మండలం గోగుంట గ్రామం మొత్తం నీటలో మునిగి, వసంత వాడలో రిహాబిటేషన్ సెంటర్లలో ఆశ్రయం పొందుతున్న వారికి ఉపాధ్యా యుల నుంచి సేకరించిన బట్టలు చీరలు, ప్యాంట్లు, షర్టు, చిన్నపిల్లల బట్టలు, దుప్పట్లు మొదలైనవి అందజేయడం జరిగింది. అలాగే ఆహార పదార్థాలు యాపిల్స్, బిస్కెట్లు ప్యాకెట్ల తీసుకొని ముంపు ప్రాంతానికి వెళ్ళి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రోత్సహించిన జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ అబ్రహంకు జిల్లా కలెక్టర్‌కు యూటిఎఫ్ జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలియజేసింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, రవికుమార్ రుద్రాక్షి రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిని జిల్లా కోశాధికారి జి వి రంగమోహన్ జిల్లా కార్యదర్శి కే కమల్ కుమార్, ఆడిట్ కమిటీ కన్వీనర్ బి మోహన్‌రావు, ఆడిట్ కమిటీ సభ్యులు తేరా ప్రసాద్ వివిధ మండలాల బాధ్యులు పివి రమణ, మరిదు లక్ష్మణరావు బాల భాస్కరరావు ఆరవిల్లి రవికుమార్ అపర్ణ కుమారి సుధా తదితరులు పాల్గొన్నారు.

### ఎన్.టి.ఆర్.విజయవాడ

యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మల్లెల పద్మనాభరావు నగర్‌లో ముంపు బాధితులకు భోజనాల కార్యక్రమం

నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన ప్రతి సందర్భంలో యుటియఫ్ బాధితులను అదుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక స్పృహతో విజయవాడ జిల్లా శాఖ చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 300మందికి భోజనం అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి ఎ.సుందరయ్య, జిల్లా కోశాధికారి పి. నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బి.రెడ్‌స్టార్, నాయకులు కృష్ణారావు, డి. హరిప్రసాద్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్ నాయక్, ఆర్మ్ స్ట్రాంగ్ విజయవాడ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి బి. రమేష్ జిల్లా నాయకులు ఎం. శ్యాం ప్రసాద్, సిఐటియు నాయకులు మహేష్, విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ :** కొండ చరియలు విరిగిన ప్రాంతాలలోని బాధితులకు, వరద బాధితుల కోసం మూడో రోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు విజయవాడలోని సున్నపుబట్టీ సెంటర్ వద్ద ఉన్న పూలే అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేశారు.

సెప్టెంబర్ 18న బుడమేరు వరదబాధితుల సహాయార్థం జిల్లాలో అనేకమంది సహకారంతో వచ్చిన విరాళాలతో దుప్పట్లు, చీర, లుంగి టవలు, వంటి దుస్తులు ప్రతి కుటుంబానికి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కృష్ణ, గుంటూరు పట్టభద్రులు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ నినాదాలతో పనిచేస్తూ గడిచిన 50 ఏళ్లలో అనేక సేవా కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బుడమేరు వరద బాధితుల సహాయార్థం సేవా కార్యక్రమాలు వంటివి చేస్తూ సామాజిక స్పృహ గల సంఘంగా నిలబడి, అగ్రగామి సంఘంగా నిలబడిందని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి ఎస్‌పి మనోహర్ కుమార్, జిల్లా శాఖతో పాటు కోనసీమ, తూర్పుగోదావరి, ప్రకాశం తదితర జిల్లాల నుంచి కూడా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిత్యావసరాలు తెచ్చి రాష్ట్ర నాయకత్వం సహకారంతో విజయవాడ నగరం, ఇబ్రహీంపట్నం ముంపు ప్రాంతాల్లో బియ్యం, నిత్యావసరాలు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస రావు, ప్రధానకార్యదర్శి ఎ.సుందరయ్య, సింగ్ నగర్, పాయకాపురం, వాంబే కాలనీ వంటి ముంపు ప్రాంతాల్లో కొన్ని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్, బాధిత కుటుంబాలకు కూడా దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.గోపాలకృష్ణ, జిల్లా కార్యదర్శి బి. రెడ్‌స్టార్, డి.హరిప్రసాద్, జిల్లా ఆడిట్ సభ్యుడు రాష్ట్ర కౌన్సిలర్ ఎం.లింగా రెడ్డి, రత్నకమల్ బాబు, ఎస్.చలపతి రావు, సిటీ యుటియఫ్ నాయకులు ఎం శ్రీనివాసరావు, సైదా సాహెబ్, సుప్రజ, గజ లక్ష్మి వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల

**భట్టిప్రోలు :** కృష్ణా నదికి సంభవించిన వరదల కారణంగా భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లోని లంక గ్రామాల్లో ముంపుకు గురై దెబ్బతిన్న పాఠశాలలను యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ బృందం సెప్టెంబర్ 8న పరిశీలించింది. భట్టిప్రోలు మండలం పెసర్లంక, కొల్లూరు మండలం, పోతార్లంకలో నీట మునిగిన పాఠశాలల్లో పరిస్థితులను బురదలో సైతం నడుచుకుంటూ వెళ్ళి పాఠశాల్లో తడిచిపోయిన పుస్తకాలు, రికార్డులను బృందం పరిశీలించింది.

ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రాష్ట్రం అతలా కుతలమైందని అన్నారు. లంక గ్రామాలు పూర్తిగా ముంపుకు గురయ్యాయన్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పాఠశాలలను పూర్వస్థితికి తీసుకురావడానికి చర్యలు చేపట్టాలని అధికారులను డిమాండ్ చేసారు.

భట్టిప్రోలు మండలంలో 6పాఠశాలలు, కొల్లూరు మండలంలో 16పాఠశాలలు, గుంటూరు జిల్లా కొల్లిపర మండలంలో ఐదు పాఠశాలలు వరద నీటిలో మునిగి పోవడంతో 1500మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ మూడు మండలాల్లోని 27 పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలు, కోడి గ్రుడ్లు, పాలు, చిక్కిలు, రికార్డులు తడిచిపోయి దెబ్బతిన్నాయని అన్నారు. వీటన్ని టిని ప్రభుత్వమే నూతనంగా మరోసారి మంజూరు చేసి విద్యార్థులకు యూనిఫాంతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వరద ఉధృతికి దెబ్బతిన్న పాఠశాలలకు మరమ్మత్తులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని కోరారు.

వరదల కారణంగా విద్యార్థులకు అంటూ వ్యాధులు రాకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థుల కుటుంబాలకు జీవనోపాధికై చర్యలు చేపట్టాలని కోరారు. యుటిఎఫ్ ప్రచురణ కమిటీ సభ్యులు ఎ.గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె వినయ్ కుమార్, అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి గుర్రం శాంతారావు, వినోద్‌బాబు, కె.శ్రీనివాస రావు, మండల ప్రధానకార్యదర్శి వి సురేష్ కుమార్‌లు పాల్గొన్నారు.

**కొల్లూరు :** యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యుటిఎఫ్ బృందం మండలంలో ముంపుకు గురైన పాఠశాలలను సెప్టెంబర్ 8న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వలన ఏర్పడిన వరదల్లో గుంటూరు, బాపట్ల జిల్లా కృష్ణా పరివాహక ముంపు పాఠశాలలకు నష్టం జరిగిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దెబ్బతిన్న పాఠశాలను మరమ్మతులు చేయించి సాధారణ స్థితికి తీసుకొచ్చే విధంగా చూడాలని కోరారు. ఈ వరదలతో స్కూళ్లలో నీళ్ళు నిలబడి అంటువ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున మెడికల్ క్యాంపులు నిర్వహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జె విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎవి సుబ్రహ్మణ్యం, వినోద్, బాబు, శాంతారావు, కెవి శ్రీనివాసరావు, పరిశుద్ధరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాజేష్, సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా జిల్లా స్థాయి క్రీడల పోటీలు సెప్టెంబర్ 15,16 తేదీల్లో అన్ని జిల్లాల్లో ఘనంగా జరిగాయి. జిల్లా శాఖలు జిల్లా కేంద్రాల్లోనూ, ప్రాంతీయంగానూ ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించారు. క్రికెట్, షటిల్‌బ్యాండట్మన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, త్రోబాల్ మరియు 100, 200, 400 మీ. వాకింగ్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో వంటి పోటీలు నిర్వహించబడ్డాయి.

### విజయనగరం

**బొబ్బిలి :** మహిళా టీచర్ల క్రీడోత్సవాలను బొబ్బిలిలో స్థానిక ఎం.పి.డి.ఓ. కార్యాలయం ఆవరణలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి మొక్కలు నాటి క్రీడలను ప్రారంభించారు. మహిళా టీచర్లకు చదరంగం, రింగ్ టెన్నిస్, టగ్ ఆఫ్ వార్, మ్యూజికల్ ఛైర్, పర్యావరణ పరిరక్షణ పై చిత్రలేఖనం పోటీలు జరిగాయి.

అనంతరం మహిళా టీచర్ల తో సదస్సు ను నిర్వహించారు. సదస్సులో విద్యారంగం పరిణామాలు,, స్వర్ణోత్సవ సంబరాల ప్రాధాన్యతను గురించి రాష్ట్ర నాయకులు విజయగౌరి మాట్లాడారు. బొబ్బిలి మండలం సహా ధ్యక్షులు పి.కస్తూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్, గ్రీన్బెల్ట్ సొసైటీ అధ్యక్షులు రమణమూర్తి, లెక్చరర్ శాంతి మేడం, సామాజిక కార్యకర్త కృష్ణ దాసు, యుటియఫ్ నాయకులు ఆనెం శ్రీనివాస్, సుధాకర్ , వెంకటరావు, రామారావు, మాలతి, స్వప్న, సుజాత పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి స్వర్ణోత్సవ క్రీడా పోటీలు

50 YEARS UTF 1974 - 2024

### విశాఖపట్నం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటియఫ్) స్వర్ణోత్సవ సంబరాలలో భాగంగా విశాఖపట్నం జిల్లా యుటియఫ్ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ క్రికెట్ స్టేడియంలో జిల్లాలోని ఉపాధ్యాయులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ.అజశర్మ రిబ్బన్ కత్తిరించి టోర్నీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా అజ శర్మ మాట్లాడుతూ... ఇటువంటి క్రీడా పోటీలు ఉపాధ్యాయుల మధ్య సుహృద్భావ వాతావరణాన్ని పెంపొందించి, ఉపాధ్యాయుల మానసిక శరీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్‌లో జరిగే క్రీడలలో ఉపాధ్యాయులతో పాటు ఇతర శాఖల ఉద్యోగులను, కార్మికులను కూడా భాగస్వామ్యం కల్పించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు డి నాగేశ్వర రావు, సహాధ్యక్షులు ప్రభాకరరావు, జిల్లా ప్రధానకార్యదర్శి టి ఆర్ అంబేద్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తరన అప్పారావు, జిల్లా కార్యదర్శిలు రావు, ఉప్పాడ రాము, మహమ్మద్ రిజ్వాన్, రియాజ్ అహ్మద్, తాటికొండ జగన్. విశాఖ జిల్లాలోని 11 మండలాలకు చెందిన ఉపాధ్యాయ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

### కోనసీమ

క్రీడలు మనుషుల్లో మానసిక ఉత్సాహాన్ని పెంచుతాయని పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. యుటిఎఫ్ స్వర్ణోత్స వాలను పురస్కరించుకొని జిల్లాస్థాయి ఉపాధ్యాయుల ఒలింపిక్స్ క్రీడలు సెప్టెంబర్ 22న అమలాపురంలో జరిగాయి. ముందుగా క్రీడాజ్యోతితో ఉపాధ్యాయ క్రీడాకారులు మైదానమంతా యుటిఎఫ్ జై జై నినాదాలతో ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా, యుటిఎఫ్ జెండా, క్రీడజెండాలను ఆవిష్కరించారు. పోటీలను ప్రారంభించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐవీ మాట్లాడుతూ గత రజతోత్సవాల్లో కూడా టీచర్స్ క్రీడలు ఎంతో ఘనంగా జరిగాయి అన్నారు. అనంతరము షాట్ పుట్ వేసి ఆయన క్రీడా పోటీని ప్రారంభించారు. త్రోబాల్, బ్యాట్మెంటన్, చెస్, టెన్నికాయిట్ క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, క్రికెట్, రన్నింగ్, స్పీడ్ వాక్, షాట్ పుట్, లాంగ్ జంప్ మహిళలు, పురుషులు విభాగాల్లో వేరువేరుగా జరిగాయి. వందలాది మంది ఉపాధ్యాయులు

మహిళా టీచర్లు హుషారుగా ఈ పోటీల్లో పాల్గొని ఉత్సాహంగా మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పింకీ వెంకటేశ్వరరావు, ఎన్ టీవీ సుబ్బారావు, యుటిఎఫ్ బాధ్యులు పి సురేంద్ర, టీ దుర్గాప్రసాద్, పెన్నాడ శ్రీనివాసరావు, కే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### గుంటూరు

ఉపాధ్యాయులకూ ఆటలు, సాంస్కృతిక నైపుణ్యాలు అవసరమని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. యూటీఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా సంఘ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పిచ్చుకలగుంట, బీఆర్ స్టేడియాల్లో ఉపాధ్యాయులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ప్రభుత్వ పాఠశాలల పరిర - క్షణకే పరిమితం కాకుండా ఉపాధ్యాయుల్లో అంతర్లీ - నంగా ఉన్న సామర్థ్యాలను వెలికి తీయడానికి యూటీఎఫ్ కృషి చేస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా సంఘం స్థాపించి 50 ఏళ్లు అవుతున్న 'సందర్భంగా సాంస్కృతిక, ఆటల పోటీలు రాష్ట్ర - వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ గెలుపొందిన అందరికీ డిసెంబర్‌లో జరగనున్న స్వర్ణోత్సవాల్లో బహుమతి ప్రదానం ఉంటుందని పేర్కొన్నారు.

యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏ.ఎన్.కుసుమకుమారి మాట్లాడుతూ ఉపాధ్యా యులు బోధనకే పరిమితం కాకుండా అన్ని రం గాల్లో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. యూటీఎఫ్ఎఫ్ రాష్ట్ర ప్రచురణల విభాగ చైర్మన్ ఎం.హనుమంతరావు

మాట్లాడుతూ ఎం దరో అమరుల త్యాగాల ఫలితంగా యూటీఎఫ్ ఆవిర్భవించిందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపా డుకునే కర్తవ్యాన్ని ఉపాధ్యాయులు స్వీకరించాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. కళాధర్ మాట్లాడుతూ యూటీఎఫ్ విద్యా రంగంతో పాటు సామాజిక స్పృహతోనూ పని చేస్తోందని తెలిపారు. కోవిడ్, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజలకు అండగా నిలిచి, సేవా కార్య క్రమాలను నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ జిల్లా సహాధ్యక్షురాలు ఏ.ఎల్. శివ పార్వతి, జిల్లా కోశాధికారి ఎండీ. దౌలా, జిల్లా కార్యదర్శులు సీహెచ్. ఆదినారాయణ, కె. సాంబశి వరావు, జి. వెంకటేశ్వర్లు, యు.రాజశేఖర్రావు, ఎం .గోవిందయ్య, టి.ఆంజనేయులు, ఏ. శ్రీని వాసరావు, జి. ధనలక్ష్మి, కె. కేదార్నాథ్, ఎం.కో టిరెడ్డి, కె.ప్రేమ్కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పల్నాడు**

గురజాల నియోజక వర్గ యుటియఫ్ స్వర్ణోత్సవాల క్రీడా సంబరాలు జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జి. విజయ సారథి మరియు పిడుగురాళ్ల పట్టణ ప్రముఖ వైద్యులు ఉన్నం.మల్లికార్జునరావు, పాండురంగ శ్రీనివాస్‌చే వాలీబాల్, క్యారమ్స్ చెస్ ఆటల పోటీలు ప్రారంభించారు. వాలీబాల్ విభాగానికి సంబంధించి పిడుగురాళ్ల, లెనిన్ నగర్ దాచేపల్లి, గురజాల, కారంపూడి టీమ్‌లు పాల్గొనడం జరిగింది. ఫైనల్‌లో కారంపూడి టీం విజేతగా నిలిచింది. చెస్, క్యారమ్స్ సింగిల్స్, డబుల్స్ పోటీలు నిర్వహిం చడమైనది.

జిల్లా పరిషత్ హైస్కూల్ పిడుగురాళ్ల నందు యుటియఫ్ స్వర్ణోత్సవ క్రీడా సంబరాలులో భాగంగా మహిళా ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 15న ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎల్. ధనలక్ష్మి, అలాగే మోర్జంపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పద్మాబాయి మరియు యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు భాగేశ్వరి దేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయకమల ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.

ఈ పోటీల్లో వివిధ పాఠశాలల నుంచి పెద్ద ఎత్తున మహిళ టీచర్లు పాల్గొని ఆనందించడం జరిగింది. ఈ పోటీలు నియోజకవర్గ స్థాయి రన్నింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్ , మ్యూజికల్ చైర్ మొదలైన అంశాల్లో నిర్వహించడం జరిగింది. పాల్గొనిన మహిళ ఉపాధ్యా యులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిడుగురాళ్ల ప్రాంతీయ శాఖల బాధ్యులు మరియు జిల్లా బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ సారధి జిల్లా నాయకులు జమాల్, స్థానిక నాయకులు శ్రీనివాసరావు, సాంబశివరావు, సాయిబాబా, మస్తాన్ వలి తదితర నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

**ప్రకాశం**

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న స్థానిక జడ్.పి. బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన క్రీడల పోటీలను జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వీరారెడ్డి వీరాంజనేయులు ప్రారంభించారు.

100, 200 మీటర్ల రన్నింగ్, 400 మీటర్ల వాకింగ్, క్యారమ్స్, వాలీ బాల్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మహిళ లకు 100, 200 మీటర్ల రన్నింగ్ 400 మీటర్ల వాకింగ్ టెన్నికాయిట్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్, షటిల్ బ్యాడ్మింటన్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు.

యుటియఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భం, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజేతలకు బహుమతులు అందజేస్తామని సంఘ జిల్లా అధ్యక్షుడు ఓవీ వీరారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలాల మరియు జిల్లా నాయకులు వీరాంజనేయులు అబ్దుల్ హై, రవి, శ్రీరాములు, వెంకటరెడ్డి, ప్రభాకర్, అల్లూరెడ్డి, వెంకటేశ్వర్లు, రమాదేవీ, రాజే ఎ, రామకృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు**

యుటిఎఫ్ స్వర్ణోత్సవాలను పురస్కరించుకోని నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నవకోటేశ్వర రావు, యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, మాజీ కార్యదర్శి కె.పరంధామయ్యలు పాల్గొని ప్రారంభించారు. సామాజిక స్పృహ కలిగిన ఉపాధ్యాయ సంఘంగా యుటిఎఫ్ వ్యవహరి స్తుందన్నారు. అందులో భాగంగానే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం, ఆరోగ్యం విషయాలల్లో సైతం యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం శ్రద్ధ చూపిస్తుందన్నారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వివి.శేషులు, జివి చలపతి శర్మ, క్రీడా పోటీల నిర్వహణ కమిటీ అధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు.

**కడప**

మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతగానో తోడ్పడతా యని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. అనురాధ పేర్కొ న్నారు. శనివారం ఉదయం కడపలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకుని యుటిఎఫ్ జిల్లా శాఖ నిర్వహించిన క్రీడా పోటీలను డిఈవో ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈవో ఎం. అనురాధ మాట్లాడుతూ స్వర్ణోత్సవ వేడుకలను పురస్కరించుకొని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఉపా ధ్యాయులకు జిల్లాస్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం అభినంద నీయ మన్నారు. నిరంతరం విద్యాబోధనలో తలమునకలై ఉండే ఉపాధ్యాయులకు ఈ పోటీల నిర్వహణ మంచి ఆటవిడుపు లాంటిదన్నారు. ఉపాధ్యాయులకు మానసిక వికాసంతో పాటు, శారీరకశ్రమ కూడా అవసరమన్నారు.

ఉపాధ్యాయులు విద్యా బోధనతో పాటు నిరంతరం ఆటలకు కొంత సమయాన్ని కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ఆమె పేర్కొన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోగలిగితే విద్యా బోధనలో కూడా చక్కగా రాణించగలరన్నారు. యుటిఎఫ్ కేవలం

# ఉరవకొండలో ప్రాంతీయ కార్యాలయ శంకుస్థాపన




సెప్టెంబర్ 16న యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం భవన నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి వి.కోటేశ్వరప్ప, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, సహాధ్యక్షులు రామప్ప చౌదరి, జిల్లా కార్యదర్శి సంజీవ కుమార్, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో యుటిఎఫ్ తాలూకా స్థాయిలో సొంతభవనం ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం అని అన్నారు. ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా ఉరవకొండ గవి మఠం వెనకాల సొంత భవన నిర్మాణం కొరకు స్థలం కొనుగోలు చేసి శంకుస్థాపన పనులు ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉరవకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్ శ్రీనివాసులు మరియు ఉమాపతి, విడపనకల్లు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ లక్ష్మీనారాయణ, కె రఘు, వజ్రకరూరు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి పవన్ మురళి, పి జయ రాములు, మండల కార్యదర్శి ఇస్లాం భాష, ప్రాంతీయ కార్యాలయ కార్యదర్శి జి. బండయ్య నాయకులు సి నాగరాజు, శ్రీధర్, కే శ్రీనివాస్ గుప్తా, మైలార్ లింగ, శ్రీధర్, జి గిరి, రాజశేఖర్, చంద్రమోహన్, అనంత పురం నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది.

ఉపాధ్యా య విద్యారంగ సమస్యలకే పరిమితం కాకుండా ఇలాంటి క్రీడా పోటీలను నిర్వ హించి ఉపాధ్యాయుల్లోని ప్రతిభ పాటవాలను వెలికి తీయడం మంచి పరిణామన్నారు. ఈ క్రీడా పోటీలను ఉపాధ్యాయులు చక్కగా వినియోగించుకోవాలని ఆమె కోరారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ ఆవిర్భవించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణోత్సవ సంబరాలను నిర్వహిస్తు న్నామన్నారు.

అందులో భాగంగానే ఉపాధ్యాయులకు షటిల్ బ్యాట్మెంటన్, వాలీ బాల్, క్రికెట్, చెస్, క్యారమ్స్, షార్ట్ పుట్, పరుగు పందాలు, వాకింగ్, టెన్నికాయిట్ తదితర క్రీడా పోటీ లతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలను, పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 50 ఏళ్ల ఉద్యమ ప్రస్థానాన్ని నెమరు వేసుకుంటూ డిసెంబర్ 13, 14, 15, 16 తేదీల్లో నాలుగు రోజుల పాటు కాకినాడలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలను కన్నుల పండుగగా నిర్వహించతల పెట్టామన్నారు. స్వర్ణోత్సవ మహాసభలకు ఉపాధ్యాయులను సన్నద్ధం చేస్తూ వివిధ రూపాల్లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలకు ఉపాధ్యా యుల నుండి మంచిస్పందన లభించిందని ఈ సందర్భంగా వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు డి. సుజాత రాణి. ట్రెజరర్ కె.నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎస్. ఎజాస్ అహ్మద్, చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.రూతు ఆరోగ్యమేరి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తోపాటు పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రీసత్యసాయి

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ శ్రీ సత్య సాయి జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో యుటియఫ్ (50సంIIల) స్వర్ణోత్సవ సంబరాల సందర్భంగా జిల్లా స్థాయి, బాస్కెట్ బాల్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్ మరియు 100,200, మీ రన్నింగ్ 400 మీ వాకింగ్, షాట్ పుట్, జవాలిన్ త్రో, క్యారమ్స్ మొదలైన వాటిలో పురుషులకు క్రీడా పోటీలు సెప్టెంబర్ 8న మడకశిర పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించబడ్డాయి. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు శెట్టిపి జయ చంద్రారెడ్డి, ఎం. సుధాకర్‌లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రారెడ్డి, ఎం.సుధాకర్, జిల్లా గౌరవ అధ్యక్షులు కే.భూతన్న, సీనియర్ యుటిఎఫ్ నాయకులు ఇ నారాయణస్వామి, ఎం.కె. నబి, కృష్ణా నాయక్, రవీంద్రనాథ్, గోవిందప్ప, నరసింహులు, షణ్ముఖ, షాద్రి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**వరద బాధితులకు ఒక రోజు బేసిక్ పే విరాళం ఉత్తర్వు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**

**ABSTRACT**

Chief Minister's Relief Fund – Representations from various Employees/Pensioners Associations - Contribution to Chief Minister's Relief Fund towards Cyclone, Flood Victims Relief – Deduction- Orders – Issued.

**FINANCE (HR.V-TFR-A&L-EWF) DEPARTMENT**

**G.O.MS.No. 91 Dated: 17-09-2024**

**Read the following:-**

1. Letter received from the President, Andhra Pradesh Secretariat Association (APSA), dated:04.09.2024.
2. Letter received from the Chairman, Joint Action Committee of Employees, Teachers, Workers and Pensioners (APJAC), Andhra Pradesh, dt:04.09.2024.
3. Letter received from the Chairman, A.P.JAC, Amaravathi, dated:04.09.2024.
4. Letter received from the President, A.P.Civil Service (Executive Branch) Association, dated:05.09.2024
5. Letter received from the Civil Services Institute of Andhra Pradesh, Vijayawada (Amaravathi), dated:10.09.2024.
6. Letter received from the President, A.P.Sarpanches Association, A.P.Panchayat Raj Chamber, dt:10.09.2024
7. Letter received from the Chairman, Andhra Pradesh Gazetted Officers, JAC, dated:11.09.2024.
8. Letter received from the Chairman, Joint Action Committee, Prohibition & Excise Employees Associations, dated:11.09.2024.

***

**ORDER:**

In the references read above, the President, Andhra Pradesh Secretariat Association (APSA), Chairman, Joint Action Committee of Employees, Teachers, Workers and Pensioners (APJAC), Chairman, A.P.JAC, Amaravathi, President, A.P.Civil Service (Executive Branch) Association, Civil Services Institute of Andhra Pradesh, Vijayawada (Amaravathi), A.P.Sarpanches Association, A.P.Panchayat Raj Chamber, Chairman, Andhra Pradesh Gazetted Officers, JAC, Chairman, Joint Action Committee, Prohibition & Excise Employees Association have given their representations for contributions towards flood relief for effected people in recent cyclone and floods currently affecting Andhra Pradesh, particularly in Vijayawada City.

2. Government after careful consideration hereby orders the following deductions shall be made from the salaries/ pension/ honorarium for the month of September 2024, payable on 1st October, 2024, based on the representations referred above.

   i. One day basic pay - All employees/pensioners of Government/Societies/Corporations/Universities/Local bodies except the category at (ii) below.

   ii. Two days basic pay – Employees of the Prohibition **&**Excise Department (as per the representation given by the concerned association).

   iii. One month honorarium – Sarpanches, MPTCs & ZPTCs.

3. All the Drawing and Disbursing Officers of Secretariat Departments/all Drawing and Disbursing Officers of all the Heads of Departments,Registrars of all Universities and any other drawing officers concerned shall ensure that the correct deductions are made from the salary/pension/honorarium of September, 2024, payable in the month of October, 2024. The amount so deducted shall be credited to the Chief Minister's Relief Fund under the Head of Account **8448-00-111-01-15-001-001VN** by way of separate schedules by the Drawing and Disbursing Offices / Pension disbursing authorities by attaching the same to the pay bills for the month of September, 2024.
4. Employees/pensioners who wish to exclude herself/himself from these orders may give it in writing to the Drawing and Disbursing Officer/Pension disbursing authorities, as the case may be, for the same. The DDOs shall exclude such employees from the deduction towards CMRF under these orders.
5. The Director of Treasuries and Accounts (DTA) / Pay and Accounts Officer (PAO) / Director of Works Accounts (DWA) and all the Drawing & Disbursing Officers in the State shall ensure this order is implemented and the deductions are credited to the CMRF, without any deviation and inform the same to the Principal Secretary to Government, Revenue (CMRF) Department, A.P., Secretariat, Amaravati and to the Principal Secretary to Government, Finance Department, A.P., Secretariat, Amaravati, without fail.
6. The Director of Treasuries and Accounts (DTA) / Pay and Accounts Officer (PAO) / Director of Works Accounts (DWA), all the Heads of the Departments and Registrars of all Universities in the State shall issue necessary instructions for their subordinate officers working under their administrative control to comply with these Orders.
7. The CEO, APCFSS shall take necessary action to provide the required feature in the pay roll system for implementation of the orders.
8. This G.O. available online at http://www.goir.ap.gov.in.

**(BY ORDER AND IN THE NAME OF GOVERNOR OF A.P.)**

**PEEYUSH KUMAR**

PRINCIPAL SECRETARY TO GOVERNMENT

***

## రాష్ట్రంలోని 1000 సిబిఎస్ఇ పాఠశాలలను ఎస్ఎస్‌సి బోర్డుకు మార్పు ఉత్తర్వులు

**PROCEEDINGS OF THE DIRECTOR OF SCHOOL EDUCATION :: ANDHRA PRADESH :: AMARAVATI**
**PRESENT :: VIJAY RAMA RAJU.V, I.A.S.,**

**Rc.No.ESE02/576/2024-MODAL SCHOOL-CSE Dt:15/09/2024**

**Sub: School Education Dept., - C.B.S.E.** – Implementation of CBSE assessments for 10th class in 1,000 schools — Deferred — Shifting of 10 th class students in 1,000 schools to SSC Board for 2024-25 final assessments – Orders – Issued – Reg.

**Read:** G.O.Ms.No.31, Dated: 13-09-2024 of SCHOOL EDUCATION (PROG.I) DEPARTMENT

***

The attention of all the District Educational Ofcers(DEOs) and Regional Joint Directors of School Education(RJDSEs) in the State is invited to the reference read above and are informed that the Government have issued orders stating that the implementation of CBSE assessments for 10th class in the said 1,000 schools, is deferred for the time being and it will be taken up once the capacities of student and teachers arrive at the minimum threshold. It is also decided that a gradual transformation to better standards in assessments would be taken up from 6th-grade onwards in all Government schools from the academic year 2025-26, which provides a structured transition, enabling students and teachers to become accustomed to the new system without overwhelming them.

Consequently, the Government hereby further ordered to shift all the existing 10th class students in the said 1,000 schools to SSC Board for 2024-25 fnal assessments.

The DEOs and RJDSEs are further informed that against this backdrop, it is imperative to issue certain instructions with regard to the 1000 CBSE Schools in order to avoid academic hardships to the students.

Accordingly, the following instructions are issued:-

1. The SSC Nominal Rolls of these students should be submitted as per the schedule to be announced by the Government Examinations (SSC Board) so as to enable the CBSE students to take up SSC Board Examinations without any hindrance/hiccups.
2. The Telugu Text Books(New Syllabus) for Class X students of SSC Stream have already been provided by the Government, Text Books Press. These text books should also be made available to the students of 1000 CBSE Schools who have been transitioned to SSC.
3. For Class X – the syllabus as per new text books should be taught as per SSC pattern for SSC appearing students. Additional classes may be accommodated for completion of Telugu syllabus in time duly replacing the line subject periods, as per the fexibility.
4. The Minor Media Students should be taught Second Language on par with the other SSC Students.
5. Hindi Language to be taught as per SSC Board pattern for SSC appearing students as the Text Books have already been provided by the Government Text Books Press, Guntur.
6. Vocational Education to be taught as per the allotted trades for SSC appearing students giving due weightage in time table.
7. The syllabus completion and examination pattern shall be as per the Academic Calendar communicated by the SCERT, A.P., Amaravati.

Therefore, all the District Educational Ofcers in the State are hereby requested to issue necessary instructions to all the Principals/ Head masters of CBSE (1000) afliated Govt., schools under their respective jurisdiction to take further action for aligning with the State Board / SSC curriculum and ensure a smoother academic transition for both students and teachers from CBSE to SSC board duly following the above instructions.

This exercise should be completed at the earliest to avoid hardships to the students and report compliance to the undersigned in this regard after completion immediately without fail.

The receipt of these orders shall be acknowledged.

**Encl:-**As above.

**Vijay Rama Raju V**
DIRECTOR OF SCHOOL EDUCATION

***

## ఏపిజిఎల్ఐ క్లయిమ్స్ లోన్స్ సత్వరమే పరిష్కారం చేయాలని డైరక్ట్ చేస్తూ విడుదలైన ఉత్తర్వులు

**బీమా నిర్ధేశాలయము**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మంగళగిరి, అమరావతి**

**మెమో నం.2510728/సాధారణ/2024-25 తేదీ. 18.09.2024**

**విషయం :** బీమా నిర్ధేశాలయము – సాధారణ విభాగము – నిధి పోర్టల్ – పాలసీదారులకు సత్వర సేవలు అందజేయుట – పర్య వేక్షకులు మరియు పొరుగు సేవల సిబ్బందికి తగు సూచనలు మరియు ఆదేశములు జారీ చేయుట – గురించి.

**నిర్ధేశము:** ఈ కార్యాలయ మెమో నం.2510728/సాధారణ/2024-25; తేదీ.30.07.2024 మరియు తేదీ.02.08.2024

***

పై విషయమును మరియు నిర్ధేశమును పురస్కరించుకుని సంయుక్త / ఉప / సహాయ సంచాలకులు, ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయములు వారికి తెలియజేయునది ఏమనగా, నిధి పోర్టటల్ డాష్ బోర్డు నందు "pendency" పరిశీలించిన మీదట, పాలసీ దారులకు సత్వర మరియు మెరుగైన సేవలు సకాలంలో అందజేయు నిమిత్తమై ఈ క్రింది పేర్కొన్న సూచనలు జారీ చేయడమైనది.

i) పర్యవేక్షకులకు (Superintendents) ఇకమీదట మేకర్ (Maker) మరియు చెక్కర్ (Checker) బాధ్యతలను నిర్వహించుటకై ఆదేశిస్తూ, వారి వారి కార్యాలయంల ఉన్న pendency ని దృష్టిలో ఉంచుకుని, F.I.F.O. (First in

First Out) ను విధిగా పాటిస్తూ, ఫిజికల్ ఫైల్ (Physical File)లో ఉన్న పాలసీదారుల వివరముల ఆధారంగా, నిధి పోర్టల్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ డేటాతో సరిపోల్చి పెండింగ్‌లో ఉన్న అన్ని Claim Applications మరియు Loan Applications అమలుల ఉన్న అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ సత్వరమే disposal కొరకై తగు చర్యలు గైకొనవలసి ఉంటుంది. దీనికి గాను, సహాయ సంచాలకులు (కంప్యూటర్స్), బీమా నిర్దేశాలయము, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, మంగళగిరి, అమరావతి వారు నిధి పోర్టల్ నందు తగు సదుపాయము ఏర్పాటు చేయవలసి ఉంటుంది. అదే విధముగా అందరు బీమా అధికారులు అట్టి ప్రాప్తికి Office Order జారీ చేయవలసి ఉంటుంది.

ii) Out sourcing Man power staff కు సంబంధించి, ప్రతి ఒక్క సిబ్బంది Office Order ప్రకారము రెగ్యులర్ సిబ్బంది (మేకర్)తో పాటుగా, పాలసీదారులకు సత్వర పనుల నిర్వహణకై ఈ క్రింది పేర్కొన్న విధముగా ఒక నిర్దిష్టమైన రిజిష్టర్ నిర్వహిస్తూ F.I.F.O. (First in First Out)ను విధిగా పాటిస్తూ, ఫిజికల్ ఫైల్ (Physical File) లో ఉన్న పాలసీదారుల వివరముల ఆధారంగా, నిధి పోర్టల్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ డేటాతో సరిపోల్చి పెండింగ్‌లో ఉన్న అన్ని Claim Applications మరియు Loan Applications అమలులో ఉన్న అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ నిధి పోర్టల్ నందు ప్రాసెస్ చేసి సదరు "రిజిష్టర్"నందు రోజువారీగా నమోదు చేస్తూ, ఫిజికల్ ఫైల్ (Physical File) తో పాటుగా Maker (SA/JA), Checker (Superintendent) ద్వారా అధికారి వారి ధృవీకరణకై విధిగా సమర్పించవలసి ఉంటుంది.

a. Out sourcing Man power staff Loan/Claim applications daily disposal register

సిబ్బంది పేరు : .............., APCOS ఐ.డి. నంబర్ : ..............
విభాగము పేరు : ............... ప్రభుత్వ జీవిత బీమా కార్యాలయం పేరు : .................. నెల ..........

| Sl. No. | Policy Number | Name of the Policy Holder | Name of the Maker & Employee I.D.No.in which the application processed in NIDHI portal | Section Name | Date of Process in NIDHI portal & Submitted to next level | Dated Signatures of : DEO | Maker | Checker | Approver |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |
| | | | | | | | | | |

b. పై ధృవీకరణ రిజిష్టర్ కాపీని Monthly periodicalsతో పాటు బీమా నిర్దేశాలయమును ప్రతినెల విధిగా పంపవలసి ఉంటుంది.

కావున, పై విషయములన దృష్టిలో ఉంచుకుని అందరు ప్రభుత్వ జీవిత బీమా అధికారులు సత్వర చర్యలు గైకొని, పెండింగ్ ఉన్న Claim మరియు Loan Applications డిస్పోసల్ చేయుటకై యుద్ధ ప్రాతిపదికన చర్యలు గైకొనవలసినదిగా ఆదేశిస్తూ, అదే విధముగా డిస్పోజల్ చేయు క్రమంలో నియమ నిబంధనలు ఉల్లంఘించిన యెడల, అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం తగు క్రమ శిక్షణ చర్యలు గైకొనబడునని తెలియజేయడమైనది. ఇట్టి ఉత్తర్వులను సంబంధిత పర్యవేక్షకులకు మరియు పోరుగు సేవల సిబ్బందికి అందజేసి, అట్టి Acknowledged కాపీలను బీమా నిర్దేశాలయము నకు పంపవలసినదిగా ఆదేశించడమైనది.

ఆర్. శ్రీనివాస్
బీమా సంచాలకులు

***

**GOVERNMENT OF ANDHRA PRAD**

**వర్క్ అడ్జస్ట్‌మెంట్‌పై సూచనల ఉత్తర్వు**

**GOVERNMENT OF ANDHRA PRADESH**
**SCHOOL EDUCATION DEPARTMENT**

**Memo. No.13/90/2021-EST 3 -CSE-Part(S)Dt: 19/09/2024**

**Sub :** School Education - Est.3 - Academic Year 2024-25 - Work Adjustment of Teachers (SAs)/SGTs in needy schools under all managements i.e., Govt/ZPP/M PP/ Municipal, as per the requirement - Certain instructions - Issued.

**Ref:** fhis office Proc.Rc.No. ESE02-I 3/90/2021-EST3-CSE-Part(5), Dated: 18/08/2024.

***

The attention of all the Regional Joint Directors of School Education and District Educational Officers in the State is invited to the reference cited, wherein certain guidelines / instructions have been issued for work adjustment of teachers as per requirement and accordingly, the said exercise was completed.

Furthermore, it has come to the notice of the undersigned that some District Educational Officers In the state are issuing deputation orders to teachers after the completion of the work adjustment process. which is deemed as irregular.

Therefore, all the Regional Joint Directors of School Education and District Educational Officers In the state are hereby instructed that no deputation orders should be issued to teachers henceforth without notice of the undersigned.

Any deviation in this regard, will be viewed seriously.

**Vijay Rama Raju V,**
Director Of School Education

***

# కేంద్ర యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ వ్యతిరేకిస్తూ నిరసనలు




పార్వతీపురం




విజయనగరం



కోనసీమ




ఏలూరు




ఎన్.టి.ఆర్.




కృష్ణా




గుంటూరు



బాపట్ల




తూర్పుగోదావరి




ప్రకాశం




నెల్లూరు




తిరుపతి




అన్నమయ్య




కర్నూలు




శ్రీ సత్యసాయి

RNI : APMUL/2019/80460 VOL - 5 ISSUE - 10 KRISHNA/VIJAYAWADA PAGES - 36 Date of Pub: 27/09/2024 Date of Posting : 1,2 /10/2024 Lic.No.D/VJ/159/2024-26



పాడేరు




కృష్ణా



ఎన్.టి.ఆర్.



ఏలూరు



కోనసీమ



ప్రకాశం



కోనసీమ




ఏలూరు



కృష్ణా



ఎన్.టి.ఆర్.విజయవాడ



గుంటూరు



నెల్లూరు



బాపట్ల

TO

______________________________

______________________________

______________________________